5597

చందా సం॥ కు రూ. ౩. విడిసంచిక అ. ౮.






# ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

**(Journal of the Telugu Academy.)**

సంపుటము ౧౦. { దుర్మతినామసంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. } సంచిక ౨.

## ప్రధానవ్యాసములు.

1. శివతత్త్వసారము — మల్లికార్జునపండితారాధ్యుఁడు.
2. ఆంధ్రకవితాపిత — కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి.
3. పరిషద్దశమవార్షికసభావృత్తాంతము.
4. పరిషత్పుస్తకభాండాగారము.
5. గ్రంథస్వీకారము.
6. రౌద్రిసంవత్సరకార్యనివేదనము.

చెన్నపురి. ౧౯౨౧.

# విషయసూచిక.

విషయములు. | పుటలు.

౧. శివతత్త్వసారము - - - - - ౬౫—౮౭

మల్లికార్జునపండితారాధ్యుఁడు.

౨. ఆంధ్రకవితాపిత - - - - - ౮౯—౧౧౧

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు.


౩. పరిషద్దశమవార్షికసభావృత్తాంతము - - - ౧౧౨—౧౧౭

౪. పరిషత్పుస్తకభాండాగారము - - - - ౧౧౮—౧౨౬

౫. గ్రంథస్వీకారము - - - - - ౧౨౭—౧౨౮

౬. రౌద్రిసంవత్సరకార్యనివేదనము - - - ౧—౧౨

శ్రీలింగదేవుభక్తుల, శీలంబులు [illegible] జిం[illegible]చుచుఁ దా
నాలుక కసివోఁ బోగడని, యాలరిజన్మంబు జన్మ మనఁగాఁ బడునే. ౨౦౪
తెగడిన దుర్గతు లగుఁ గడుఁ, బొగడిన సుగతు లగు వారిఁ బురుషోత్తములన్
జగదేకవిభునిభక్తులఁ, బొగడరె కృతి[1]మతు లగణ్యపుణ్యోదయులన్. ౨౦౫
శ్రీయును గులమును శీలము, నాయువు నష్ట మగు[నతి]నయంబున ముక్తి
శ్రీయుక్తుల శివభక్తుల(ఁ), బాయక నిందింపఁ బ్రాహ్మణోత్తములకున్. ౨౦౬
ఏ దేశంబున నేపురి, నే దెస నిలియుంచియుండు నిజ శివభక్తుం
డా దేశంబున నాపురి, నా దెస [illegible] తీర్థంబుల్. ౨౦౭
[2]శివభక్తులయుండెడి చో, టవిముక్తక్షేత్ర [illegible] శ్రీలిన్
శివ[illegible] [illegible] జగ, త్పవిత్ర [illegible] [illegible].
కడఁగడి(ఁ)[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible].
స్ఫుటశివతాంత్రికుఁ [illegible] [illegible] [illegible]
[4][illegible] [illegible] [illegible] [illegible]. ౨౧౦
ఓ[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] జగతిన్,
[5]భువిఁ బ్రా[illegible] [illegible] [illegible] చేసి(ఁ) [illegible]
[6]శివసన్ని[illegible] [illegible]. ౨౧౨
[7]అధికా[illegible] [illegible] [illegible] శివభక్తుం
[illegible] [illegible] [illegible]. ౨౧౩
తా [illegible][9][illegible] [illegible] [illegible][10][illegible] [illegible] ని
స్తారార్థము [illegible] [illegible] [illegible]. ౨౧౪
మా[11]కేమీ [illegible] కన, [illegible] [illegible] [illegible](లి) [illegible]
[12]లోకమున [illegible] [illegible] [illegible]



శివనిర్మాల్యము.

చవి [illegible] లోభమున సం, భ[illegible] [illegible] [illegible]
దవిలి [illegible] భువి, శివనిర్మాల్యంబు [illegible] గుడువన్. ౨౧౬

---

1. మతులంచుగణ్య. 2. శివభక్తులయుండెడి. 3. [illegible]శ్రీలిన్. 4. [illegible]. 5. భువి బ్రా[illegible]. 6. శివసన్నిధింగారణము. 7. అధికా[illegible]. 8. అ[illegible]దెవ్వం. 9 [illegible] కారణమున. 10. [illegible]నిస్తారార్థమునం. 11. మాకేమి. 12. లోకమునకమా[illegible].

ధరణి నభక్తులకు మహేశ్వనిర్మాల్యో[ప]భోగసంస్పర్శనత
ఛ్ఛరణ[1]సమాలోకనపద, పరిలంఘనవిధులనంతపాపముఁ జేయుఁ. ౨౧౯

క్షితి నార్త చేహ మనదూ, షితప్రదేశంబు రోయుఁ జెంపఁగ నరుఁ డ
ట్లతసిగలి[2]రోయు శివ్రుఁడును, మలి నిర్మాల్యంబుఁ గుడుచుమలయుఁచుఁ[3] జెంపఁ

నిర్మలపదార్థ మగుటను, నిర్మాల్యం బనఁగ నెగడు[నే]నిర్మాల్యం
బర్థిలి(ఁ) గుడుతురు భక్తులు, కర్మహయ మగుట మోహ[4]శాంతులు రుద్రా.

గురుకృతశివ[5]దీక్షమెయిఁ, విరహితమల[6]దేహు లగుపవిత్రులు భక్తుల్
హారనిర్మాల్యము గుడుతురు, పరమేశ్వరునందు దాసభావముతోడఁ. ౨౨౦

భవదోష[7]విఘాతార్థము, శివభక్తుల నియతినిష్ఠఁ [8]జేకొను భక్తిన్
శివనిర్మాల్యము గుడుతురు, శివశాస్త్రప్రతిపాదితసిద్ధాంతగతిన్. ౨౨౧

నిరతిశయ[9]భావనిష్ఠా, పరు లగుభక్తులకు దాసభావమున మహే
శ్వరనిర్మాల్యము గుడుచుట, పరమశివారాధనక్రమము ధరిత్రిన్. ౨౨౨

ఆకునుఁ బువ్వునుఁ గాయయు(ఁ), ప్రాకటముగఁ నన్నపాన[10]భక్ష్యకములున్
శ్రీకంఠున కర్పించక, చేకొనుటలు మహాపాపసేవన గాదే. ౨౨౩

శివదీక్షితుఁడు.

స్వార్థపరార్థశివార్చన, మర్థిని శివదీక్షితునకు నగుఁ జేయఁగ న
త్యర్థ[ము] నిరర్థకంబుధ, యర్థంబు నదీక్షితునకు నర్చన పొందున్. ౨౨౪

విను వేదశాస్త్రములు చది, విన మఱియు నదీక్షితునకు విహితము గాదం
ట[11]నదీక్షితున కభక్తుని, కిని శివలింగంబు ముట్టఁ గ్రియగాదు విధిన్.

వెలగొని యదీక్షితుఁడు దే, వలకుం డనఁ బూజచేసి వర్తించుమెయిన్
మలహారుని[12]దీక్షితుఁడు దే, వలకుఁ డెఱుంగంగఁ [జేయ]వలయును దీనిన్.


భువి జన్మాంతరసంస్కా, రవశంబున సహజభక్తిరతి పుట్టి శివున్
ధ్రువముగఁ బూజించుమహా, త్మునకు నీశ్వరుఁ డగును[13]శాంభవదీక్షన్.

శివుఁడు [14]గురుండుగ భజన, మ్మునిరతవృషభక్తిఁ జేయునట్టి[15]శివజ్ఞా
నవిదుఁడు [16]దేవలకుఁడు గాఁ, డవు దీక్షితుఁ డుభయమపూజ కర్హుఁడు జగతిన్.

---

1. సమలోకనవదపదిలంఘనవిధులునంక. 2. రోయుండుశివు. 3. జందున్. 4. కాంతులు. 5. దీక్షితిమెయిన్. 6. దేహములగుపవిత్రులు. 7. విభూతార్థను. 8. నెక్కొను. 9. భవతినిష్ఠా. 10. భక్ష్యాదిక. 11. నదీక్షితునకునభక్తునికిశివలింగమంబు. 12. దీక్షితుఁడుండే. 13. శాంభవి. 14. సుమంచుగురుండుగశివాభజనమవిత. 15. శివాజ్ఞానవిదుండు. 16. దేవలకుగురుండుగాఁడు.

క్షితి నేకగురునిచే డీ, క్షితు లెల్లను భ్రాత లండ్రు కృతులందును ద
త్ప్రాతు లగుటఁ[జే]సి క్షితి, క్షితనులందును దీక్షలయిఁ గృ[తి]సౌభాగ్యశోక్తుల్.
జనకాదులు సేసిన[ధ], క్షితి నెంత ద్రోహకరమ్య మానుగ శివభ
క్తున కీ[వి]చ్చు నిరోధకీఁ, [1]జనదీయుం బడయుభక్తి నన వెస నుమగన్.




శివభక్తుఁడు కాని బలి.

శివభక్తుఁడు వగు పుని సతి, కవిరతనుచు బుద్ధి చెప్పనగు శివభక్తిం
దవిలిన[2]సతి కతఁ డొడఁబడఁ, దన్ను నేసియు నతని మీఱి నగు భక్తిమయిన్.
పురుషునకు భక్తి లేదని, పురుషేచ్ఛకు నడవ(ఁ) జనదు పురహరుభక్తిన్ [లేక
బర(ఁ)గునతి పురుషుమీఱ(జే)యు(ఁ), బురహరుఁగొలుచునది సిత్తమునవిడిచిప
పురుషప్రతికూలత్వ, స్థిరదోషము సతికి మర్గతిం [3]జేయదు త
త్పురుషుఁ డభక్తుఁ డయేనిం, బురుషునిమీఱ(జి)యునుశివునిఁబూజించునెదన్.
అనసూయయు నాలాయని, యనసూయునిభార్యయు [4]నిజాధిపాతిక్రమవృ
త్తి[ని] శివునిచే నభీష్టము, లనూనముగఁ దొల్లి పడసి రచలితభక్తిన్. ౨౩౮
వినుపక యిది కారణముగ, నసమేక్షణు నచలభక్తి నర్చించుటతో
•ననసృతము లస్యభక్తము, లసారములు [దీని]జోలవం ద్రాదిమునుల్. ౨౩౯
స్వాభావికములు మూర్తి, ఘాభాపము సీమకరుణ నగుసంతతము
స్నేభంగులఁ గొగడిన శివ, నీభక్తులనుహిమ యెటుఁగనేర్తురె మూఢుల్.
సర్వజ్ఞ రాజశేఖర, సర్వేశ్వర యనుచు నాకపిశాచముఁ బొగడున్
సర్వజ్ఞ రాజశేఖర, సర్వేశ్వర [5]యనఁడు నిన్ను జడబుద్ధి శివా. [మహిం
జడమతు లల్పసు లె(జే)ఁగను, నెన వారలు శివునిమహిమ యె(ఱు)ఁగఁబరె
జడనిధి వెడల్పులోఁతును, గడు నె(ఱు)ఁగు నె నూఁతిలోని కప్పలు బుద్ధిన్.
[6]నెటఁ జదువు లెన్ని చదివియు, నె(ఱు)ఁగరు జడమతులు శివుని[7]నిట్టిదకాదే [ర్వల్
యెఱుఁగు నెవంటకి ముఁచవి, యె(ఱు)ఁగ దు(ఱ)యుండ మెల(ఁ)గుచుండెడిద
వేదపురాణము లె(ఱ)ఁగిన, దోడతుఁ దగు శివుని నె(ఱు)ఁగనోపదు పాపుల్
మేదినిఁ జూచియుఁ [9]బూర్వదిఁ, శాదత్యునిఁ గౌశికంబు లనుసవి గనునే.
మానక చదువులు చదువుదు, వానిఁ బ్రతికూలుఁ లైనవానికి శివు ని
త్యానందు నిన్ను గొల్వని, మానిసిగాడ్డియులు భువి సమానుల కారే.

1. జనదీనిం. 2. పతి. 3. జేయుదు. 4. నిజారిపాతి. 5. యనుండు. 6. నెఱుం.
7. నిదెవ. 8. నదోదితు. 9. బగలుదిశా.

ఒకనాణ్ణవుఁ వోకమిూమాం, సకుఁ వోకబొద్ధుండు నొక్కఁడైనఁడు (ఁ)త్రిపురాం
తకుంభక్తునట్లు [ని]జసా, త్రీకదృష్టా[ంతప్ర]సిద్ధిఁ గీర్తనఁ గనిరేః ౨౮౨

 భక్తిలేక ముక్తిలేదు.

జ్ఞాని యగువాఁడు భక్తివి, హీనుం డగు[నేని] ముక్తి కెయిదఁడు నృపతి
జ్ఞానము గలిగినఁ బ్రోచునె, మానవపతిఁ గొలువకున్న మానవుని శివా.
గజశాస్త్రము మెఁ(ఱి)ఁగినంతనె, గజాధిరోహణము సేయఁగావచ్చునె ని
న్నజ సర్వేశ్వరు నెఁ(ఱి)ఁగియు, భజియింపక ముక్తి వడయ భారము గాదే.
ఎడపడని శివజ్ఞానము, దొడరి సమస్తమును విడిచి దురహంకారం [నిన్నుశివా.
బుడిగి తను మ(ఱ)చునంతకు, మృడుఁ(ఁ) గొల్వఁగవలయుఁ గ్రియలమొయి
సేసరక క్రియాఫల[1]స, న్యాసము గావించి క్రియల నానావిషయ
[2]వ్యాసంగ ముడుగునంతకు, వాసనమై నిన్ను గొలువవలయు మహేశా.
క్రియ లుడిగి యోగి నని యా, రయ విషయము లుడుగకున్న [3]నాగాంధుఁడుప్ర
త్యయవిరహి తాన్ముఁ[4]డవివా, పయు తాత్ముండాతఁడుభయభ్రష్టుఁడురుద్రా. [కా
క్రియలెఱిఁగియెఁ(ఱ)ఁగియుడిగిన,[య]ముక్తియుక్తుండుపతితుఁడనఁబడు(ఁ)క్రియ
శ్రయమైనయహంకారము, క్రియగొనఁగానుడుగకవునె క్రియ లుడుగశివా.
ఏ వనియెడనభిమానము, [జానుగఁ] బిడుదునుగుటయు నిజక్రియలునుదా
సేవములై విడుదుడుగు[ను], దానై యుడిగెడ ననంగ(ఁ) దగదు మహేశా.
ఉన్నతసముదితనివ[5]నం, పన్నాభ్యంతరశివైక్యభావానుగతిం [శివుఁ.
దన్నె(ఱు)ఁగిమ(ఱ)చునంతకు(ఁ), బన్నుగఁ బూజింపవలయు బాహ్యమున
పొరిఁ దనకుఁ దాన క్రియ లని, నిరంతరాభ్యాసవశ్యనిర్గతాంతః
కరణవిశుద్ధశివైక్య, స్ఫురణత జ్ఞానప్రలీనబుద్ధికి [6]నుడుగుఁ. ౨౯౧
ఏ పని యెఱు(ఁ)గుట మ(ఱ)చి శి, వానందానుభవమగ్నుఁ డగునంతకు ము
న్నే నుడిగెద నని బాహ్యవి, తానశివారాధనంబు దగ దెడ నుడుగక. ౨౯౨
అంగం బగు[7]నాభ్యంతర, మంగజహరునకుఁ బ్రధాన మగు బాహ్యం బా
యంగప్రధానములలో, నంగము సేకొని ప్రధాన [8]మగునే విడువక. ౨౯౩
అంగాభ్యంతరవిధమున, నంగజహరుఁ గొలిచి ముఖ్య మగు బాహ్యవిధి[క]
లింగాకృతి శివు(ఁ)గొలువని, వెంగలిమానవులకంటె [9]వెడఁగులు గలరే.

---

1. సంన్యాసముగానిచ్చ. 2. ద్వ్యాసంగ. 3. రాంగాధుడు. 4. పాపాత్ముండుభయభ్రష్టుండు. 5. ఘంటన్నఖ్యం. 6. నుడుగక. 7. నభ్యంతర. 8. మగునేనివిడువక. 9. పెండుగులు.

సాంగముగా వేదములకు, భంగిన వేదాంతములకు బ్రహ్మాదులకున్
లింగస్వరూపవిరహిత, గంగాధరరూప మె[ఱు]ఁగఁగాఁ దలముగునే. ౨౩౫
వనజాసనవనజోదర, సనకాదులు ముఖ్యబాహ్యసంత్యాగము సే
సినవారు గారు తక్కటి, [1]పినుఁగులు బాహ్యంబు విడిచి పెద్దయుఁ జెడరే.
స్థిరముఖ్యబాహ్యపూజా, కరణము లేదయ్యె నేని గౌణకృతాభ్యం
తరవిధి నైనను భక్తిం, బరమేశ్వరుఁ గొలువకునికి పాపము గాదే. ౨౩౬
పర[మ]హితయఖ్యోక్తాభ్యం, తర[2]పూజను విడిచి యేన దైవము నని దె
ష్పర మగునాస్తిక్యమతిన్, హరుఁ గొలువనినరుఁడు పతితుఁ డనఁబడుజగతిన్.
అవికలదేవాసురనర, నివహసదాపూజనీయనిత్యోత్సవస
ద్భవలింగపరాఙ్ముఖమా, నవసంభాషణము లెల్ల నరకార్థ మగున్. ౨౩౭

బాహ్యపూజ సేయవలయును.

ఘనులు గుడి యంతరార్థము, బనరుం డనుపలుకు లుడిగి భక్తిని గుడియే
గుడి[యనియు]లింగమూర్తి[యు], బనరుం డని కొలువకునికి పాతకము శివా.
వేదోక్తవిహితకర్మము, హా దేవార్చనవిహీనుఁ డగుపాపంబిం
గా దెదురఁ జూడఁ జూచిన, యాదోషము వోవఁ జూచునది భక్తులకున్.
శివసమయంబున [3]కెడరెను, భవనీతుల రెంత పెద్దలైనను మ్రొక్కన్
శివభక్తులకును ద[గద], క్కవిచారుల మ్రొక్కు [లెపుడు]గొనఁ గాదు శివా.
కా దప్పుఁగొనఁగ నప్పీఁ, గా దీఁ గొనఁ గాదు గాదు కనఁ దమలో నా
శ్లాఘమునఁ బలుకఁ గాదు మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుపతితులతోన్.
కాదు నమశయ్య(ఁ) బొంద[ం], గాదు సమాసనముసంచుఁ గదియఁ [4]జరింపం
గాదు సహ[5]వాసమును మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుపతితులతోన్. ౨౩౮
చేతోజాతవిమర్దన, భాతిగ నినుఁ గొలువనట్టిపాలసునకు సం
ప్రీతిని గుడువం బెట్టిన, పాతకు యమదండనంబుఁ దప్పదు రుద్రా. ౨౩౯
. . . . . . . . . . . వించుక లేని నాస్తికస్థితివిమయా
హీనదురాచారికి యో, గానందము గలుగ నేర్చునయ్య మహేశా. ౨౪౦
కా దతని వేఁడి కుడువం, గా దతనికి(ఁ) గుడువఁ బెట్టఁ గాదు భజింపం
గా దీఁ గొన దానమును మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుచరితులతోన్. ౨౪౧

1. బయలులు. 2. తరపూజనమువిడిచియేన దైవమనని. 3. గెడరెను. 4. జరింపన్.
5. వాసమునసునహా.

అవిరతనిరతిశయంబుగ, శివయోగరసానుభవవిశిష్టసుఖంబుల్
[1]దవిలినయోగులు విషయో, ద్భవసుఖలేశంబు మ[ఱ]చి తలఁతురె రుద్రా.
[2]ని న్నెఱుఁగుచుఁ ద న్నెఱుఁగని, యన్నఁడు శివయోగమగ్నుఁ డనఁబడ[మదిలో]
నిన్నునుఁ దన్ను నెఱింగెడి, యన్నఁడు శివయోగమగ్నుఁ డనఁబడును శివా.
ఎడపక యష్టాంగంబై, షడంగమై యొండెఁ బర(ఁ)గు శంకరయోగం
బెడయుడుగ కభ్యసించినఁ, గడుకొని సంసారవార్ధిఁ గడవఁగవచ్చున్.
అష్టాంగయోగభక్తి న, భీష్టఫలప్రదుఁడ వైన యీశ్వర నిన్నుం
దుష్టిసనఁ గొలిచి ముక్తిపి, శిష్టసుఖాఢ్యు లగుటరుదె శివయోగాఢ్యుల్.
శివయోగిదర్శనంబున, నవు గంగాస్నానసమమహాపుణ్యఫలో
త్సవగతి [3]తత్సంభాషణ, సవినయవిధి సకలతీర్థసత్ఫల మడరున్. ౨౭౨
వేదవిదు లైనకోటిమ, హీదేవోత్తములు గుడిచి యిచ్చుఫలంబా
హ్లాదంబున శివయోగికి, నాదట భిక్షంబు వెట్టినంతన పొందున్. ౨౭౩
శివయోగిశిరంబున[నే], శివుఁ డెప్పుడు నుండు నని విశేషప్రీతిన్
శివయోగిఁ జూచి సాక్షా, చ్ఛివుఁ డని కడు భక్తిఁ బూజ సేయఁగవలయున్.

శివనిందకులం జంపవచ్చును.

ధ్రువముగ సర్వప్రాణుల, నవశ్యమునుఁ జేయకుండునది హింస మఱిన్
శివనిందకు లగుపాపుల, నవిచారితవృత్తి(ఁ) జంప నగు నీశానా. ౨౭౪
శివనిందావిషయం బగు, నవమానము సెప్పునట్టి[4]యపుస్తకముల్
అవిచారంబునఁ గాల్పఁగ, నవుఁ జెప్పెడివాని(ఁ) జంపనగు నీశానా. ౨౭౬
శివనిందారతు(ఁ) జంపిన, జవము(ఱ్ఱ) తత్కారణమునఁ జచ్చిన నీరెం
డువిధంబుల నీకాదు, ణ్యవశంబున ముక్తిఁ బొందు నరుఁ డీశానా. ౨౭౭
శివ నీశదర్థమొండెను, శివభక్తార్థంబయొండె శివవిద్యాచా
ర్యవిషయమొండెను జీవ, మ్మువిసర్జించి[న]నరుండు ముక్తుఁడు రుద్రా. ౨౭౮
సంహృతశివ నీభక్తికి, నంహోమతి వక్రులైన వప్పుడ [5]'తే శీ
ఘ్రం హన్తవ్యా' యనుటను; సంహరించుటయ పథము జనకుల నైనన్.
పావనమై[న]శివక్షే, త్రావాసమునందు నొండె ననశనవిధిమై
జీవత్యాగము చేసిన, భూవినుతుఁడు మోక్షపదవిఁ బొందు మహేశా. ౨౮౦

---

1. దగిలిన. 2. నిన్నెఱుగింమక్. 3. దత్ఫలభాషణ. 4. నపుస్తకముల్. 5. తత్సి ప్రుంహంతవ్యాయన సం . . . జనకులైనన్.

శివతీర్థములో నొంచెను [1]శి, వాజ్ఞలో నొంచె[దాను]జీవత్యాగం
బు విధించినమానవుఁడును, భవత్ప్రసాదమున ముక్తిఁ బడయు మహేశా.

చచ్చిన శివభక్తునకుఁ బరలోకవిధులు వలదు.

ఎందును శివార్థముగ నృతిఁ, బొందినపుణ్యాత్ము[2]బంధుపుత్రాదులకుఁ
బొందదు సూతక మతనికిఁ, బందురి పరలోకవిధులు వలదు మహేశా. ౭౧౨
వెండియు శివార్థమృతునికి, నొండొకపరలోకవిధులు నొడఁబడిరే వా
రొండుడిగి యథాశక్తిం, బండుగ సేయుదురు పుత్రభక్తులకు శివా. ౭౧౩
పితృలోకవిష్ణులోకము, లతిక్రమించి శివపురికి నరిగెడుభక్త
ప్రతతికిఁ బితృమేధక్రియ, లతిశయముగఁ జేయునాతఁ డజ్ఞుఁడు రుద్రా. 
అంతకరిపుభక్తుని దే, హాంతంబున నతనియర్థ మాగమయుక్తిన్
సంతతి గలిగినఁ దత్పుణు, సంతతి కీఁదగదు శైవసంతతి దక్కన్. ౭౧౫

శివాపచారులకు శిక్ష.

సకలామరదైతేయ, ప్రకరసదారాధ్యమానపాదాబ్జభవాం
తక నీభక్తులదుర్గుణ, శకలంబుల వెదకువాఁడు చండాలుఁ డజా. ౭౧౬
శివ నిన్నును వేదములను, శివభక్తుల బ్రాహ్మణులనుఁ జెడనాడెడుపు
ణ్యవిహీనుఁ డధోగతిఁ బడి, యవిరళనరకాగ్ని [4]బాధలందు మహేశా.
శివభక్తులఁ జెడనాడెడు, నవినీతుఁడు ఘోర రౌరవాగ్నులఁ బడి [5]యా
రవితారకమును గాలుచు, ధ్రువముగ వాచఱచుచుండు దురితారాతీ. ౭౧౮
[6]వెఱవక నీగుడిలోపల, గుఱుకొని యాలాపుపెట్టుకొని యుండెడిపా
దటి జముదూతలు గుక్కలఁ, గ(ఱ)పింతురు మూఁటకట్లు గట్టి మహేశా.
ప్రమదాసంగతి చేసిన, నుమిసిన మ(ఱి)కాళ్లు సాఁచియుండిన శివగే
హములోనఁ జూదమాడిన, నమితమహానరకబాధ లందు మహేశా. ౭౨౦
పావలు(ఁ) జెప్పులు దొడుకొని, దేవశివాలయములోనఁ ద్రిమ్మ(ఱు)పాపుల్
వా విడిచి నిగళబంధము, తో వాచఱచుచు[ను] గాలుదురు నరకాగ్నిన్.
కుడిచిన నీళ్లాడిన మ(ఱి), గుడిలోపల నలు(ఁ)గుపెట్టుకొన్న [7]నభీష్టం
బడుగఁ[గ] నవ్విన దుర్గతి(ఁ), బడుదురు బాధలను నధికపాపాత్ము లజా.
గుడిలో ముద్దట లడిచిన, గుడిలో వెండ్రుకలు వాచికొనినను నెపుడుం
గడువె(ఱ)వక విహరించిన, గడునరి నరకాగ్నిశిఖలఁ గాలు మహేశా. ౭౨౩

1. శివజ్ఞాలో. 2. త్రిందిపుత్రా. 3. పురికరిగెడు. 4. బాధలందుదురు మహేశా. 5. యా. 6. వెఱువక. 7. అభీష్టం.

అతిగర్వోదాసీనత, గతభయుండై [శివ!]శివోపకరణద్రవ్య
 1ప్రతతులుగాల్లందన్నిన, నతికడచినద్రోహి రౌరవాగ్నులం గాలుక్.
2మృడ నీతోంటలపువ్వులు, ముడిచిన మతిగానిం గోసి మూర్ఖోన్నసరుల్
 కడుం గాంగినసూదుల[తో], నడనంగంబడి నరకబాధ లందుదురు శివా.
3శివ నీతోంటలలోపల, శివగృహములలోననొండె శిశమున 4మూత్రా
 ద్యవకార్యంబులు చేసిన, యవినీతుండు ఘోరరౌరవాగ్నులం గాలుక్.
ఉత్తమకులవిద్యాగుణ, 5విత్తోద్యోగాదిసకలవిషయము లెల్లన్
 6రిత్తయ బుద్ధిం దలంప ను, దాత్తభవద్భక్తి లేనియధములకు శివా. ౨౯౭
కులమునుంగలిమియుం బ్రాయము, గలిగియుమతి ముక్కు లేనికాంతయుబోలెం
 గులమును గలిమియుం బ్రాయము, గలిగియు శివభక్తి లేనికష్టుండు రుద్రా.
శ్రీరమణార్చిత దురితని, వారణ నీభక్తి లేని7వారల విద్యా
 చారకులరూపసంపద, లారయంగా నిష్ఫలంబు లన్నియు రుద్రా. ౨౯౯

దక్షాధ్వరధ్వంసము.

సురమునివైదికమతను, స్థిర[ముగ]ద[క్షు]ప్రజాపతి యొనర్చినవి
 స్తరసత్త్రియ దేవభవ, ద్విరహితముగం జేసికాదె విఫలత నొందెన్. ౩౦౦
వేదములు ప్రమాణములుగ, నాదిన యొడంబడియు వాని నతకడచి భవ
 త్పాదనుతి విడిచి 8చెడియెను, పాదరి దక్షుండు వీరభద్రునిచేతన్. ౩౦౧
అలరిన్నైయె శివుం బలికిన, పాలనుం డని కినిసి వీరభద్రుండు ఫాలా
 ఖీలవిలోచనదహన, జ్వాలల మును దక్షుజన్నసాలను గాల్చెన్. ౩౦౨
9భూతములు దర్భపాత్రల్లను, హోతల మెడ లంట(ం)గట్టి యూపంబులతోం
 ద్రెళ్ళాగ్నులు (మాగాశ్వము, భూతేశ్వర గంగలోనం ద్రోవైచె నజా. ౩౦౩
ఆమిషము(ం) గొని రుద్రుని, రోమజగణపతులు చరుపురోడాశములున్
 హోమద్రవ్యము లెల్లను, నీమహిమం జేసి దక్షునిం జె(ఱ)చి రజా. ౩౦౪
ధర్మాదిసదస్యులు శివ, ధర్మ10విహీనుండు నైనదక్షునిసభలో(ం)
 ఛేర్చిచెడి భూతములచే, దుర్మదులై కొట్టువడిరి దురితారాతీ. ౩౦౫
ఎలుకల నడచినవిధమున, నలయక దక్షాధ్వరమున కనివచ్చినసా
 ధుల మునుల నడిచి చంపిరి, గలహంబునం జెరంగి ప్రమథగణములు రుద్రా.

1. ప్రతతులంగాల్లం. 2. మృడునితోంటల. 3. శివునితోంటల లోపలి. 4. మూత్రోద్వ్యవకార్యం. 5. విత్తోద్యోగాది, 6. రిత్తరియబుద్ధి. 7. వారలు. 8. చెడియును. 9. భూతములులు. 10. విహీనుండైన.

కలియుగమునఁ జోరులచే, బలిమిఁ గులస్త్రీలు వడ్డభంగిన వారు నీ
కలుషమున నమరవనితలు, వెలయంగాఁ జెఱిరి భూతబేతాళురచేఁ. ౩౦౭

1గోకులమును గోపాలకుఁ, డాకసమునఁ 2గోలునట్టు లమరుల నెల్లం
జేకొనక తోలి నగచె, ..., వీరభద్రుఁ డలిబలుఁడు శివా. ౩౦౮

మారారిద్రోహులుగంటిరి(ఁ), ... తెనుచుఁ బెలుచను గోసెఁ
వైరమున సదిలిపుక్కు నా, ఘ్రాతినాసికయు వీరభద్రుఁడు రుద్రా. ౩౦౯

ఆలరిదక్షునినోమున, కేలా చనుబెంచి తెనుచు నీళా నదిశా

. . . . . . . . . . . . . . . . ౩౧౦

నిష్ఠురముగఁ బ్రమథగణ, ప్రష్ఠుం ... నగిదుమీరభద్రుఁడు వారా
జ్యేష్ఠునిఁ జంద్రునిఁ బాదాం, గుష్ఠంబున ధరణిఁ బ్రాముఁ గోపమున శివా. ౩౧౧

4దక్షుశిరంబును రణజయ, శిఖావిధి యజ్ఞపురుషుశిరమును 5దునిమెఁ
దక్షాధ్వరంబులోఁ బ్రతి, పక్షక్షయకారి వీరభద్రుఁడు రుద్రా. ౩౧౨

వడి మృగరూపము(ఁ) గైకొని, చెడిపా(ఱె)డుయజ్ఞపురుషుశిరము దెగఁ ద్రె
ళ్ళిడిలోన నేసి చంపెనుఁ, గడుమీఱఁడు వీరభద్రగణనాథుఁ డజా. ౩౧౩

స్వాహాపతిభామిని యగు, స్వాహాంగనముక్కు నెసెముచను మొనయుఁ దగఁ
సాహసముతోడఁ జిదిమిన, బాహాబలం బొప్ప వీరభద్రునకు శివా. ౩౧౪

స్వాహాపతి6జిహ్వ శివ, ద్రోహులగుజన్నమున నావ ... గొన్నది7యుఁ
ద్రోహమునఁ గోసినైచను, బాహుబలుని జైనవీరభద్రుఁడు రుద్రా. ౩౧౫

పోలఁగ దక్షుఁడు సత్రియు, మేటి చేయుటను సర్వమేధము గీఱె
గోలాహల మయ్యెఁ గ్రతుపులు, ... తెకసహజము లగు శ. ౩౧౬

కర్మఫలదాత త్రిజగ, స్కర్మాతను ... సిఖులపశురాత్రా
తమ్ముల కధిపతియప్రక్రియ, 9లిమ్ముఁ జేయునట నునుజా లీశ్వరభక్తిఁ. ౩౧౭

ఆహరిసురేంద్రముఖ్యుల, భావాహపుల 10నెల్ల నిట్టు లత్యుద్ధతిమై
దేహములు గోసినైచిన, బాహాబలం బొప్ప వీరభద్రునకు శివా. ౩౧౮

ఆహవమున[ందుఁ]11దెగి[యు], యాహ్యాహనసీమాగ్నిఁ బడియె నట విష్ణుశిరం
బాహా నీకింకరునకు, బాహాబలం బొప్ప వీరభద్రునకు శివా. ౩౧౯

---

1. గోకులమునం. 2. బోలుట్లమరుల. 3. నాసికము. 4. దక్షునిశిరంబును. 5. మీసముఁ. 6. జిహ్వయు. 7. యును. 8. వ్రాతమ్ముగల. 9. ఓర్పునల. 10. చెల్లనిట్లుత్యుద్ధతి. 11. దెగియు.

—— ప్రళయవర్ణనము - గణాధిపులయాటలు. ——

కర్మక్షయంబు గామిని, నిర్మలమోక్షంబు లేమి నిఖిల[1]పశువ్రా
తమ్ములదుఃఖంబులు గని, నిర్మింతు లయంబు గొంత [2]నిర్వృతికి శివా. ౩౨౦
కరుణా[3]కరుఁడవు గావున, విరచితబహుజీవరాశి[4]విశ్రమహేతు
స్థిరమలనిఖిలజగత్సం, హరణము గావింతు కరుణ [5]నతిమహిమ శివా. ౩౨౧
ప్రమథులు రుద్రులు[మఱి][6]భూ, తము లనఁగాఁ ద్రివిధ[7]మూలదళములతోడన్
సమసుప్తి[8]నాథ నీగణ, సమూహములు సంహరించు జగములు రుద్రా. ౩౨౨
కుమ్మరి దరిగొల్చిన[9]చి, చ్చిమ్ముల నావంబుకడవ లెల్ల [10]దరికొనం
గ్రమ్ముగతి నజాండంబులఁ, బ్రమ్ము భవన్నేత్రవహ్ని ప్రళయమున శివా. ౩౨౩
భవదుద్భటనిటలేక్షణ, భవజృంభితనిటలవహ్ని పర్వి జగద్వి
ప్లవహేతు వయ్యెఁ బ్రమథుల, కవిరళసుఖహేతు వయ్యె నదియె మహేశా.
లోకంబులు ప్రళయాగ్నిశి, ఖాకలితములై తదగ్నిఁ గాలఁగ(ఁ) [11]బ్రమథా
నీకములు వెరి(ఁ)గి యాడుమ, హాకౌముదిఁ దేలియాడునట్లు మహేశా.
త్ర్యంబక నీప్రమథగణా, డంబరవిభవంబు గడు నొడంబడ సంహా
రంబు[ను]వర్ణన సేయఁగ, లంబోదరషణ్ముఖాదులకు నరిది శివా. ౩౨౬
ససముద్రద్వీపాచల, వసుమతి వడి మీఁది [12]కగురవైచి ససత్త్వ [శివా.
త్రసురావాసా[13]కాశము, వెసఁ గ్రిందికిఁ దివుచుఁ బ్రమథవిభుఁ డొకఁడు
కడు మండెడుబడబాగ్నిం, [14]దడయక వడిఁ గూడఁ దిగిచి తననుదుటను బొ
ట్టిడికొని యానందంబున, వెడ సోలుచు నాడుఁ బ్రమథవిభుఁ డొకఁడు శివా.
సకలసముద్రజలంబులు, నొకగణనాయకుఁడు ద్రాగి [15]హుంకారించి(?) త్రేన్చున్
సకలగ్రహతారకములు, నొకగణనాయకుఁడు వాఱి నూఁదు మహేశా.
ద్వీపము లేదను జక్ర, వ్యాపార[16]విధమునఁ ద్రిప్పి వైతురు వా[ఱ]న్
నీపంపునఁ గొందఱు బహు, రూపులు గణనాయకులు విరూపాక్ష శివా.
యమునహిమశృంగములు నిం, ద్రమహాగజదంతములుఁ బ్రతాపముతోడన్
సమసుప్తి దున్నికొని నీ, ప్రమథులుఁ దాలములు వేసి పాడుదురు శివా. ౩౩౧
పడవేసిమృత్యు[17]దేవత, మొడ[18]మడమలఁ ద్రొక్కి దాని[19]మెఱసెడికో(ఱ)ల్
వడిఁ బెట్టికొని మహోల్కము, లుడుగక త్రిప్పక్రియఁ ద్రిప్పునొకగణము శివా.


1. పశువ్రాతమ్ములు. 2. నివృత్తికిని. 3. కరుణవు. 4. విక్రమ. 5. నుతిమహిమ. 6. భూతలములనంగా. 7. ద్రివిధములం బ్రావముతోడన్. 8. నాథునిగణ. 9. చిచ్చుమ్ముల. 10. దరికొనిం. 11. బ్రమథాని. 12. కగర. 13. కాసము. 14. దడయకవడి. 15. హూంబ్బని. 16. విధమునసుం. 17. దేవర. 18. మండలం. 19. మెఱచెడికోరల్.

వరుణునిమకరము వాయువు, హరిణముఁ గడిచేసి త్రిప్పింగి యానురముగ ది
క్కరులం దిని త్రేఁచును శం, కర నీగణనాథుఁ డొకఁడు [1]గడికాఁడు శివా.
గొంద(ఱు)గణపతు లత్త(ఱి), మందరహిమవత్ప్రధానమహితమహీభృ
త్సందోహంబులుఁ గొని కడు, నందముగా సూసపట్టి లాడుదురు శివా.
సురవర్వతాదిధరణీ, ధరకందుకకేళి సలిపి తత్క్షణమున [2]న
గ్గిరులు వొడిచేసి చల్లుచు, సరుదుగ గణపతులు గొంద(ఱా)డుదురు శివా.
పూని వడిఁ దిగిచి యష్టమ, హానాగమ్ములను [3]మిద్దియలుగా వ్రేళ్ల
మానుగఁగొంద(ఱు)దాల్తురు, వానిఫణామణులరుచులు[4]వఱ్ఱుగఁ బ్రమథుల్.
ఆదివరాహము వె(రిఁ)గిన, యావంష్ట్రలు వె(ఱి)కి [5]తననిజాస్యంబున సం
పాదించికొని నటించు మ, హాదర్పముతోడ నొకగణాధిపుఁడు శివా. ౩౩౭
మ(ఱి)యాదికూర్మపృష్ఠము,దొఱయఁగవడి(ఁ)బొడిచి[6]యందుఁదూర్చి ఫణీంద్రుఁ
నెఱిఁ ద్రిప్పటముగఁద్రిప్పుచు, వఱలఁగ గణనాథుఁడొకఁడు వడి నాడు శివా.
నరసింహునికంఠంబును, నరుణజటాకేసరంబు లంబికపాదాం
బురుహామణిపీఠమునఁ బొ, ల్పరుదుగ రచియించు నొకగణాధిపుఁడు శివా.
ప్రమథాధిపతులుఁ గొంద(ఱు), కొమరుగ నొడ్డణము దండ గ్రుచ్చి[న]భంగిక్
హిమకరమండలము [7]సూ,ర్యమండలము దండగ్రుచ్చి యాడుదురు శివా.
[8]నుఱుమైప(ఱి)యలు వా(ఱ)గ, న(ఱ)చేత నజాండభాండ మవియఁగ వ్రేయక్
మఱిబ్రహ్మా యేఁడియనుచు[ను], వఱలఁగగణనాథుఁడొకఁడు వడి వెదకుశివా.
వారిజభవునికపాలము, గోరి [9]త్రివిక్రమునివీఁపుకో లెమ్ముతుదిం
జారుగతి నిలిపి ఛత్రా, కారంబుగఁ దాల్చి యాడు గణనాథుఁ డజా. ౩౪౨
చరణం[బులుఁ]జరణంబులుఁ, గరములుఁగరములునుఁ [10]బెనఁచి కంఠమున గణే
శ్వరుఁడొకఁడుదాల్చియాడును, విరించి[11]విష్ణులసబములు విలయమున శివా.
వడి నిడుపుగఁ బెరు(ఁ)గుదు ర, ప్పుడ [12]నిడు పుడిగించి గుజ్జుఁ బొడవగుదురు పీ
డ్వడి వలుదత్రుంగు లొల్లక, కడుసన్నము లగుదు రిట్లు గణములు రుద్రా.
[13]వెగడుగ వసురుద్రాది, త్యగణేశసమస్తదేవతారాక్షసప
న్నగగణములన్నియునుఁ జెడి, గగనంబంతయును బ్రమథగణమయ్యెశివా.

---

1. గతికాండు. 2. నగిరులువడిచేసి. 3.ముదియలుగా వ్రేళ్ల. 4. దఱుఁగం. 5. తనని జాస్యంబుగ. 6. యందుఁగూర్చి. 7. సూర్యమండలమును. 8. నుఱిమై. 9. త్రివిక్రముని. 10. బెనిచి. 11. విష్ణులశబములు. 12. నిడుపుడిగించుకొనిగుజ్జు. 13. వెగంపగ.

ఆడుదురు [1]జతులువెట్టుచు(ఁ), బాడుదురు[ఁ] గతులుచేసి పరమానంద
క్రీడాసంగతిఁ బ్రమథులు, కూడి వినోదింతు రిట్లుఁ గొమరుగ రుద్రా. ౩౪౬
లోకాలోకము సురపతి, లోకముతోఁ గూడి బ్రహ్మలోకము(తో)యా
వైకుంఠలోకమునుఁ జెడి, లోక[2]త్రయ మెల్లఁ బ్రమథలోకం బయ్యెన్. ౩౪౭


శివగణమహత్త్వము.

ప్రమథగణంబు లసంఖ్యా, కము లీశ్వర యోగ్యగ [illegible] సంఖ్యలు వే
దములు[3]నసంఖ్యాకా యని యమరఁగ ఘోషించు మస్తయధిగడ లేమిన్.
సకలకులపర్వతంబులు, సకుటిలగతిఁ గ్రుచ్చి కంఠహారముగా [4]నొ
క్కొకమాటు భవద్గణనా, యకుండు[డాఁ]దాల్చుఁ బర్వతాభరణుఁ డనన్.
పరివిలయ[5]వేళ మేరువుఁ, బరిమార్చుటఁ జేసి [6]మేరుపాతనుఁ డనఁగా
బర(ఁ)గిన[7]గణనాయకుఁ డొక(ఁ), డరుదెవ్వరికైనఁ బొగడనక్కజుఁడు శివా.
ఒండేమి సమస్తబ్ర, హ్మాండంబులుఁ బూసపేరులై యుండఁగ ను
ద్దండగతి గ్రుచ్చి యూపఁగ, నండాభరణుఁ డన నెగడె నతిబలుఁడు శివా.
వెండి హరిబ్రహ్మాదుల, రుండములాభరణములుగ . . . . .
రుండాభరణుఁడు నా నధి, కుండు భవద్గణవిభుండు గురుభుజుఁడు శివా.
వెండియు నానాకారులు, వెండియు నానాప్రతాపవిక్రమవిభవుల్
దండితదైత్యేంద్రులు వర, గొండప్రియ నీగణములు గొంద(ఱు) రుద్రా.
లాలానురవత్తుష్టనల, కీలాలజలప్రవాహ కేళీలోలా
భీలత్రిశూలహస్తులు, [8]హాలహలాంకులు భవద్గణాధిపులు శివా. ౩౫౪
రాజార్ధధరులు సరసుర, రాజామరభయులు రాజరాజసఖులు గో
రాజపతాకులు గేశవ, రాజప్రియ నీగణములు [9]రాజాభరణా. ౩౫౫
బ్రహ్మాభివంద్యముఖ్యులు, బ్రహ్మకపాలావళీ[10]విరాజితులు వర
[11]బ్రహ్మాకారులు . . . , బ్రహ్మేశ్వర నీగణాధిపతులు కపర్దీ. ౩౫౬
శ్రీరమణులు సకలజయ, శ్రీరమణులు వేదశాస్త్ర[12]శివతత్త్వవిదుల్
శీరాలప్రియ భోజను, హారాజప్రియ [13]భవద్గణాధిపులు శివా. ౩౫౭
[14]వివిధాబ్ధిమహాజలధర, రవులు గణేశ్వరులు [illegible]ప్రియ . . .
. . . , . గొంద(ఱు), భువనత్రయ[illegible] ప్రపురదహన శివా. ౩౫౮


1. జతులు. 2. త్రయం మెల్ల. 3. [illegible] 4. [illegible] 5. మేర మేఱువు. 6. మేరుపాతనుండ. 7. గణనాయకుఁ డరుదెవ్వరికైన. 8. హాలాహలాంకులు. 9. రాజరాజాభరణా. 10. విరాజితులు. 11. బ్రహ్మాకారులు. 12. [illegible] 13. భవద్గణాధిపుంగవులు. 14. వివిధాబ్ధి.

శ్రీశ్రీదిగంబరులు వా, క్శ్రిశ్రితమహిములు జగత్ప్రసిద్ధులు భక్త
శ్రీశ్రితహృదయాంభోజులు, శ్రీశ్రిత నీ[1]గణము లెవ్వ డజేయులు రుద్రా.
లంబోష్ఠలంబనాసిక, లంబోదరలంబనేత్రలంబశ్రవణుల్
లంబహానులంబజిహ్వులు, నంబాప్రియ నీగణాధినాయకులు శివా. ౩౬౦
అజకర్ణు లశ్వకర్ణులు, [2]గజకర్ణవరాహకర్ణఘంటాకర్ణుల్
త్రిజగద్రమణీయులు(దెలు(ఁ), గు[3]జోమయ్యప్రియనీగణములుగొంచటురుద్రా.
అజముఖవరాహము[ఖులును], గజముఖశార్దూలముఖులు గణనాయకు లం
డజముఖులు వెండి యప్పుడు, నజామరుల కధిక తేజు లాశ్చర్య లజా. ౩౬౨
గోముఖులు [4]వరాహాముఖులు, సామజముఖు లుష్ట్రముఖులు సారంగముఖుల్
భీమవ్యాఘ్రముఖులు నా, నాముఖులు భవద్గణాధినాయకులు శివా. ౩౬౩
నానావర్ణసమేతులు, నానారూపధరు లర్ధనారీశ్వరు ల
శ్వాననమహిషాననసిం, హాననశరభాననులు గణాధిపులు [5]శివా. ౩౬౪
ముఖ[6]పాదులు పాదముఖుల్, ముఖకుక్షులు కుక్షిముఖులు ముఖహీనులు ష
ణ్ముఖపంచముఖచతుర్ముఖు, లఖండవిక్రములు నీగణాధిపులు శివా. ౩౬౫
ద్విముఖత్రిముఖగణాధిపు, లమేయ గుణు లురుతరముఖసహస్రముఖులు స
ప్తముఖాష్టముఖనవముఖద, శముఖులు నీకింకరులు విచారింప శివా. ౩౬౬
బాహుముఖులు ముఖబాహులు, బాహూరువు లురుదీర్ఘబాహులు[7]గొంద(ఱ్)
బాహూరులూరుబాహుక[8]ల, బాహులుబహుబాహు లేకబాహులు ప్రమథుల్
బహువక్త్ర లేకవక్త్రులు, బహుదంష్ట్ర లదంష్ట్ర లధికబలసంపన్నుల్
బహునేత్ర లేకనేత్రులు, బహుకర్ణు లకర్ణు లెన్న( బ్రమథులు రుద్రా. ౩౬౮
బహు[9]జిహ్వ లేకజిహ్వులు, బహు[10]పాదు [లపాదు] లేకపాదులుగొంద(ఱ్)
బహుఘోణులు బహుమేఢ్రులు, బహురూపులు నీగణాధిపతులు కపర్ది.
గణుతింపఁగ మ(ఱి)(గొంద(ఱు), [11]గణపతులు( గపాలమాలికా[12]విషధరక
కణచంద్రకళాభూషణు, లణిమాదిగుణాన్వితులు మహాత్ములు రుద్రా. ౩౭౦
పింగళకపర్ద[13]డమరుక, గంగాభసితాంగరాగఖట్వాంగధరుల్
భృంగిరిటిప్రియ నీగణ, పుంగవులు సమస్తలోకపూజితులు శివా. ౩౭౧

---

1. గ...ములజేయు... 2 గజకర్ణులువ...కర్ణు. 3. జోమ్మయ్యప్రియు. 4. వరాహాము ఖులును. 5. రుద్రా. 6. పా...పాదము...గు. 7. గొంపరుబహూరు. 8. లుబహుబాహు. 9. ...జిహ్వ...లే. 10. లేకపాదులు. 11. గ...కులు గొంపరు గణపతులుంగపాల. 12. విషధర. 13. డమరుగ.

కంటకనరసింహశిరో, లుంటాకు లినేందువహ్నిలోచను లుగ్రుల్
ఘంటాకర్ణప్రియ ని, ష్కంటకులు భవద్గణాళిగౌరవ [1]మహిమా. ౩౭౨
నీలగ్రీవులు శుంభ, త్ఫాలా[2]ఖిలాక్షిదహనభస్మీకృతదు
శ్శీలత్రిపురమహాసుర, కోలాహలు లెన్నఁ [3]బ్రమథకుంజరులు శివా. ౩౭౩
త్ర్యక్షు భవద్గణనాయకు, [4]లుక్షేంద్రారోహణులు [5]మహోక్షపతాకుల్
దక్షాధ్వరవిధ్వంసులు, [6]సాక్షాత్పరమార్థతత్త్వసమ్యగ్జ్ఞానుల్. ౩౭౪
కరినరసింహవ్యాఘ్రా, సురచర్మధరు ల్మహోగ్రశూలధరు ల్భీ
కరపన్నగేంద్రకంకణ, ధరులు భవద్గణము లధికదర్పితులు శివా. ౩౭౫
నారాయణాదిసురదను, జోరగమునిమానవేంద్రయూథసదాలో
కారాధ్యమానచరణాం, భోరుహులు గదయ్య ప్రమథ[7]పుంగవులు శివా.
చక్రాసహవిక్రములుఁ ద్రి, విక్రములుఁ గపాలధరులు [8]విధిమస్తకదా
మాక్రాంతోదరు లాజి, ప్రక్రమపాలనులు ప్రమథవర్గము రుద్రా. ౩౭౭
ముఖ్యారిపంకజాసన, శిరోవిభేదకులు సకలశివధర్మవిదుల్
భరితజగదండరక్షా, పరాయణులు భూరిభుజులు ప్రమథులు రుద్రా. ౩౭౮
[9]ధరితశిఖండులు ముండులు, గురులఘువులుస్థూలసూక్ష్మకుంజరదీర్ఘుల్
పరికింపఁ గామరూపులు, హర కొంద(ఱు)మీగణంబు లతిశాంతాత్ముల్.
నానానామాంకితులు స, దానందులు సాంబరులు దిగంబరులు మహా
దానవినోదులు ప్రముఖులు, నానాసురహరులు ప్రమథనాయకులు శివా.
వీరాచార్యాచార్యులు, వీరవ్రతవిదు లవార్యవిక్రములు మహా
వీరావతారు లసములు, వీరేశ్వర నీగణాళి విష్ణుచరేణ్యా. ౩౮౧



సద్భక్తుల మహిమ.

స్వేచ్ఛాచారవినిష్ఠితు, లిచ్ఛావ్యాపారముక్తహృదయులు [10]భవపా
శచ్ఛేదనకారణులు ద, యాచ్ఛాదితతనులు నీగణాధిపులు శివా. ౩౮౨
సర్వజ్ఞ[లు]సర్వగతులు, సర్వశుభోదయులు సర్వసంగత్యాగుల్
సర్వపరిపూర్ణు లెప్పుడు, సర్వేశ్వర నీగణములు శాశ్వతులు శివా. ౩౮౩
[11]గతవిధినిషేధలౌకిక, గతులు మహామతులు పరమకారుణ్య[12]లతా
కృతికరులు సకల[సు]గుణా, న్వితులు శివజ్ఞానరతులు నీప్రమథు లజా. ౩౮౪

1. మహిమజా. 2. ఖిలాక్ష. 3. బ్రమథపుంజరుండు. 4. లుక్షేశ్వరారోహణులు. 5. మహోక్షాపాతకుల్. 6. సక్షాత్పరమార్థ. 7. కుంజరులు. 8. విధిమస్తకస్థామా. 9. దరిత శిఖండులముండులు. 10. భవపాశాచ్ఛాదన. 11. తగవిధినెఱుగ. 12. లతాకృతకరులు.

అరుదుగఁ బురాణములలో(ఁ), బరువడి మును సెప్పియున్న భంగి నగాదం
బరవిభవము వర్ణించితి, ధరణీధరవంద్య నాయథాశక్తి శివా.　　౩౭౫

తన్ను గణములోఁ జేర్పుమని కవిప్రార్థన.

దేవా సంసారాంబుధి, లో వెలువడఁ జేసి ప్రమథలోకం బెఱుఁగఁ
నావాఁడు వీఁడు నుండీ, నావే[న] న్న[ం]పవే గణంబులనడుమన్.　　౩౭౬

ఒంతేమి మల్లికార్జున, వంశితుఁ డన నుండుకంటెఁ బ్రమథులలో నే
న్నండొక్కొ నీయాజ్ఞోన్నతి, నుండఁగఁ గాంతు ననికోరుచుందుదు రుద్రా.

[1]పరమేశ్వర నీప్రమథుల, చరితలు సతతమును విన్నఁ జదివినఁ బ్రమథ
స్మరణము చేసిన శుభములు, దొరకొను దురితంబు లెల్లఁ దొలఁగు మహేశా.

దేవ భవదీయభక్తులు, మావల్లభ[భ]క్తియోగ[2]మార్గమ్ములు నా
నావిధము [3]లందు రవియును, గోవిందాదులకు నె(ఱుఁ)గ గోచరమె శివా.

ఏభంగిఁ దలఁచు భక్తుం, డాభంగిన నీవు నెగడి యవిరళభక్తి
స్వాభావికత్వపరమ, ప్రాభవవిభ[వ]మున నతనిఁ [4]బ్రణుతింతు శివా.౩౮౦

కొందఱ భక్తుల చరిత్రములు.

తనుఁ గన్నతండ్రితల(ఁ) దెగఁ, దునిమి భవద్భక్తియుక్తి ధూర్జటి యొకఁ డ
త్యనుపమగుణ[నీ]పదవికిఁ, జనఁడె ప్రసిద్ధంబు గాఁగఁ జండీశుఁ డజా. ౩౮౧

[5]తనకన్ను పుచ్చి యొకఁ డ, త్యనుపమమాభక్తి [6]నీపదాంబుజములు నే
ర్పునఁ బూజించి సుదర్శన, మనుచక్రము [7]వడసెఁగాదె యచ్యుతుఁడు శివా.

శివనిందాశ్రవణము[నన్], [8]భవాని తన దేహమాత్మపావకమునకున్
హావి సేసిగాదె భక్తిని, భవదర్ధాంగమున నుండఁబడసె మహేశా.　　౩౮౩

శివనింద వింటి [9]నని ప్రా, ణవియోగాగ్ని[ని][10]యథారుణాధరుఁడైశా
దె విరాజిత[11]గణపదవికి, భువి నెగడెను వ్యాఘ్రపాదపుత్త్రుఁడు రుద్రా.౩౮౪

దేవ నిను వీరభక్తిని, బోవక తనతలలు ద(ఱి)గి పూజించి వడిన్
రావణుఁడు చంద్రహాసము, దేవేంద్రజయంబు వడసె[దె]ల్లముగా దే.౩౮౫

చేతులు రెండును దునిమి మ, హాతాత్పర్యమున [12]మిమ్ము నర్చిం[చి]జగ
త్ఖ్యాతముగ మగుడఁ బడయఁడె, ఖ్యాతిగ నీచేత [13]భట్టబాణుఁడు రుద్రా.

గొ(ఱ)యలపాల్మిడిఁ దనను, నెఱయఁగఁ బిదుకు నెడఁ [ద]ండ్రి నిష్ఠురుఁ డైనన్
మ(ఱి)వానిఁ జంపి నీదయ, గొఱలఁడె గణపదవి(ఁగా)టకోటుఁడు రుద్రా.

---

1. ప్రమథేశ్వర. 2. మార్గములలునా. 3. లంద్రవియును. 4. "బ్రతికింతు" అని యుండవలయునేమో. 5. తనుకన్ను. 6. పాదాంబుజ. 7. వడిసె. 8. భవానిఁదన. 9. ననిం(ప్రా). 10. అర్థము చింత్యము. 11. గుణ. 12. నందునిమియర్చిజగ. 13. బట్టబాణుండు.

అరుదుగ శివాగ్నిఁ దనయొడ, లురతరశివభక్తి వీరహోమంబుగఁ జె
చ్చెరఁ గోసి వేల్చి నీదయ, నరి ముక్తిఁ జనఁడె వీరశంకరుఁడు శివా.౯౮
కన్నులు రెండునుఁ బుచ్చుచు, ము న్నీశ్వర సోమవార[1]మున హంగరలో(ఁ)
బన్నుగ శివనాగయ ని, న్నున్నతిఁ [2]బూజించి పరయుచుండఁడె రుద్రా.
తనకొడుకుఁ దునిమి వంటక, మొనరఁగఁ గావించి నీకు నొప్పు నివేదిం
చి[నదాన హెచ్చి]ముక్తికిఁ, బొనరఁగ(ఁ) జిఱుతొండనంబి పోవఁడె రుద్రా.
కోరి తనశిరము నీపద, నీరజములఁ బూన్చి భక్తి నీలావున జం
బూరిమహాకాళయ్య య, పారైశ్వర్యమును మగుడ(ఁ) బడయఁడె రుద్రా.
మొ(ఱ)టదవంకయ దనతల, లఱిమెల్వఁ దఱిగి నీపదాంబుజములఁ గ్ర
చ్చ(ఱ)ఁబూన్చి మగుడఁ బడయఁడె, నెఱయఁగ నిను నమ్మి భక్తి నీచేత శివా.
శిరము దెగఁగోసి నీపద, సరసిజములఁ బూన్చి నీప్రసాదంబున శం
కర మూన్నాళ్లకుఁ గరుణా, కర గోవిందుం[డు] [3]వడసెఁ గటకమున శివా.
వరగొండచక్రవర్తికిఁ, [4]గరుణింప జగత్త్రయప్రకాశితభక్తి
స్థిరుఁ డనఁ బడసె[ను]క్షితి నీ, పురమునకుం బొందితోన పోవఁగ రుద్రా.
తవిలి తనయూ[5]యూబా, లవృద్ధమును మున్ను సొనిపి లాలితముగ నీ
శివలింగముతోఁ గూడఁడె, శివ నీదయ నొడయపిల్ల శీఘ్రమున శివా.౧౦౫
ఒక్కఁడె దైవము శివుఁ డని, నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు చీరన్
స్రుక్కక శ్రీపతిపండితుఁ, డక్కజముగ విజయవాడ నలబమ్మి శివా. ౧౦౬
కడుఁ[6]జోద్యము భక్తులకును, గడుఁ గూర్చుట నీదుభక్తిగౌరవమునకుం
గడుమెచ్చి యొడయనంబికి, నెడవోయితిగాదె లంజయింటికి రుద్రా. ౧౦౭
త్ర్యంబకుఁడ దైవ మని చి, త్తంబునఁ గడు నమ్మి నిన్నుఁ దడయక భక్తిన్
నంబియుఁ గిన్నెరబ్రహ్మయ, యుం బిలిచినఁ గరుణ వారి కోయనవె శివా.
అమితదృఢభక్తి నీదయ(ఁ), గొమరుగఁ బరిజనులతోడఁ[7]గూడ సె శివలో
కమునకు దేహముతోడన, రమణీయము గాఁగ మలయరా జరిగె శివా.[8]
హరలీలాస్తవరచనా, స్థిరనిరుపమభక్తిఁ దనదు దేహముతోడన్
మరుచిరవిమానమున నీ, పురమున కుద్భటుఁడు [9]ప్రీతిఁ బోవఁడె రుద్రా.

---

1. మును. 2. బూజించుచున్న) వొప్పంగ. 3. వరసెం. 4. గరుణించి. 5. యూబాల వృద్ధులును, 6. చోద్యముగ. 7. గూడంజె. 8. ఈ పద్యము తరువాత ''తన కొడుకుఁ

ఒప్పఁబఱపఁ గుమ్మరగుండయ్య, వడి(ఁ) గడవలుచేసి చ(ఱ)చువాద్యములకు న
క్కడఁ బ్రీతి [1]నాడి తప్పుడు, బెడ(ఁ) గడరఁగ నతనిభక్తి పెంపునకు శివా. ౫౧౧
[2]నరు లెల్లం జూడ నిజో, దరము ప్రవేశింపఁ గాదె తనకట్టిన[3]యం
బర మొకమూరెఁడు దోఁపఁగ, సరియమరా జరిగె [4]ముక్తుఁడై నీకరుణన్.
భయముసెడి నిన్ను నమ్మిన, జయమునఁ దరియఁబడి నడచుసాహసమున నీ
దయ నిండిపా(ఱు)నది దా, రయముడిగెను ముసిఁడిచౌండరాయనికి శివా.
తేనుఁ గని మ్రొక్కి నఃదీర్ఘా", యని పలికినపిదపఁ జచ్చె నాఁటది[5]తగునే
యనఁ బ్రాణముపడసెను వా, రనిదయతో ముసిఁడిచౌ[ం]డరాయఁడురుద్రా.
తనలంజయునుం జిక్కయు(ఁ), దన[6]లంజియబంధుజనులు దానును జనఁడే,
జనులెల్ల(ఁ)జూడ మలహణు, నిను సంస్తుతిచేసి దేవ నీపురమునకున్. [౫౧౦
వెలయఁగ[7]నాఁబోతులుఁదప, సులుమృతులై [8]యెదురురాఁగ(ఁ)జూచుచు(ఁ)బ్రా
బులునడయఁడె నీదయ వా, రలకప్పుడె ముసిఁడిచౌ[ం]డరాయఁడురుద్రా.
పెనిమిటి శివభక్తుఁడు గా(ఁ), డని యొల్లక రోసి నిన్ను నడిగిన రాత్రిన్
జనఁ బడసెఁగాదె శంకర, గొనకొనఁ [9]బుంస్త్వమ్ము నాఁడుఁగూఁతురు నీచేన్.
కెంబాగి బోగిదేవని, వెంబడిఁ జని వచ్చి వీడువీరంబుల లిం
గంబులు వడి [10]విప్రులు లీ, లం బొగడఁగ నిట్టినత్సలత్వము గలదే. ౫౧౩
విన్నపముసలిపియంబలి, మున్ననినివేద్యంబు సూపి మ్రొక్కుచు నీకున్
సన్నుతభక్తిని మాదర, చెన్నయ నీకరుణ [11]ముక్తి చేకొనఁడె శివా. ౫౧౪
కూడి జగమ్మెల్ల నోపక, [12]యోడినశివభక్తిమహిమ యుత్కృష్టముగా
[13]నేసర బంకయ చూడఁగ, దేవర దాసయకుఁ దలువు [14]దెఱవవె రుద్రా.
శంకర నీకింకరుఁ డ, భ్రంకషముగ నేత్రవహ్ని(ఁ) బరదైవములన్
బొంక [15]మడఁగింపఁడే భువి, శంకరదాసయ్య నీప్రసాదమున శివా. ౫౧౫
[16]కడవఁగ నేరక మ్రొక్కిన, నడు [17]మప్పుడు వ్రస్సిపడ జినప్రతిమ మహిన్
బడియందు వైజకవ్వకుఁ, బొడసూపవె లింగమూర్తి(ఁ) [18]బురహారదయతోన్.
కడిచేసి వెట్టఁగాఁ గొని, సడిసనఁ గటకమున నురియచముఁడయగారిన్
గడు(ఁ) గరుణించి [19]జగమ్ములు, గెడఁగూడి నుతింప నారగింపవె రుద్రా.

---


1. నాతిదప్పుడు. 2. నరుదల్లంజూచరము. 3. యచుంబ్బర. 4. ముక్తుండే. 5. గుణై యనంయనం బ్రాణముదడసె. 6. లంజయు. 7, నాబొంతులు. 8 యెదురాంగ, 9. బుస్త్వత్వ మాండుం. 10. విపులిలం. 11. భక్తి. 12. యాడిన. 13. నేసరబకయం. 14. దెలవెర. 15. మడిగింప్పం. 16. కడవంగన నేరక. 17. మప్పుడుస్సిపడజన. 18. బురహారు. 19. [illegible]

తా ముందరఁ [1]జవి నూచిన, యామాంసము నీకుఁ బెట్టి యతిశయభక్తిన్
వ్యామోహంబున నీనయ, గా ముక్తికిఁ జనఁడె [2]యె(ఱు)కగన్నప్పఁ డజా.
[3]భావనయభక్తి నీకును, భూవినుతుఁడు మేలుకబ్బములు సెప్పి మహా
దేవ తన[4]వృష్టి శివలో, కావాప్తిం బడిసెఁగాదె యంబన నీచేన్. ౪౨౯
ఇమ్ముల [5]విపినమ్ముల ని, త్యమ్మును శివలోకమునకుఁ దడయక చనవే
నమ్మిన నీభక్తుం డగు, బొమ్మయ [6]చంపినమృగములు-చోద్యముగ శివా.
స్థిరభక్తియుక్తిఁ దృణమున, నరుదుగఁ[దా]నిలిచి భక్తుఁ డనుదయఁ గంచిం
గరికాలచోడ[7]నృపతికిఁ, గురియింపవె పసిఁడివాన గోరినభంగిన్. ౪౨౭
అవిరతదృఢభక్తిం గే, శవరాజు శిరంబున[ందు] సన్నిహితుఁడ వై
భువి లింగమూర్తి సేకొని, యవతారము చేయవే మహామహిమ శివా. ౪౨౮
పూని వడి నేడురినాళుల, వీనుఁగునకు వీరభక్తిఁ [9]బ్రీతాత్మఁడవై
ప్రాణం బొసఁగితిగాదె ద, యానిరతిం గదిరి రేమగారృ్యనకు శివా. ౪౨౯
నీపురమునకు[న్]శివ నీ, భూపా[వ]సరమున ఘంటతోడనె భక్తి
వ్యాపారంబున నోహిళుఁ, [10]డాపోయె ననంగఁ బోవఁడయ్యెనె రుద్రా.
అసమేక్షణ శివభక్తుం, డసమశ్రేష్ఠుఁ డని పలికి యన్యులతోడన్
బొనపోరై బండారువు, బసవఁడు విసమెత్తి త్రావి బ్రతుకఁడె రుద్రా.
వసుధ నుమేశుఁడె దైవము, ప్రసాదము పవిత్ర మీశుభక్తులె కులజుల్
పొసపో రని బండారువు, బసవన విస మెత్తి త్రావి బ్రదుకఁడె రుద్రా. ౪౩౨
కుసుమశరారీ శివలిం, గసమేతులు దక్కఁ బొందఁ గాదని నిర్వా
ల్యసుఖం బని బండారువు, బసవన విసమెత్తి త్రావి బ్రతుకఁడె రుద్రా. ౪౩౩
అలపూరివీరభక్తికి, నలి నెంతయు మెచ్చి పాండ్యనాయకు[కడకి]
మ్ముల నీవ వచ్చి పీఠము, వెలయఁగఁ జేకొంటి కాదె విష్ణువరేణ్యా. ౪౩౪
స్థిరభక్తి నీకుఁ బాడుచు(ఁ), బురహర తనచేతితాళములతోడనె చ
చ్చెర మీ(ఁ)దికి నెగసి భవ, త్పురమునకు[ను]శంకరుండు పోవఁడె రుద్రా.
కొడుకని చేకొని నిన్నును, మడఁది[యతి]ప్రీతి బెజ్జమహాదేవి మహిన్
గడకొనియాడినభక్తికి, నొడఁబడి యాయమకు [11]ముక్తియొసఁగవె రుద్రా.

---

1. జని. 2. యెరుకఁగన్నప్ప. 3. భావనియనిభక్తి. 4. ద్రిష్టి. 5. విపినముల. 6. చప్పిన. 7. నృపతిం. 8. నాళ్ల. 9. ప్రీతాత్మండై. 10. డాపోయె. 11. భక్తి.

తన[1]గుఱ్ఱము సతులును బరి, జనులును దనతోడ రాఁగ శాశ్వతభక్తిఁ
జనియెభవత్పురమునకు[ను], [2]గొనకొనఁగఁ గొమారపాలఘూర్జరుఁడు శివా.
గుడివడుగు దాఁచి కుంచియ, పొడసూపక తలుపు వెట్టిపోయిన నీవ
ప్పుడె తలుపు దె(ఱ)చి భక్తికిఁ, బొడసూపవె కిన్నెరునకుఁ బురసంహారా.
కడుఁగడురౌద్రంబున జ[త], పడుమదకరి(ఁ)జంపి యపుడ [3]పడయఁడె భువి న
క్కడఁగియు బిజ్జలుఁ డడుగుడు, మడివలుమాచయ్య భక్తి [4]మహిలోఁ గలదే.
చోడని[5]యేనుఁగుఁ జంపుచు(ఁ), చోడనిశివభక్తిమహిమ చొప్పడ నీచే
రూఢిగఁ గ్రమ్మ(ఱ)ఁబడయఁడె, [6]యోడకయిఱుదత్తుఁడనఁగ నొకభక్తుఁడజా.
రాపీధి యేచి యెక్కిన, మావంతునిఁ జంపి వచ్చు[7]మదకరి దనపై
[రా]వె(ఱ)చిమగుడఁ బా(ఱ)దె, బావురి[8]బ్రహ్మయకు నీప్రభావమున శివా.
భూతలమున నిది యంతయు, [9]నూతన మని పొగడ నేడునూ(త్రే)ండ్లు మనం
డే తనరుభక్తిఁ ద్రిపురా, రాతీ సకలేశు మాదిరాజయ్య శివా. ౮౮౨
[10]ఎడపక పూజాంతమునఁ, [11]చిడిముడిపడి ఘుర్ఘురములు సెలఁగఁగ నీ వె
ప్పుడు మెచ్చి భక్తి కాడుదు, వడిఁ జేసురచక్రవర్తి వాయింప శివా. ౮౮౩
నమ్మినభక్తుఁడుఁ గన్నడ, [12]బమ్మయసద్భక్తిమహిమ వరికింపఁగ లో
కమ్ములఁ జోద్యముగాదె య, ధర్మంబును ధర్మమయ్యెఁ దత్త్వాతీతా.
పసువడి మ(ఱి)యు ననేకులు, ధర బాణమయూరకాళిదాసాదిమహా
పురుషులు [13]దృష్టప్రత్యయు, వరములు నినుఁగొలిచి కనిరి వరభక్తి శివా.
వలయునన్ని దేవ[14]కొండ(ఱ), నెలకొని పేర్కొంటిఁ గాక నీచేత వర [కుఁ.
మ్ములు వెలయఁగఁ బడసినభ, క్తులకొలఁదెఱుఁగుదునసంగఁ గొలఁదియె నా


భక్తిమహిమ.

[15]మహిలోఁ గేవలభక్తివి, రహితములై చేయఁబడికరంబును దుఃఖా
[16]వహమై దక్షుఁడు సేసిన, విహితక్రియ [17]లెట్టు లట్లవిఫలంబు లగుఁ.
నీపదభక్తుఁడు సేసిన, [పాపంబు]లంబుణ్యమగు[18]నభక్తులుసేయఁ
[19]బాపమగుఁ బుణ్య మైన ను, మాపతి [20]నీతలఁపె వేదమార్గం బయ్యెఁ.
మొల్లల నైచినలక్ష్మీ, వల్లభ[సుతుఁ] [21]గాల్పవే యవారితవృత్తిఁ
[22]మొల్లమిగ బాల నైచిన, యల్లగణాధిపున కీవె యపవర్గ మజా. ౮౮౯

1. గుఱ్ఱము. 2. గొరకొనఁగ. 3. పడయండె. 4. మహిమంగలదే. 5. యేనుగం. 6. వోడక. 7. మదకరింవనపై. 8. బ్రహ్మయ్యకుని. 9. నూంతన. 10. యడప. 11. చిమ డిగ. 12. బ్రంహ్మయ. 13. దంష్ట్ర. 14. కొండరు. 15. కావునం. 16. వహమయ్యె. 17. లెట్లట్లవిభవంబులగుఁ. 18. ను. 19. బాపమగుపుణ్య. 20. నీవలపె. 21. గొల్పవె. 22. మొల్లమురిఱల.

కావున సకలక్రియలును, కేవలభక్తిప్రయుక్తికిని సరిగావిఁక
 కేవలభక్తియ మేలని, గోవిందవరేణ్య [1]వరదుఁ గొలువవె శంభున్. ౨౫౦
వనజాసనవనజోదర, సనకాదుల కెఱుఁగరానిశాశ్వతమహిమన్
 దనరినభక్తికి శంభుఁడు, నొనరఁగ(ఁ) గడు మెచ్చి భక్తునొద్దన యుండున్.
ఈనిచ్చలుఁ గొనియాడెడు, నానావిధము లగునిత్యనైమిత్తికక
 ర్మానుష్ఠానము లొల్లఁడు, దా నెప్పుడుఁ గూర్చు శివుఁడు దనభక్తునకున్.
ఫలములు గుఱుతిడి శివపూ, జలు చెప్పెడిచదువు లెల్ల శాశ్వతపదవిన్
 వెలసిన కేవలభక్తి, [2]స్థలముల వర్ణించి చదువఁ [3]దద్దయుఁ దగునే. ౨౫౧
శ్రీలింగదేవుభక్తుల, కాలత్మీశాబ్జసంభవాదులపదవుల్
 తూలాయమానములు స, ల్లీల శివానందసుఖవిలీనుల యగుటన్. ౨౫౨
కేవలము శివుఁడుఁ దనకుం, [4]గావలె నని గోరునట్టిఘనుఁ డెవ్వండే
 గేవల మాతఁడ తనకుం, [4]గావలె నని కోరు నట్టికాంక్షను శివుఁడున్. ౨౫౩
కుది విధినిషేధము[లు]గల, చదువులకును స్వామిభృత్యసంబంధమునం
 బొదలిన కేవలభక్తికి, నొదసినకూటంబు గలదె యూహింపంగన్. ౨౫౪
ఫలియించు విధినిషేధం, బులవలనను బుణ్యపాపములుఁ దత్కర్మం
 బుల నగు నర్త్యా[5]లోకం, బులు భోగాంతమున మఱియుఁ [6]బుట్టుక కలుగున్.
కావున[ను] విధినిషేధవి, భావనుఁడై యుభయకర్మఫలవిరహితుఁడై
 కేవలనిష్ఠ[ం] గొలుచుట, భావింపఁగ శుద్ధభక్తిపథము ధరిత్రిన్? ౨౫౫
పరమేశ్వరుఁ డగుశంభుఁడ, శరణం బని భక్తి [7]నమ్మి శంకరుఁ గొలువన్
 దొరకొను భృత్యాచారము, సరియే పెఱమంత్రతంత్రజాలము లెల్లన్.
[8]విధి వే(ఱ)కలదె భక్తియ, [8]విధి విధిసహితముగ భక్తి[9]విరహితుఁడై తా
 [8]విధియించియశ్వమేధము, [8]విధిపుత్త్రుఁడు దక్షుఁడైనవిధి[10]యెఱుఁగరొకో.
[11]పృథువిధినిషేధలోక, [12]ప్రథితోభయకర్మరాశిఁ బ్రాపించెన్ నీ
 [13]«పథవర్తిని తేషాయమ, యథాతథా»యనుటఁ జేసి యంబారమణా.
[14]శివునకుఁ దనువును మనువును, శివభక్తులకును ధనంబుఁ జిత్తప్రీతిన్
 భువి నిచ్చి యెల్లవారికి, శివుఁడను నేననక యునికి శివభక్తి యగున్. ౨౫౬

1. వరుదు. 2. స్థళముల. 3. గద్దయు. 4. గావలనని. 5. నర్త్యాలోకంబుల. 6. బుట్టుగ. 7. నమి. 8. విది. 9. విరహామందితా. 10. యఱుంగరణా. 11. పృదు. 12. ప్రది. 13. పద. 14. దీనికిముందు «శివుగురులకుననుమనువులఁనకుందనువునుమనవును» అను నసంపూర్ణానర్థకవాక్యమొండు గలదు.

వెలుపలఁ గడిగిన లోపల(ఁ), గలచిత్తమలంబు వోవఁగానేర్చునె నీ
చ్చలుభావశుద్ధిఁ గడని, ర్మలమతి శివుఁగొలువవలయు మానుగ భక్తిన్.
కత్తిఁ గోని కోసి దేహము, జొత్తిల్లఁగఁ గడిగినను విశుద్ధం బగునే
రిత్తలు దక్కి నశుద్ధుల్, చిత్తంబున శుద్ధి వలయు శివుఁ బూజింపన్. ౨౬౪
ఒడలఁ గలయవయవంబులు, [1]గడిగిన మఱివానిలోనఁ గడునిండిన చేఁ
దుడుగునె దేహము వెలుపల(ఁ), గడిగిన నదిచిత్తశుద్ధికారణ మగునే. ౨౬౫
అంతర్గతచిత్తంబ, త్యంతము దుష్ట మగునేని యది [2]మఱి ఘట[3]దృ
ష్టాంతగతి శుద్ధి యగునె ని, రంతరబహువుణ్యతీర్థయాత్రాదులచేన్. ౨౬౬
సకలజగత్పతి యగుశివు, నికి భక్తులు [4]పేరు నాఁగ నెగడిన పుణ్యా
ధికులం దొండొకదుర్గుణ, శకలంబులు వెదకుపాపజాతులు గలరే. ౨౬౭
ఆతఁడు స్వరూపసుందరుఁ, డాతఁడె సౌభాగ్యవంతుఁ డాతఁడు గుణవి
ఖ్యాతయశోనిధి నీకును, హా తాత్పర్యమున భక్తుఁ డగువాఁడు శివా. ౨౬౮
ఆతఁడ జగ[త్ప]వితృుం, డాతఁడ [5]సంపత్సమృద్ధుఁ డాతఁడ యారో
గ్యాతిశయాఢ్యుఁడు నీకు మ, హాతాత్పర్యమున భక్తుఁ డగువాఁడు శివా.
శివ[6]సంస్కారవిహీనుం, డవుమానవుఁ డంత్యజునకు నంత్యజుఁ డరయన్
శివసంస్కారనియుక్తుం, డవుమానవుఁ డగ్రజునకు నగ్రజుఁ డరయన్. ౨౭౦
మాలలఁ గులజులఁ జేయును, బోలఁగ శివభక్తులైన భువి నెఱుఁగరె మా
నీలగ్రీవుఁడు గులజుల, మాలలఁగాఁ జేయు భక్తి మది లేకున్నన్. ౨౭౧
చెన్నయ మాలఁడు గాఁడే, మున్ను మహాదేవుఁ గొలిచి ముక్తుం డయ్యెన్
జన్మమున శివుని దతుఁడు, మన్నింపమిఁ జేసి [7]పచ్చిమాలం డయ్యెన్. ౨౭౨
వేదేమి దొల్లి ముక్తి(ఁ), బోయిరె విద్యలు[ను]సంశయములు గలవారల్
బోయయు [8]సాలీఁడును మా, కాయజహరుఁ గొలిచిముక్తిఁ గాంచిరె గాదే.
వారనియమనియమములకు, ఘోరవ్రతములకు శివుఁడు గూర్పఁడు శివనిం
దారతి విని తను విడిచిన, [9]గారీసతిభక్తియుక్తిఁ గనికూర్చుక్రియన్. ౨౭౪
జపములకుం దపములకును, నుపవాసంబులకుఁ గూర్పఁ [10]దుగ్రుఁడు నిందా
కుపితమతిఁ దన్ను విడిచిన, యుపమన్యునిభక్తియుక్తి కొడఁబడువగిదిన్. ౨౭౫
కన్ను వడిఁ బుచ్చి పూన్చిన, వెన్నునిభక్తికి వరంబు వెదచల్లుక్రియన్
గన్నులు ద్రె(ఱ)వకముందర, మిన్నక కూర్చున్న శివుఁడు మెచ్చునె వారిన్..

---

1. వెలుపలగడిగిన. 2. మఱి. 3. దృష్టాంతర. 4. పేరుపేరునాంగ. 5. సముద్ధురా. 6. సంసార. 7. పచ్చ. 8. సాలీఁడును. 9. గౌరిపతి. 10. దుగ్రూరుండునిందా.

తనతండ్రిఁ దునిమి భక్తిం, దనరినచండీశ్వరునకుఁ దనయెంగిలి యి
చ్చినక్రియ శివుఁ[1]డిచ్చెనె పెఱ, జనులకుఁ గేవల[2]వదాన్యజనులకునందుల్.
మన్నించుఁ బ్రీతి మాదర, [3]చెన్నయభక్తియు [4]మనమునఁ జేకొనెఁ[5]గాదే
మిన్నక యంటనిముట్టని, చెన్న(ఁ)టివ్రతములకు నేల శివుఁ డెడఁగూర్చున్.
[6]ప్రీతిమెయి వీరచోడన, భాతిగఁ గడియెత్త వె(ఱ)ది పనుచుఁడును రజ
పూనతకి యని తొలఁగెనె కృప, కేతనుఁ డాపులగ మారగించెడిచోటన్.
ఉన్నతభక్తి శిరంబులు, పన్నుగ శివుఁ బూన్చి కరుణ వడసినభంగిన్
ము న్నేవిధులం గొలిచియుఁ, జన్నదశానునుఁడు వడయఁజాలెనె చెపుమా.
తొల్లి శివుఁ గడవఁబలికిన, కల్లరిఁ దనతండ్రిఁ దునిమి కడుభక్తిమెయిన్
దెల్లమిగ ముక్తిఁ డయ్యెను, గొల్లఁడు గాఁడయ్య కాటకోటఁడు రుద్రా.
మును సవిసూచిసకన్న, ప్పనియెంగిలి యారగించి భక్తిప్రధానం
బని కరుణించెను శంకరుఁ, డని విందుము విధులలోన నది యేవిధియో.
మ(ఱి)శివుఁడు భక్తిఁ గొడుకుం, ద(ఱి)గినచిఱుతొండనంబి దనవాఁడనుఁ[7]గా
కె(ఱు)ఁగక యేటికిఁ గారులు, మొఱిగెదునీమంత్రతంత్రములు సేకొనునె.
కడుభక్తి నంబి పిలిచిన, నొడఁబడి యోయునినభంగి నొండొకవిధులన్
నొదువులు సెప్పిన [8]వ్రేళులు, మిడిచిన శివుఁ డట్టివారి మెచ్చునె చెపుఁడా.
ఆగమచర్యల కంత, ర్యాగబహిర్యాగవిధుల కభ్యాసముహా
[9]యోగమ్ములకుం బోయెనె, భోగన్నకు శివుఁడు వలచిపోయినభంగిన్.
అధ్యాత్మజులకుఁ బె(ఱ)మూ, ర్తిధ్యానంబులకు నితరదేవార్చనకున్
విధ్యుక్తక్రియలకు సా, న్నిధ్యమగునె శివుఁడు [10]బాణునికిఁ గాక భువిన్.
నిష్ఠురభక్తి హలాయుధు, నిష్ఠకు వలచినవిధమున నీదగుకర్మా
నుష్ఠానములకు బిలబిలి, నిష్ఠలకును శివుఁడు వలచునె తిలపోయన్. ౮౬౭
[11]మరి విను మొరులవిధులకుం, గురియించెనె మెచ్చి లోకగురుఁ డీశుఁడు మా
కరికాలచోడనరపతి, గురుభక్తికిఁ బసిఁడివాన గురియించుక్రియన్. ౮౬౮
[12]స్నానములకు దానములకు, మౌనములకు హోమములకు మదిఁ జేకొనెఁడీ
శానుఁడు నమ్మినభక్తికి, మానక*. . . . . . . . ౮౬౯

---

1. డిచ్చిన. 2. పదాన. 3. చెన్నయ్య. 4. మనమునను. 5. గారే. 6. ప్రీతిమై.
7. గాకరుంగక. 8. వేళ్లు. 9. యోగముల. 10. మాణునకు. 11. మరువినుమారు. 12. స్థానములకు.
* శ్రీగురవేనమః శ్రీగురవేనమస్తే గురుమూర్తిప్రథితగుణాయ । శ్రీశంభవే నమః శ్రీశంభవే నమస్తే శంభుసంచారచేతనాయ । శ్రీశ్రీజాయనమః—అని మూలమందుఁ జివరనున్నది. చివర పద్యము పూర్తిగ లేదు.

# లఘు టీక.

(ఇందలి యంకెలు శివతత్త్వసారమందలి కందపద్యముల సంఖ్యలను దెలుపును.)

౫. నీమూర్త్యష్టకముల - శివుని యష్టమూర్తులను.

౧౪. షట్త్రింశత్పర్వోపరిగత - ముప్పదియాఱుమెట్లకుఁ బైనున్న. శైవసంప్రదాయమునందు, తత్త్వములు ౩౬. ఇవి యొకదానిపైనొకటి యుండును గనుక పర్వము (మెట్టు) లనఁబడెను. చివరది (నిర్వాణసోమ) రూపము. ౩౬ తత్త్వములు:—పృథివి, ప్రకృతి, బుద్ధి, అహంకారము, మనస్సు, శ్రోత్రము, త్వక్కు, చక్షువు, జిహ్వ, ఘ్రాణము, వాక్కు, పాణి, పాదము, పాయువు, గుహ్యము, శబ్దము, స్పర్శము, రసము, గంధము, ఆకాశము, వాయువు, వహ్ని, జలము, మాయ, కాలము, నియతి, కల, విద్య, రాగము, పురుష, సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్య, రూపము.

౧౫. దీనియర్థము చింత్యము. ఈతీరున దీనియర్థము కల్పింపవచ్చును. బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివు లనునైదుగురిని సాధారణముగఁ బంచకర్త లనివాదుదురు. (చూడు సంఖ్యార్థనామప్రకాశిక). మొదటి యిద్దఱైన బ్రహ్మ విష్ణువులకంటెఁ దరువాతివారైన రుద్ర మహేశ్వర సదాశివరూపములు మూఁడును అధికమైనవి. ఈముగ్గురే నియమకారులు, ఆదిజగత్కర్తలు, ఆఢ్యులు, అతిమహిమలు. మూఁడని అమహత్తుగాఁ జెప్పినప్పుడు తత్త్వము లనియు, ముగ్గురని మహత్తుగఁ జెప్పినప్పుడు దైవములనియు నన్వయించుకొనవలయును. ఇంతియకాని ముగ్గురనఁగ బ్రహ్మ విష్ణు మహేశ్వరు లనఁబడు త్రిమూర్తు లని యర్థము చేసికొనుటకు వీలులేదు. ఏలయన బ్రహ్మవిష్ణువులు కర్తలు కారని ౬౫, ౭౦ పద్యములలో గ్రంథకర్తయే చెప్పియున్నాఁడు.

౨౩. i. అతద్గుణసంవిజ్ఞానబహువ్రీహిమాన్ప - మాన్పఁబడునది పాశము, గనుక ఈసమాసశబ్దము దానికి విశేషణముగ నుండవలయును. బద్ధపశు అనునది యిట్టి సమాస మని నాతాత్పర్యము. బద్ధాః పశవః ఏనసః అని విగ్రహము. ఇది పాశమునకు విశేషణము. లేదా ఇట్టివియే మఱికొన్ని విశేషణముల నూహించుకొనవచ్చును.

అజ్ఞానితషష్ఠీతత్పురుషసమాసము - పశూనాంపతిః పశుపతిః (షష్ఠీతత్పురుషము). పశుపతేరిదం పాశుపతం (పశుపతి + అణ్). పాశుపతవ్రతముచేత బద్ధపశుత్వవిశిష్టమైన ఐహికపాశము తెగునని భావము.

ii. సోమనాథభాష్యము (౧౭౭ ప్రకరణము) నందుఁ గొందఱు "పశుపతి" శబ్దమునే బహువ్రీహిసమాసముగఁ జెప్పెద రది తప్పు; షష్ఠీతత్పురుషసమాసార్థమే నిజము, అని చెప్పఁబడి యున్నది. కావున, పశవః, పతయః, యస్య, అనఁగా పశువులనఁబడు నితరదేవతలే శివునికిఁ బతులు అని వైష్ణవాదులు విపరీతార్థము చేసియుందురు. దానిని షష్ఠీతత్పురుషమే మాన్పును. అని యీపద్యమున కొకయర్థము చెప్పవచ్చును.

౨౬. బ్రహ్మోక్త - వేదములలోఁ జెప్పఁబడిన.

౩౨. ప్రమితి - యథార్థజ్ఞానము.

౩౫. శబ్దంబున - ఉపనిషద్వాక్యములవలన.

౪౩. మఱివెండి - మఱిమఱి.

౪౬. పానలు - సందేహము.

౫౪. గతశిఖాగాయత్రీయజ్ఞోపవీతనాస్తికులు - జుట్టును, గాయత్రీమంత్రమును, జందెమును వదలిననాస్తికులైనవారని భావము. ఇది యద్వైతసన్న్యాసులను వెక్కిరించుట. లింగధారులలో సన్న్యాసులు లేరు.

౬౨. ఐశ్వర్యాద్వైతము - ఈశ్వరత్వమునకు సంబంధించిన అద్వైతము. తనకుసాటివాఁడు లేనందునఁ గలిగిన యనన్యభావము. అందఱకుఁ దాను ఈశ్వరుఁ డగుటవలనను, తనకు సమానుఁడు కాని యధికుఁడు గాని లేనందునను, ఒక్కఁడు అని చెప్పఁబడెనేకాని జీవుఁడు ఈశ్వరుఁడు ఒక్కఁడను నర్థమందు కా దని భావము.

౬౬. మాయావాదులముందఱ - మా (శైవులైన) ఆ (ప్రఖ్యాతులైన) వాదులయెదుట.

౮౪. తత్త్వాధిపతీ - దీనిని 'తత్త్వాధిపతి' యని దిద్దవలయును.

౯౪. పతి - యజమానుఁడు; సదృశ - సమానుఁడు; అధిక - ఎక్కువైనవాఁడు.

౯౬. నివృత్త్యాదికళాపంచకము - నివృత్తి, ప్రతిష్ఠ, విద్య, శాంతి, శాంత్యతీతము అనునవి శైవులకళాపంచకము. (సంఖ్యార్థనామప్రకాశిక.)

౧౦౫. వరుసన యనలేదు - వరుస తప్పకుండ నొకరితరువాత మఱియొకరు ముక్తికిఁ బోవలయు నన్ననియమము లేదు.

౧౧౪. 'మద్భక్తశ్చ శ్వపచో' యని మూలపాఠ ముండవచ్చును. పాలకుఱికి సోమనాథుని చతుర్వేదసారమునందు 'శ్వపచోపి మమప్రియో' (శివపురాణము), 'శ్వపచోలింగపూజకో' (స్కాందము), 'శ్వపచోపి మునిశ్రేష్ఠో యస్తు లింగార్చనే' అనిపురాణవచనము లుదాహరింపఁబడినవి. (౮౩-వ పద్యము).

౧౧౯. భూతిశాసనధరుఁడై - 'భూతశాసనధరుఁడై' యని యుండవలయును.

౧౨౧. అవిచారంబున - వెనుక ముందు చూడక, త్వరగ.

౧౩౩. వలచిన - సువాసనకొట్టిన.

౧౩౭. శివభక్తులనావారే - దీనిని 'శివభక్తులునావారే' అనిదిద్దవలెను.

౧౩౯. వరవుడు - దాసి.

౧౪౪. [శిష్యుఁడు] ఆదిన్ (మొదట) [తన] గురుఁడు [తనకు] కఱపినవెరవున (విధముగ) చని (నడచుకొని, ఆచరించి), మీఁద (తరువాత) [ఆశిష్యునకు] భక్తి (శివభక్తి- ఎక్కుడుభక్తి) వేదించిన (పట్టుపడఁగా) [నతఁడు] తము (గురువగుతనను) గడచిచేసినన్ (భక్తియే ప్రధానముగనెంచి గురువునాజ్ఞప్రకారము చేయక యన్యవిధముగ గొప్పభక్తుఁడై తనభక్తిని గనఁబఱచినయెడల) అగ్గురుఁడు [ఆశిష్యునిమీఁదఁ గోపింపక తనశిష్యుఁ డంతవాఁ డాయెనని సంతోషించి] పరవశుండై భక్తుండన్నున్ మఱవవలయును.

౧౫౦. అనుదేహ - ప్రతిదేహ.

౧౬౩. వక్కుండు - కృశింపఁడు, తగ్గఁడు.

౧౭౧. 'నమేభక్తాః ప్రణశ్యంతి' యనఁగ - దీనినిట్లు దిద్దవలెను. "'నమేభక్తః ప్రణశ్యతి' యనఁగ."

"ఈ రెండులిపులును సంధి నందంపూడిశాసనమువలన స్పష్టపడుచున్నది." కావున నందంపూడిశాసనమునకు బైన ననఁగా రాజరాజుపరిపాలనములో ౩౨ యేండ్లు గడచునపటికైన పూర్వలిపి కలదనుకొనవచ్చునని తేలుచున్నది. ఈవిధముగా రాజరాజు వ్రాయించిననందంపూడిశాసనములో యుద్ధమల్లశాసనము నందలిపూర్వలిపి కాన్పించుచుండినను శ్రీరామయ్యపంతులవా రిటీవల నీ పూర్వలిపి రాజరాజుకాలమునఁ గలదని యొప్పుకొనియుండలేదు. ఇటీవల నన నేల యందు లేని పరీధావిసంవత్సరములో రాజరాజుకాలమునఁగూడఁ బూర్వలిపి కల దని యొప్పుకొనిరి. పింగళనామసంవత్సరములో నాయూహ తిరిగి పోయినది. నందంపూడిశాసనములో రెండులిపు లుండుటకుఁ గలకారణము లేఖకభేదముగాని కాలభేదము కాదని యప్పుడు వ్రాసి యిప్పుడు కాలభేదమే కారణ మని వాదించుచున్నారు. అప్పుడు ౫౦ వత్సరములలో లిపి మారుట లోకమర్యాద కా దని వ్రాసిరి. ఇప్పుడు దానికివ్యతిరేకముగా వ్రాయుచును గూడఁ బూర్వము తాము వ్రాసినసిద్ధాంతమునుగూర్చి యిప్పుడు మూకీభావము వహించిరి. ఇది వింత కాదా? ఇప్పటి శ్రీరామయ్యపంతులవారి యభినవశాసనమును నీక్రింద నిచ్చుచున్నాఁడను.

"ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక ప్రథమసంపుటములోఁ బ్రకటింపఁబడిన నందంపూడిశాసనములో నీరెండుపోలిక లున్నవి. శక్తివర్మరాజుకాలమునకుఁ గలవృత్తాంతము చెప్పినపూర్వభాగములిపి వేఱు. తరువాతిభాగములిపి వేఱు. మొదటిదానిలోనియక్షరములు నాగరలిపిఁబోలి కొంచె మడ్డముగా నున్నవి. రెండవదానిలోనియక్షరము లిప్పటి తెలుఁగులిపినిబోలి కొంతవఱకు వట్రువలై యున్నవి. పూర్వభాగము శక్తివర్మకాలములోఁ జెక్కి నిలువఁజేసిన ట్లగపడుచున్నది. ఉత్తరభాగము కవిత్వము నన్నయభట్టారకుని దని శాసనమందే యున్నది. ఈభాగము రాజరాజుకాలములోఁ జెక్కియుండవలయును."

ఇది యెంతయూహాతరమణీయ మగువ్రాతయో గనుఁడు. రాజరాజు వ్రాయించిననందంపూడిశాసనములోనే కొంతభాగము శక్తివర్మనాఁడే చెక్కఁబడిన దున్నదఁట! ఇఁక లిపినిఁగూర్చి శ్రీరామయ్యపంతులవారి నొప్పింపఁగలవాఁ డెవఁడుండును? రాజరాజుకాలమునందే మనము పూర్వలిపిని జూచి యుండఁగా నది యాతనికిఁ బూర్వమె వ్రాయఁబడినదని క్రొత్తవాదమును దెచ్చిరి. రాజరాజుతరువాత మల్లపరాజుమనుమఁ డగుమల్లఁడు చెక్కించినశాసన ముండఁగా శ్రీరామయ్యపంతులవా రతిసాహసములో మల్లపరాజును రాజ

నరేంద్రునకుఁ బూర్వుఁ డగుయుద్ధమల్లునిగా మార్చి చేసి యాశాసనమును గూడఁ బూర్వపుదానిని గావించిరి. ఈవిధముగాఁ బరమునందుఁ బుట్టినవాని నెల్ల వితండవాదము చేసి పూర్వముననే పడవేయ మనవారు చూచుచున్నారు. ఏనను శ్రీరామయ్యపంతులవారు తమయుద్యమములో నెంతవఱకు నెగ్గఁగలరో కనుఁగొందము.

రాజనరేంద్రుని నందంపూడిశాసనములోని పూర్వభాగముంగూర్చి.

రాజరాజు వ్రాయించిన నందంపూడిశాసనములోని పూర్వభాగము శక్తివర్మకాలములో వ్రాయఁబడిన దనియుఁ బూర్వము శాసనముల వ్రాయువారు "ముసాయిదా"ల వ్రాసి యుంచుకొనుట యాచారమై యుండియుండు ననియు నాకారణమున నీపూర్వభాగము శక్తివర్మకాలమునఁ బుట్టినముసాయిదా యై యుండవచ్చు ననియు శ్రీరామయ్యపంతులవారు వ్రాయుచున్నారు! ఈయది యతి చోద్య మగుసాహసపువ్రాఁత. ఈ వ్రాఁతను గొంచెము సవిమర్శముగాఁ బరీక్షించి చూచుకొందము.

శ్రీరామయ్యపంతులవారు చెప్పినట్లుగా వంశావతారభాగము "ముసాయిదా"లుగా ముందుఁ జెక్కించి యుంచుకొని దానము చేయునవసరమునఁ దరువాయి పూర్తిచేయునాచార ముండినచో "ముసాయిదా" యేదో యొక ఘట్టముచివరవఱకు నుండునుగాని యేసందర్భమును లేకుండ నసంపూర్తిగా నొకపదమధ్యమున నాఁపివేయఁబడియుండునా? నందంపూడిశాసనములోని ప్రాఁతలిపి "శత్రూన్స"వఱకు నున్నది. అచటికి నేఘట్టమును బూర్తి కాలేదు. శక్తివర్మనుగూర్చి కొంత చెప్పి సందర్భము లేకుండ "శత్రూన్స" అని విడువఁబడి యున్నది. రెండవలిపిలోనిపదములుకూడఁ గొన్ని యీశక్తివర్మనుగూర్చియే ముచ్చటించుచున్నవి. చదువరులకు బాగుగా బోధపడుటకై శక్తివర్మంగూర్చి యందున్నవాక్యముల నీక్రింద నిచ్చుచున్నాను.

"అత్రాంతరే దాననరేంద్రసూను శ్రీశక్తివర్మా సురరాట్సమప్రభః । య శ్శౌర్యశక్త్యా వినిహత్య శత్రూ న్స ద్వాదశాబ్దా న్సమరక్షదుర్వీమ్." "అ" మొదలు "న్స"వఱకుఁ బూర్వలిపి. "ద్వా" మొదలు "ర్వీమ్" వఱకుఁ గ్రొత్తలిపి. దీనిలో శక్తివర్మనుగూర్చినముచ్చట యంతయును జాలభాగము పూర్వలిపి యందే యున్నది. రెండుముక్కలుమాత్రమే క్రొత్తలిపిలోనికి మిగిలినవి. "శక్తివర్మ శౌర్యశక్తిచే శత్రువులను జంపి యతఁడు" అని యుండుటచేఁ బాలించె ననుమాటయే తరువాయి యైనట్లు కాన్పించుచున్నది. ఈవిధముగా "శత్రూన్స"వఱకు ముసాయిదా లుండునా? ఇది యసంగతము కాదా?

వీరు తలంచినట్లు శక్తివర్మకాలములో నొక "ముసాయిదా" పుట్టియున్న యెడల నయ్యది శక్తివర్మశాసనములలో నేముసాయిదా యున్నదో యదియే యిందునుగూడ నుండునుగదా. పరికించిచూడ నట్టిది యెంతమాత్రమును గాన్పించుట లేదు. శ్రీరామయ్యపంతులవారే శక్తివర్మశాసనము నొకదానిని ప్రకటించియున్నారు. దాని ముసాయిదాకును నందంపూడిశాసనములోని ముసాయిదాకును జాల భేదము కలదు. బహువిషయములలో భేదము గాన్పించుచున్నది. ఈరెండుశాసనముల గమనికయును బోధపడుటకై రెండు శాసనములలోని మొదళ్లను నీక్రింద నిచ్చుచున్నాను.

| శక్తివర్మశాసనము. | నందంపూడిశాసనము. |
| --- | --- |
| "స్వస్తి శ్రీమతాం సకలభువనసం<br>స్తూయమాన మానవ్యసగోత్రాణాం<br>హారీతిపుత్రాణాం కౌశికీవరప్రసాదలబ్ధ<br>రాజ్యానాం మాతృగణపరిపాలితా<br>నాం స్వామిమహాసేన పాదానుధ్యా<br>తానాం భగవన్నారాయణప్రసాద<br>సమాసాదిత వరవరాహలాంఛనేక్షణ<br>క్షణవశీకృతారాతిమండలానా మశ్వ<br>మేధావభృథస్నాన పవిత్రీకృత వపు<br>షాం చాలుక్యానాం కులమలంకరిష్ణో<br>స్సత్యాశ్రయవల్లభేంద్రస్య భ్రాతా<br>కుబ్జవిష్ణువర్ధనోష్టాదశవర్షాణి వేంగీ<br>దేశ మపాలయత్. | శ్రీధామ్నః పురుషోత్తమస్య మహా<br>తో నారాయణస్య ప్రభో ర్నాభి<br>పంకరుహాద్బ(భూ)వ జగత స్స్రష్టా<br>స్వయంభూస్తతః జజ్ఞే మానససూను<br>రత్రి రితియ స్తస్మాన్మునే రత్రిత స్సో<br>మో వం(శ)కర స్సుధాంసు(శు)రుదిత<br>శ్రీకంఠచూడామణిః తస్మాదాసీత్సు<br>ధాసూతేర్బుధో బుధనుత స్తతః<br>జాతః పురూరవా నామ చక్రవర్తీ సవి<br>క్రమః తస్మా దాయురాయుషో నహు<br>షః నహుషాద్యయాతిచక్రవర్తీ వంశ<br>కర్త తతః ప్రాచీశః ప్రాచీశా త్సైన్య<br>యాతి(ః)సైన్యయా తే ర్హయపతిః." |

ఈరెంటిగమనికను బరికించిచూచిన ముసాయిదా వ్రాయుటలో మొదటియక్షరము మొదలుకొనియునుగూడ నీరెండిటికిని విశేషభేద మున్నదని బాలురుకూడ గ్రహింపఁగలరని తలంచెదను. నిదానించిచూచిన నీరెండుశాసనములగమనికకును బహువిషయములలోఁ జాలభేదము గాన్పించుచున్నది.

శక్తివర్మశాసనములోఁ జాళుక్యులవంశక్రమము సత్యాశ్రయునినుండియును నాతనిభ్రాత యగుకుబ్జవిష్ణువర్ధనునినుండియు మాత్రమె [illegible]ది. అనఁగాఁ జారిత్రికపురుషులనాఁటినుండిమాత్రమే [illegible].

నందంపూడిశాసనమందన్ననో చంద్రునినుండి అత్రినుండి పురూరవు నుండి యేమేమో పౌరాణికపురుషులనుండి వంశక్రమ మీఁబడియున్నది. ఈవిధముగాఁ బౌరాణికపురుషులతో వంశక్రమ మారంభించుట పూర్వము లేదు. పూర్వమార్గము సంగ్రహమార్గము. అది శక్తివర్మవఱకును నడచినది. పిమ్మట వంశ మిచ్చుక్రమము మాఱినది. ఇది విమలాదిత్యునికాలములోఁ గలిగినది. పూర్వపుపద్ధతిని మించి చంద్రాదులను బురూరవాదులను బాండవులను గూడ వీరిమూలపురుషులనుగా నిచ్చుట యిటీవలఁ గలిగినది. ఈమార్పు విమలాదిత్యునినాఁడు గలిగినదనియు విమలాదిత్యుని రణస్థిపూడిశాసనమందలి వంశక్రమముకూడ నిట్లే యున్నదనియు నాంధ్రులచరిత్రలో ని ట్లేఁబడియున్నది.

"పూర్వచాళుక్యశాసనములలో రణస్థిపూడి, కోరుమిల్లి, చెల్లూరుశాసనములలోఁ బౌరాణికవంశము వివరముగా వర్ణింపఁబడినది. ఈశాసనములలో రణస్థిపూడిశాసనము విమలాదిత్యునిచే వ్రాయించఁబడినది గావునఁ దక్కిన వానికంటెఁ బూర్వమం దుండినది. ఈశాసనమును వ్రాసినవాఁడు భీమభట్టనుబ్రాహ్మణుఁడుగావునఁ బౌరాణికవంశవృక్షమును మొదటఁ గల్పించినవాఁడితఁడే యై యుండవలయు నని కొందఱు తలంచుచున్నారు."

ఈవిషయమై బర్నెలుదొరవారుకూడ నిట్లు వ్రాసియున్నారు.

"The earlier the date of the document the more simple is the geneological part ... ... The earlist Eastern Celukya grant is also comparatively simple in this respect."

ఇందులోఁ దెల్పఁబడినట్లుగా శక్తివర్మశాసనము వంశక్రమ మిచ్చుటలోఁ జాల సంగ్రహమార్గ మవలంబించినది. పౌరాణికపురుషు లిందు లేరు. నందంపూడిశాసనము చంద్రునినుండి ప్రారంభింపఁబడి పౌరాణికపురుషులతో నింపఁబడి పెద్దయార్భాటముగా నున్నదిగాన నది (అనఁగా మొదటిభాగమే) శక్తివర్మకాలములో వ్రాయఁబడినది కాదు. శక్తివర్మశాసనములముసాయిదా సంగ్రహముగా నున్నది. శ్రీరామయ్యపంతులవారు శక్తివర్మశాసనము నింక నొకదానిని గనిపెట్టిరి. అది మొదటిదానివలెనే సంగ్రహముగానున్నది. పురాణపురుషుల వర్ణన మందును లేదు.

ఇట్లు రెండుశాసనములను బరిశీలించిచూచిన శాసనము ప్రారంభించు క్రమమునందును వంశమునువర్ణించుపద్ధతియందును రెండిట విశేషభేదము కాన్పించుటయే గాక పాలకులకాలాదులఁ దెల్పుటలోఁగూడఁ జాలభేదము

కానంబడుచున్నది. నందంపూడిశాసనములో జయసింహుని భ్రాత యగునింద్ర రాజు సప్తదివసంబులు పరిపాలించిన ట్లున్నది. శక్తివర్మశాసనములో లేదు. ఆ భేదము నీక్రిందఁ జూపుచున్నాను.

"తదాత్మజో జయసింఘువల్లభ(ః) త్రయస్త్రింశతం తదనుజేంద్రరాజసప్త దినాని। తత్సుతో విష్ణువర్ధనో నవ"—నందంపూడిశాసనము.

* "తదాత్మజో జయసింహస్త్రయస్త్రింశతం తదనుజేంద్రరాజనందనో విష్ణు వర్ధ నో నవ"—శక్తివర్మవభుబట్టుశాసనము.

శక్తివర్మశాసనములో గుణగవిజయాదిత్యుఁడు భ్రాతలతోఁగూడ రాజ్యము చేసినట్లున్నది. నందంపూడిశాసనములో నది లేదు.

ఇట్టి భేదము లనేకములు కలవు. ఇంకను నామముల నిచ్చుటలోఁగూడ భేదము కలదు.

"జయసింహస్త్రయస్త్రింశతం" అని శక్తివర్మశాసనములో నుండఁగా "జయసింఘువల్లభ(ః)త్రయస్త్రింశతం" అని నందంపూడిశాసనములో నున్నది. వల్లభ యనునది హెచ్చుగాఁ గలదు.

ఇట్టిభేదము లనేకము లుండుటచే నందంపూడిశాసనములోని మొదటి భాగము శక్తివర్మకాలములోఁ బుట్టిన "ముసాయిదా"యని చెప్పుట కెంతమాత్రమును నవకాశము కలుగుటలేదు. అది రాజనరేంద్రునికాలముననే పుట్టినది. కాఁబట్టి శ్రీరామయ్యపంతులవారి "ముసాయిదా"వాదము మృషావాద మగుచున్నది.*

నందంపూడిశాసన మంతయును రాజనరేంద్రునినాఁడే వ్రాయఁబడెను గాని కొంత శక్తివర్మకాలములో వ్రాయఁబడియుండలే దని తెలిసికొంటిమి గాన రాజరాజు పరిపాలనములో ౩౭-వ సంవత్సరమువఱకును గూడ నిరాతంకముగా యుద్ధమల్లశాసనమునందలి పూర్వలిపి కలదని చెప్పఁగొనవచ్చును. మనవారు కొందఱు శాసనమునందలి యక్షరముల పోలికలను బట్టి కాలనిర్ణయము చేయ సాహసించుచున్నారు గాన నేనును దద్విషయముం గూర్చి యించుక వ్రాసెదను.

---

* ఈశాసనములో రెండులిపు లేలయుండవలె నందు రేని దానికి సమాధానము శ్రీరామయ్య పంతులవారే నందంపూడిశాసనముంగూర్చి వ్రాయునప్పుడే చెప్పియున్నారు. అందులకు లేఖకుల భేదము కారణము. మొదటివాఁ డౌత్తరాహసాంప్రదాయాభిలాషి. రెండవవాఁడు దక్షిణదేశ ప్రకత్తునం దభిరుచికలవాఁడు.

అక్షరములపోలిక.

యుద్ధమల్లశాసనములోని జకారములోని కొమ్మునకుఁ దలకట్టు కాన్పించుట లేదు. పూర్వపువానిలోఁ దలకట్టు కలదు. శక్తివర్మశాసనమునందుఁ గూడఁ గలదు. (ఒ) పూర్వపు జ. (జ) నవీనము. క్రీ. శ. ౯౪౦ నాఁటి జకుఁ దలకట్టు బర్నెలుదొరవారును జూపిరి. క్రీ. శ. ౯౪౦ (గ్) ఇట్లుండ మల్లునిశాసనములో (గొ) ఇట్లుకూడనున్నది. ఇది నవీనము.*

కాఁబట్టి శాసనమునందలి పురుషులను బట్టికాని లిపినిబట్టికాని యుద్ధమల్లశాసన మనునది రాజనరేంద్రునకును నన్నయభట్టారకునకును ముందుఁ బుట్టిన దని నిశ్చయింపఁ బనిలేదు. నన్నయ భాషను శాసించి కవిత్వము చెప్పుటకు మొదలుపెట్టిన తరువాతనే యాదిపర్వాదికము వ్రాసినతరువాతనే యుద్ధమల్లశాసన మనంబడునది వ్రాయంబడిన దై యుండవచ్చును. అంతకుఁ బూర్వము పుట్టియుండవలసిన పనిలేదు. విశేషించి శాసనమునందలి పురుషులావంశమువారైనను గూడ నీక్రిందికారణములచే నీశాసనము నన్నయభట్టారకున కీవల వ్రాయఁబడిన దని తలంచుటలో సారస్యము కాన్పించుచున్నది. వానిని బుద్ధిమంతులు విమర్శించి చూచుకొనుటకై యీక్రింద నిచ్చుచున్నాఁడను. చదువరులు నిష్పక్షపాతబుద్ధితో విషయవిమర్శనకుఁ బూనవలెను. అప్పుడు సత్యము తేలును.

ఈశాసనమునందలి రాజులు చాళుక్యులైనను గాకున్నను నీక్రిందికారణములచే నీశాసనము నన్నయ్యకుఁ దరువాతి దగుచున్నది.

శాసనమునందలిభాష.

శాసనమునందలి లిపిమాట యటుండ నందలిభాషంగూర్చి ముందు ముచ్చటించుకొందము. యుద్ధమల్లశాసనమునం దున్నభాష తెలుఁగుగదా! శాసనపరీక్ష చేసినవారలు రాజనరేంద్రునకుఁ బూర్వము తెలుఁగుభాషయం దున్నశాసనములు లేవనియుఁ దరువాత నున్నవనియు వ్రాయుచున్నారు, కాల్డువెల్లుదొర యీవిషయములో నిట్లు లిఖించియున్నాఁడు.

"In Karnataka and Telingana every inscription of an early date and the majority even of modern inscriptions are written in Sanscrit

* రాజరాజుకాలమునఁ గూడఁ బూర్వలిపియే యున్నట్లును నన్నయ వ్రాసినది పూర్వలిపి సే యని యాంధ్రవిజ్ఞానసర్వస్వములో నున్నది. ఆగ్రంథకర్త లిట్లు వ్రాసిరి "మనకబ్బుశాసనముఁలైన నన్నయ వ్రాసినది యీలిపిలోఁడసే."

even when the characters employed are those of the ancient or Telugu (characters which have been arranged to express the peculiar sounds of Sanscrit."

ప్రాఁతకర్ణాటకలిపియందును బ్రాఁతతెలుఁగులిపియందును గలశాసనములు పూర్వపువి యన్నియును సంస్కృతమున నున్న వని దీనిభావము.

మఱియు బర్నెలుదొరవా రిట్లు వ్రాసిరి.

"Grants in Telugu do not occur before the 11th century."

౧౧-వ శతాబ్దమునకుఁ బూర్వము తెలుఁగుశాసనములు లేవని దీని భావము.

వీరిమాటయును వారిమాటయును నెందులకు? ఈవిషయమై శ్రీరామయ్యపంతులవారే యుద్ధమల్లశాసనముఁగూర్చి వ్రాయునపుడే యిట్లు ప్రకటించియుండిరి:—

పల్లవులయనంతరము చాళుక్యులు రాజ్యమునకు వచ్చిరి. వీరియేలుబడి ౭-వ శతాబ్దమం దారంభమై రమారమి యాఱునందలసంవత్సరములు గడచినది. చాళుక్యులు వైదికమార్గానువర్తులు. వీరిశాసనము లనేకములు సంస్కృతభాషలో నున్నవి. ఇటీవలఁ బుట్టినవి కొన్ని తెలుఁగులో నున్నవి. *రాజరాజు కాలమునకుఁ బూర్వము పుట్టినశాసనములలోఁ దెలుఁగులో నున్నది యీ యుద్ధమల్లునిశాసనముతప్ప మఱియొకటి యింతవఱకుఁ గనఁబడలేదు. కాని, సంస్కృతశాసనములు కొన్నిటిలో గ్రామసీమాదులు వివరించునప్పుడు తెలుఁగుమాటలు ప్రయోగింపఁబడినవి. రాజరాజుకాలమునుండియుఁ దెలుఁగు శాసనము లనేకములు పుట్టినవి."

రాజనరేంద్రునకుఁ బూర్వమునందుఁ దెలుఁగుభాషలో నున్నశాసనములు గాన్పించుట లేదనియును నిటీవలఁ గాన్పించుచున్న వనియును గదా శ్రీరామయ్యపంతులవారు వ్రాయించియున్నారు. అట్టిస్థితిలో నీశాసన మొక్కటియునుమాత్రము తద్విరుద్ధముగాఁ బుట్టినదని తలంచుట యుక్తమా? శాసనము గూఢిగాఁ దమకుఁ దెలిసియుండుటచేతనా? శాసనమునందలి పురుషులు వీరే యనియు నిందలివంశ మిదియే యనియుఁ దమకు నిశ్చయముగాఁ దెలిసియుండుటచేతనా? ఎందుల "కీయుద్ధమల్లునిశాసనము తప్ప మఱియొ

* క్రిందిగీఁట్లు నేను గీచినవి.

కటి యింతవఱకుఁ గనఁబడలే"దని శ్రీరామయ్యపంతులవారు వ్రాయవలసి వచ్చినది?

ఇందు వర్ణింపఁబడినవంశ మేమో వీరికిఁ దెలియదు.

"చళుక్యరా జైనయెడలఁ బూర్వచళుక్యరాజవంశములోనివాఁడు గావలయును" అని వీరు వ్రాసినదానినిబట్టియే వీరి కీవిషయములో నెంతనిశ్చితాభిప్రాయము కలదో తెలియవచ్చుచున్నది.

ఇందుఁ జెప్పఁబడినపురుషు లెవరో వీరికిఁ దెలియదు.

"మల్లపరా జనునది యుద్ధమల్లునకు వాడుకపే రై యుండవచ్చును" అని వ్రాసినదియును, రెండవయుద్ధమల్లుఁడే గుడి కట్టించినవాఁ డనియు, గోపురము కట్టించినది యాతనిమనుమఁ డగుమఱియొకయుద్ధమల్లుఁ డై యుండవచ్చుననియు నూహించిన నూహింపవచ్చును గాని, రెండవయుద్ధమల్లునకు యుద్ధమల్లుఁ డనుపౌత్త్రుఁ డున్నట్లు మనకుఁ దెలియదుగావున మొదటిశాసనము ప్రథముయుద్ధమల్లునికాలమునందును, రెండవది ద్వితీయయుద్ధమల్లునికాలము నందును బుట్టియుండు" ననియు వీరు వ్రాసినవ్రాఁతనైఖరియే వీరి కీవిషయములో నెంతదృఢ మగునమ్మకము కలదో తెల్పఁగలదు.

సన్న్యాసికి జుట్టుదగ్గఱనుండియు నెర వనినట్లు శ్రీరామయ్యపంతులవారన్నియు నెరవు తెచ్చిపెట్టి, యిది, రాజనరేంద్రునకుఁ బూర్వము పుట్టినశాసనమని చెప్పవచ్చునేమో యని తలంచుచుండిరి. ఇట్టిసంశయాత్ములు రాజరాజునకుఁ బూర్వము తెలుఁగుశాసనము కాన్పించుట లేదని వ్రాయుచునుగూడ నూరును బేరును లేనియీయసంపూర్ణశాసనమును దెచ్చి దీనిని రాజరాజునకుఁ బూర్వపుశాసన మనుకొననేల? బహుసందేహములతోఁ గూడినప్పుడు మనకు రాజనరేంద్రునికిఁ బూర్వము తెలుఁగుశాసన మేదియును గాన్పించుట లేదు గాన దీనినిగూడ నాతనికిఁ బరమునఁ బుట్టినదానినిగానే యెంచుకొనరాదా? దాన నేమి హాని యున్నది? రెండవయుద్ధమల్లునకు మనుమఁ డగుయుద్ధమల్లుఁడు దమకుఁ గాన్పింపకపోవుటచేతనేకదా యిందలివాఁడు మొదటియుద్ధమల్లుఁడని వీరు తలంచిరి. అట్లే రాజనరేంద్రునకుఁ బూర్వము తెలుఁగుశాసనములు కాన్పించుట లేదుగాన దీనిని బర మనందగు.

శ్రీరామయ్యపంతులవారు దీనిని రాజరాజునకుఁ బూర్వుఁ డగుయుద్ధమల్లునిశాసన మనికదా చెప్పఁదలఁచినారు. ఆయుద్ధమల్లునిశాసనము లేభాషలో నున్నవో కనుఁగొందము. యుద్ధమల్లశాసనము లొక్కటియును గాన్పిం

చుట లేదని శ్రీరామయ్యపంతులవారు వ్రాసిరి కాని యది సత్యము కాదు. ఒకయుద్ధమల్లశాసన మిదివఱకే కనుఁగొనఁబడినది. దానిని బర్నెలుదొరవారు తమగ్రంథములో నుదహరించియున్నారు. అది నెల్లూరు "సబుకలక్టరు ఆఫీసు"లో లభించిన దని బర్నెలుదొరవారు వ్రాసియున్నారు. అది యైదు రేకులపై నున్నది. బర్నెలుదొరవారివాక్యము లీక్రింద నిచ్చుచున్నాను.

"3. (in the Nellore Sub Collector's Office on five plates) contains a grant by Yuddhamalla (about 950).

ఈయుద్ధమల్లశాసన మిప్పు డెక్కడ నున్నదో తెలియవచ్చుటలేదు గాని దీనినుండి యొకవాక్యమును బర్నెలుదొరవా రుదాహరించియుండిరి. ఆ వాక్యరత్నము "వేంగీభువఃపతిరభూత్త్రికళింగకోట్టేః" అనునది యై యున్నది. ఈవాక్యము యుద్ధమల్లశాసనములోనిది గాన నాశాసనము సంస్కృతమున నున్న దనుమాట నిర్వివాదాంశము. కాన మనకు యుద్ధమల్లశాసన మొకటి కాన్పించిన దని చెప్పుకొనవచ్చును. అందున్నభాష శ్రీరామయ్యపంతులవారు రాజరాజునకుఁ బూర్వపుశాసనములలో సంస్కృతమేగాని తెలుఁగు కాన్పించుట లే దనినట్లే సంస్కృతమున నున్నది. కాన సందిగ్ధముగా నున్న యీనెట్టిమొట్టితెలుఁగుశాసన మాతనికాలములోనిది కాదు. రాజరాజునకీవలిదియే. రాజరాజున కీవల నేకదా మనకుఁ దెలుఁగుశాసనములు కాన్పించుచున్న వని శ్రీరామయ్యపంతులవారు వ్రాసిరి.

శాసనవిషయము.

శాసనమునందలిపురుషులనుబట్టి చూచినను, భాషనుబట్టి చూచినను, పనులనుబట్టి చూచినను, మరేమియుంబట్టి చూచినను నీశాసనము రాజరాజునకీవలఁ బడుచున్నది గదా. ఇఁక శాసనవిషయముంబట్టి చూచుకొందము. "కుమారస్వామి చేఁబ్రోలనుగ్రామమునుండి యొకానొకసమయమందు బెజవాడ జాతరచూచుటకు వచ్చె ననియు, నాప్రకారము వచ్చినప్పు డెల్లచోటులకంటె బెజవాడ యధికనివాసయోగ్య మనియెంచి స్వామి యచ్చట నావిర్భవించె ననియు, నిది తెలిసి యుద్ధమల్లుఁడు గుడియు మఠమును గట్టించె ననియు" నిందలివిషయము తెల్పుచున్నది. చేఁబ్రోలుగ్రామమునందలికుమారస్వామివిగ్రహము బెజవాడకుఁ దీసికొనిరాఁబడియె ననియు నావిగ్రహమునకు యుద్ధమల్లుఁడు గుడి కట్టించె ననియుఁ గదా దీనివలనఁ దేలుచున్నది. ఇంకఁ జేఁబ్రోలుగ్రామమునందలికుమారస్వామిగుడి యెంతవఱకున్నదో చూచుకొందము. ఈవిషయమై శ్రీరామయ్యపంతులవారే యిట్లు వ్రాసిరి.

"చేబ్రోలునందున్నకుమారస్వామియే బెజవాడలో వెలసె నని శాసనమునం దున్నది. ఈచేబ్రోలు గుంటూరునకుఁ దొమ్మిదిమైళ్లదూరమున బాపట్ల తాలూకాలో నున్నది. అచ్చట నుండుశాసనములంబట్టి పూర్వ మీగ్రామము నందు సుప్రసిద్ధ మైనషణ్ముఖాలయ ముండిన ట్లగపడుచున్నది. ఈయాలయమునుబట్టియే గ్రామమునకు షణ్ముఖపుర మనునామాంతరముగూడఁ గలిగెను. ఇప్పు డాగుడి లేదు కాని, కాకతీయగణపతిదేవరాజు రాజ్యకాలమునందు, అనఁగా ౧౧౩౫-వ శకసంవత్సరమందు గుడి యున్న ట్లొకశాసనమువలనఁ దెలియుచున్నది."

దీనింబట్టి చేబ్రోలునందలికార్త్తికేయాలయము క్రీస్తుశకము ౧౨౧౩ వఱకుఁ గలదని తెలియవచ్చుచున్నది. కాన నీకార్త్తికేయవిగ్రహ మచటనుండి తెచ్చి బెజవాడలోఁ బెట్టుట ౧౨౧౩ నకుఁ దరువాత నైన దనవలెను. ఈగుడి బెజవాడలోఁ గట్టించినవాఁడు మల్లపరాజుమనుమఁ డగుమల్లఁ డని మనము తెలిసికొనియున్నాము. ఈతఁడు క్రీ. శ. ౧౨౦౨ లోఁ బట్టాభిషిక్తుఁ డాయెను. కాన నీగుడి ౧౨౧౪ లోనో తరువాతనో మల్లనిచేఁ గట్టఁబడిన దని తేలినది. రాజరాజు పూర్వుఁ డగుయుద్ధమల్లుని కాలమునకు సరిపోవుట లేదు. కాన విషయమునుబట్టి చూచినను నీశాసనము రాజరాజున కేవలనే పడుచున్నది. శ్రీరామయ్యపంతులవారు చేబ్రోలునం దున్నకుమారస్వామిగుడిలోని విగ్రహము యుద్ధమల్లుని (రాజరాజుపూర్వుఁడు) కాలమున బెజవాడ తీసికొని పోఁబడెఁగదా, మరలఁ గాకతీయగణపతిదేవరాజుకాలమునఁ జేబ్రో లెట్లువచ్చిన దని శంక చేసికొని యేమేమో వ్రాసిరి. శ్రీరామయ్యపంతులవారు వ్రాసిన వాక్యము లీక్రిందివై యున్నవి.

"ఇప్పు డాగుడి లేదు, కాని, కాకతీయగణపతిదేవరాజు రాజ్యకాలమునందు అనఁగా ౧౧౩౫-వ శకసంవత్సరమందు గుడి యున్న ట్లొకశాసనమువలనఁ దెలియుచున్నది. అంతకుఁ బూర్వమే చాళుక్యరాజైనయుద్ధమల్లుఁ డావిగ్రహము దీసికొనిపోయి బెజవాడలోఁ బ్రతిష్ఠించినచోఁ దదనంతరకాలమందుఁ జేబ్రోలులో నెట్లుండు నని శంక తోఁచకమానదు. దీనికి రెండువిధములుగ సమాధానము చెప్పవచ్చును. చేబ్రోలులోనివిగ్రహమునే యుద్ధమల్లుఁడు బెజవాడలోఁ బ్రతిష్ఠించె ననియుఁ, జేబ్రోలునివాసులు దానిని మఱికొంతకాలమునకుఁ దిరిగి తమగ్రామమునకుఁ గొనిపోయి రనియుఁ జెప్పవచ్చును. ౧౩-వ శతాబ్దమునం దీవిగ్రహము బెజవాడకు చేరినదనియు నప్పుడు మల్లప

రాజమనుమఁ డగుమల్లఁడు గుడి కట్టించె ననియుఁ దలంచిన శ్రీరామయ్యపం
తులవారి పైప్రశ్నకుఁగాని వా రిచ్చు వెఱ్ఱిసమాధానములకుఁగాని యెడ ముండ
నేరదు. కాన శాసనవిషయముంబట్టిచూచినను నీశాసనము రాజరాజున కీవ
లనే పడుచున్నది.

శాసనమునందలిపద్యము.

ఈశాసనమునం దున్నపద్యము మధ్యాక్కర. అక్కరలు కన్నడదేశ
మునం దుత్పన్నమయిన కర్ణాటకపద్యములు. ఛందోంబుధి విరచించిననాగవర్మ
నాఁటి కివి కన్నడమునందుమాత్రమే కలవు. నాగవర్మ తనగ్రంథములో నిట్లు
వ్రాసినాఁడు.

కం, "అర్ణవజాతాననె సం, పూర్ణతెయిం సకలవిషయభాషాదిగళం
నిర్ణయమాగరు పెదె నాం, కర్ణాటకభాషెయందమం కేళ్ పేళ్వెం."

దీనికి సరి యైన తెనుఁగు:—"అర్ణవజాతాననా! సంపూర్ణముగా సకల
విషయభాషాదులను నిర్ణయముగా నే నెఱింగించితిని. కర్ణాటకభాషయందము
విను చెప్పెదను." ఈయర్థమును శ్రీరామయ్యపంతులవారే వ్రాయించినారు.
ఈనాగవర్మవాక్యములంబట్టిచూడ నక్కర లాతనినాఁటికిఁ గర్ణాటకభాషయందు
మాత్రమే యున్నట్లు స్పష్ట మగుచున్నది. ఏమన నాగవర్మ కర్ణాటకభాషయంద
మనిన దానిలోమాత్రమే యక్కరలను దెలిపియున్నాఁడు. నాగవర్మ తెలుఁగు
వాఁ డగుటచేఁ దెనుఁ గెఱుంగనివాఁ డని చెప్ప నలవికాదు. నాగవర్మనాఁటికే
తెలుఁగులో నక్కరలుండిన నాతఁడు వానిని కేవలకర్ణాటకభాషలోవానినిగా
మాత్రము వ్రాసియుండఁడు. అక్కరలు కేవలకర్ణాటభాషపద్యము లని శ్రీవేంక
మల్లరాజగోపాలరావుగారుకూడ వ్రాసియుండిరి. కావున నక్కరలతోఁ గూడిన
తెలుఁగుపద్యము నాగవర్మకుఁ బూర్వుఁ డగు తాడరాజయుద్ధమల్లుని కాలములో
నెట్లుండఁగలదు? ఉండ నేరదు. ఈవాదమును శ్రీరామయ్యపంతులవా రొక
విధముగా నాక్షేపించిరి. శ్రీరామయ్యపంతులవారు "సకలవిషయభాషాదిగళ్
అనఁగా సకలదేశములందుఁ బ్రచారము గలసంస్కృతచ్ఛందస్సు లని యర్థవి
చేసిరి. ఇది పెద్దవింత. విషయ మన దేశము. సకలవిషయభాష లన సకలదే
భాష లని చెప్పియుండఁగా శ్రీరామయ్యపంతులవారు 'సకలవిషయభాషాదిగళ్
అన సకలదేశములందును బ్రచారము గలసంస్కృత మనియర్థము చెప్ప
యెంతసందర్భముగా నున్నదో చదువరులే యూహించుకొందురుగాక. ఓ!
సంస్కృతమును జెప్పఁదలఁచినవాఁడు బహువచన మేల వాడును? కాన న

వర్మ సంస్కృతము నుద్దేశించి సకలవిషయభాషాదు లనినాఁడనుట యసంగతము. నాగవర్మ వ్రాసిన ఛందోంబుధిలోని పద్యమునుగూర్చి కిటెల్ దొరవా రిట్లు వ్రాసిరి.

"The author having finished the languages etc., common to all the countries now introduces the canarese metres."

నాగవర్మపద్యమునకుఁ బ్రతిగా నుండుటకై శ్రీరామయ్యపంతులవారు కవిజనాశ్రయములోని యీక్రిందిపద్యము నెత్తిరి.

కం. "వెలయఁగఁ దెనుంగు బాసకుఁ; దలముఖ్యదుసీసములును దరువోజలు గీ
తులు నక్కరలును ద్విపదలుఁ, బొలుపొందఁగ రేచఁడిష్టమున నొనరించెన్."

ఈపద్య మిచ్చి శ్రీరామయ్యపంతులవారు "దీనినిబట్టి యక్కరలు కర్ణాటకభాషయందు లేవని వాదింపవచ్చునా?" యని శంకించిరి. వాదింప రాదని సమాధానము. ఏల వాదింపరా దన నాతఁడు సకలవిషయభాషల నెత్తికొని యుండ లేదు. సకలవిషయభాషలయందలిపద్యములను జెప్పి యిఁకఁ దెలుఁగు నందలిపద్యములఁ జెప్పుచున్నా నని కవిజనాశ్రయకారుఁ డనిన నప్పుడు భీమన పద్య మీసందర్భములో విచారింపవలసియుండును. ఇప్పు డాపద్యము నిట నెత్తవలసిన ప్రయోజనమే లేదు. కాన శ్రీరామయ్యపంతులవారివాద మసంగతము. నాగవర్మ యక్కరలు కర్ణాటకమునందు మాత్రమే యున్న వనుటచేతఁ దాడరాజుతండ్రి యగుయుద్ధమల్లునికాలములోఁగాని పుత్త్రుఁ డగుయుద్ధమల్లుని కాలములోఁగాని తెలుఁగున నక్కఱలు కల వనుటకు వలనుపడుట లేదు. నాగవర్మ నన్నయకంటె నించుక పూర్వుఁడుగాన నక్కరలతోఁ గూడినయాశాసనము రాజనరేంద్రునకుఁ దరువాతిదిగాని పూర్వపుది గా దని తేలుచున్నది. అక్కరలు కర్ణాటపద్యవిశేషము లనుట కనేకనిదర్శనములు కలవు. పలువిధము లగునక్కరలు కర్ణాటచ్ఛందస్సులో నున్నవి. వానికుదాహరణములును నా భాషాగ్రంథములలో విశేషముగాఁ గలవు. తెలుఁగున లేవు. అక్కర లతిస్వల్పముగాఁ దెలుంగున వాడంబడినవి. దానికిఁ దెలుఁగులోఁ బ్రచార మంతగాఁ గలుగ లేదు. ఈయక్కరలనామములు కర్ణాటభాషలో సార్థకములై యున్నవని యుఁ దెలుంగులో లేవనియు శ్రీరామయ్యపంతులవారే యంగీకరించిరి. అక్కరలనామములు కర్ణాటభాషలో సంస్కృతమున లేక దేశభాషలోనే యున్నవి. తెలుఁగునం దన్నో వానికి సంస్కృతనామము లిఁబడినవి. అవియును సార్థక [illegible] లేవు. ఇంతయేల అక్కరలు తెలుంగులో లేవని చెప్పఁదగినంతస్వల్ప

ముగా నున్నవి. కర్ణాటకమునుండి యీబీజముల నన్నపాచార్యుఁడు దెచ్చి మనయాంధ్రభాషాక్షేత్రమున నపూర్వముగా నాటెనగాని యవి మనభాషా క్షేత్రమున బాగుగ మొలవకపోవుటచేతనే యవి యీభాషకు నంతగా నరిపడి నవి కావని యసహజము లని మనము గ్రహించుకొనవలసియున్నది.

పద్యమునందలియతి.

యుద్ధమల్లశాసనమునం దున్నమధ్యాక్కరలయతిం గన నీపద్యము నన్న యపద్యముం గని యారీతిని వ్రాసినట్లు కానిపించుచున్నది. ఏమన శాస్త్రము మధ్యాక్కరకు మూఁడింటిపై యతి చెప్పుచున్నది. కనుఁడు:—

"మునుపుగాఁ బ్రాసంబుగూర్చి మూఁటిపై విరమంబునిల్పి." అప్పకవి.

ఈరీతిగనే యెఱ్ఱాప్రగ్గడ మున్నగువారి పద్యములుకూడ నున్నవి. కనుఁడు:—

"అనదృశతేజుఁడు బ్రాహ్మణానీకసహితుఁడైకడఁగి" కర్ణాటకభాషలోఁ దెలుంగునందువలె యతినియమము లేకున్నను సంస్కృతమునందువలె విరామ మున్న దఁట. అది మూఁడిటిపై నున్నదని శ్రీ ఓకుమళ్ల రాజగోపాలరావుగారు వ్రాసిరి. ఆమార్గము ననుసరించియే తెలుఁగులక్షణకారులు మధ్యాక్కరకు మూఁటిపై యతి చెప్పిరి. దాని ననుసరించియే యెఱ్ఱాప్రెగ్గడ మూఁటిపై యతిపెట్టినాఁడు. తక్కినవన్నియు నిట్లుండ నన్నయపద్యములుమాత్రము నాల్గిం టిపై యతి కలిగియున్నవి. ఒకయుదాహరణముం గనుండు:—

"ధరణీఁజరాచరభూతసంఘంబు దమవిషవహ్ని"

నన్నయ యతివిషయములో సంస్కృతము కన్నడము లోనగువానియం దున్నమార్గమునకుఁ గొన్నిచోట్ల భిన్నముగా వెళ్లినాఁడు. పృథ్వీవృత్తము చూచు కొనునది. ఇది నన్నయమార్గము. ఈమార్గము ననుసరించి యుద్ధమల్లశాసనము కూడ నున్నది. శాసనములో "స్వస్తినృపాంకుశాత్యంతవత్సల సత్యత్రినేత్ర" అనురీతి నున్నది.

నన్నయమార్గమును శాసనకారుఁ డవలంబించినట్లు కాన్పించుట లేదా? నన్నయయే శాసనకారు నవలంబించె ననరాదా యందు రేని వాగనుశాసనుం డని యందఱును నంగీకరించినట్టియు మహాభారత మను సుప్రసిద్ధమహాగ్రంథ మును విరచించినట్టియు మహాకవి యగునన్నయను శాసనకారుఁ డనుసరించె ననుటయే యుచితమో యేదోమూల నొకరాతిపైఁ బడియున్న యీచిన్ని యసంపూర్ణశాసనమును నన్నయ యనుసరించె ననుటయే యుచితమో బుద్ధి

మంతు లూహించుకొందురు గాక. పరికించిచూడ యతివిషయములో నన్న పార్యునిరీతి శాసనకారుఁ డవలంబించె ననుటయే యుచితముగాన నీవిధముగాఁ గూడ నీశాసనము రాజరాజున కీవలనే పడుచున్నది.

ఇది క్రీ. శ. పదుమూఁడవశతాబ్దాదిని నన్నయకుఁ దరువాతను దిక్కనకుఁ బూర్వమును విరచింపఁబడినపద్యము. నన్నయకుఁ బూర్వము వ్రాయఁబడినది కాదు. నన్నయకుఁ దరువాతను దిక్కనకుఁ బూర్వమును వెట్టిమెుట్టి కవిత్వము కొంత పుట్టినది. ఇందలికవితాధోరణిచూడ నీనడుమఁ బుట్టినదిగాఁ గాన్పించుచున్నది. ఇది నన్నయకుఁ బూర్వముపుట్టినది కాదు. సర్వవిధముల నిది నన్నయ కర్వాచీనముగాఁ గాన్పించుచున్నదిగాని ప్రాచీనముగఁ గాన్పించుట లేదు. శాసనపద్యమునందలియతినిగూర్చి వ్రాయుచు శ్రీరామయ్యపంతులవారు 'ఈవిషయములోఁగూడ శాసనము ప్రాచీన మయినదని సూచించుచున్నది' అని వ్రాసిరి. ఆపద్యము ప్రాచీనము కాదని యెవరు చెప్పిరి. క్రీస్తుశకము ౧-౨౦-౨ ప్రాంతమందుఁ బుట్టినశాసనమును బ్రాచీనము కాదనువారెవరు? నన్నయకుఁ బూర్వ మగునా కాదా యనికదా ప్రశ్న. యతిస్థానముం బట్టి నన్నయకుఁ బ్రాచీన మన వలనుపడదుగదా? నాల్గవగణాదిని యతిపెట్టినయెడ్డెన కిది పూర్వమే. ఎవరు కా దనిరి. కాని నాల్గింటిపై యతి చెప్పినప్రాచీనలక్షణము లేవి. శ్రీరామయ్యపంతులవారు వాని నేల పేర్కొనలేదు?

ఏవిధమునఁ జూచినను యుద్ధమల్లశాసన మనునది నన్నపార్యునికంటెఁ బూర్వము పుట్టిన దనియుఁ బ్రమాణముగాఁ దీసికొనఁ దగినదనియు నాలోచించుటకు నవకాశము కాన్పించుచుండ లేదు. కానఁ బ్రాచీనులు తలంచినట్లుగా నన్నపార్యుఁడే యాంధ్రకవితాగురుం డగుచున్నాఁడు.

నన్నెచోడునిపద్యముంగూర్చి.

యుద్ధమల్లశాసనముం గూర్చి ముచ్చటించుచు శ్రీరామయ్యపంతులవారు నన్నెచోడునికుమారసంభవమునుండి యీక్రిందిపద్యముం గొని దానిం బట్టి నన్నయకుఁ బూర్వమునందే కవిత్వము కల దని తెలుప సాహసించిరి. వారివాక్యముల నీక్రింద నిచ్చుచున్నాను.

"చాళుక్యరాజులకాలములో సంస్కృతముతోపాటు దేశభాషలకుఁగూడ గౌరవము హెచ్చినది.

కం. "మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపిరంధ్రవిషయమునఁ, జన సత్యాశ్రయునిదొట్టి చాళుక్యనృపుల్."

అని నన్నిచోడుఁడు చెప్పినది సత్యమే. చాళుక్యరాజ్యముతోడ నాంధ్రభాష యు దినదినప్రవర్ధమానమై రాజరాజునాఁటి కున్నతస్థితికి వచ్చినది."

వీరిచ్చట సత్యాశ్రయుఁడన నెవ్వరో చెప్పకపోయినను నితరగ్రంథములలో నీతఁడు కుబ్జవిష్ణువర్ధనుని యన్న యని స్పష్టముగా వ్రాసిరి. గ్రాంథికాంధ్రరక్ష (A Defence of Literary Telugu) అను గ్రంథములో నిట్లు వ్రాసిరి.

"Nannichoda, who lived about midway between Nannaya and Tikkana says that Telugu literature was encouraged by Chalukyan kings since the days of Satyasraya by whom is evidently meant Kubja-Vishnuvardhana's brother.

దీనింబట్టి శ్రీరామయ్యపంతులవారికిఁ గుబ్జవిష్ణువర్ధనుని యన్న యగు సత్యాశ్రయునికాలమునుండియును దెలుఁగుకవిత్వ మున్నట్లు నమ్మకము గల దని తోఁచుచున్నది! ఇది పెద్దవింత! కుబ్జవిష్ణువర్ధనుఁ డేడవశతాబ్దమునకు మొదటివాఁడు. అంతకుఁ బూర్వమునుండియుఁ గవిత్వమున్న యెడల నన్నయకుఁ బూర్వము నాలుగైదువందల యేండ్లనుండి కవిత్వ మున్న దనవలెను. అంత పూర్వమునుండియును గవిత్వ మున్నచో నది యంతయు నేమైనది? ఎక్కడ దాఁగును? ఎందుల కది కానరాదు? ఎంతయో శ్రమచేసి నేఁటి కొక పద్యమో యొకగద్యమో కదా కనిపెట్టితి మనిరి! అదిగాక కుబ్జవిష్ణువర్ధనుని యన్నయగు పులకేశిసత్యాశ్రయుఁడు పశ్చిమచాళుక్యప్రభువై పశ్చిమదేశమున నివసించినవాఁడు. ఆంధ్రదేశము నాతఁడు జయించినను నిచట నిలువలేదు. ఈదేశమును దనతమ్ముఁడగు కుబ్జవిష్ణువర్ధనున కిచ్చినాఁడు. అతఁడు స్వతంత్రుఁడై యిచటఁ బరిపాలించినాఁడు. అంతియకాని సత్యాశ్రయుఁ డిచట నిలువ లేదు. అట్టి మహారాష్ట్రదేశప్రాంతవాసియగు సత్యాశ్రయుఁడు తెలుఁగు నందుఁ గవిత్వము పుట్టించి తెలుఁగు నిలిపె ననుట హాస్యాస్పద మగుమాట కాదా? ఒకరు నన్నపార్యుని మహారాష్ట్రుఁ డన శ్రీరామయ్యపంతులవారే వారి నిట్లధిక్షేపించిరి.

"The absurdity, moreover, of supposing that a Mahratta Brahmin wrote the first standard work in Telugu poetry is too patent to be ignored."

ఇట్లు పూర్వము (౧౮౯౭లో) వ్రాసిన శ్రీరామయ్యపంతులవారే పశ్చిమదేశస్థుఁ డగుసత్యాశ్రయవల్లభేంద్రుఁడు తెలుఁగుకవిత్వమును బుట్టించి

తెలుఁగు నిలిపె ననుస్థితికి వచ్చిరి! ఇది వింత కాదా!! పూర్వచాళుక్యుల వంశవృక్షములో సంబంధము తెలియుటకై కీర్తివర్మను నీసత్యాశ్రయుని బర్నెలుదొరవా రిచ్చి వారి నామాక్షరముల దూరదూరముగా వ్రాసి వీరు వేంగీదేశమును బాలించినవారు కారు గనుక నట్లు చేసితి మనిరి. (Those names which are not of actual sovereigns of Vengi or in spaced type.) ఈవిధముగా నాంధ్రదేశస్థుఁడు కాక పశ్చిమదేశవాసియు నాంధ్రదేశమునం దింతయు నభిమానము లేనివాఁడును నగుపులకేశిసత్యాశ్రయుఁడు తెలుఁగు నుద్ధరించె నని శ్రీరామయ్యపంతులవారు వ్రాయఁబూనుట చాల వింతను బుట్టించుచున్నది. పులకేశిసత్యాశ్రయునకు నించుకయైన నాంధ్రదేశముపై గౌరవ మున్నయెడల నిచ్చటఁ దనప్రతినిధి స్వతంత్రరాజ్యమును స్థాపించుచుండఁగా నూరకుండునా? పూర్వసముద్రతీరమున నున్న తెలుఁ గెక్కడ? కళ్యాణపురాధీశ్వరుఁ డగుసత్యాశ్రయుఁ డెక్కడ? అతఁడా తెలుఁగు నుద్ధరించువాఁడు? మహారాష్ట్రుఁడు తెలుఁగు నుద్ధరించుట యనుచిత మనిన శ్రీరామయ్యపంతులవారి కిది యుచితముగాఁ గాన్పించుట యబ్బురముగ నున్నది. కాన నిది యసంగతము.

ఇదియసంగత మనికనిపెట్టియే నన్నయకుఁ బూర్వమునందుఁ దెలుఁగు కవిత్వము కల దని చెప్ప నెంతయో యుబలాటము గల శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు కూడ 'నన్నెచోడుఁడు చెప్పిన సత్యాశ్రయుఁడు బేతవిజయాదిత్యుని వంశస్థుఁ డగుసత్యాశ్రయుఁ' డని వ్రాసిరి. వారివాక్యముల నీక్రింద నిచ్చుచున్నాను.

“ఈ బేటవిజయాదిత్యుఁడు తనతండ్రి యైన అమ్మరాజవిష్ణువర్ధనునకు వెనుక క్రీ. శ. ౯౪౫-వ సంవత్సరమున రాజ్యభారమును వహించి యుద్ధమల్లునికొడుకైన తాళరాజుచేఁ బదభ్రష్టుఁ డయ్యెను. ఇతనికొడుకు సత్యాశ్రయుఁడు. ఇతఁడు చక్రవర్తిపదముఁ బడయకపోయినను మహామండలేశ్వరుఁడుగ నుండి వేంగీదేశములోఁ గొంతభాగమును బరిపాలించుచుండెను. ౯౪౫-౭౦ సంవత్సరముల ప్రాంతముల నున్నయీసత్యాశ్రయుని నన్నెచోడమహాకవి తన కుమారసంభవకావ్యమున నీక్రిందిపద్యములోఁ జేర్కొనియున్నాఁడు.

కం. “మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపిరంధ్రవిషయమునఁ, జనసత్యాశ్రయునిఁదొట్టి చాళుక్యనృపుల్ ॥

దీనింబట్టి నన్నయభట్టారకునకు నూతేండ్లకుఁ బూర్వమే యాంధ్రకవితా పతివర్ధిల్లుచున్న దని స్పష్టమగుచున్నది." - ఆంధ్రులచరిత్ర.

దీనింబట్టి సత్యాశ్రయుఁడన శ్రీరామయ్యపంతులవారు తలంచినట్లుగాక—యట్లు తలంచుట యసంగత మనియెంచి కాఁబోలు—జేతవిజయాదిత్యుని పుత్త్రుఁ డగుసత్యాశ్రయుఁ డని శ్రీ వీరభద్రరావుగారు తలంచిరి. శ్రీరామయ్య పంతులవారిచే గ్రహింపఁబడిన సత్యాశ్రయుని కాలమునఁ గాని యీ జేతవిజ యాదిత్యసత్యాశ్రయుని కాలమునఁ గాని యాంధ్రకవిత్వము వర్ధిల్లిన దనుట కాధార మేదియును లేదు. శ్రీవీరభద్రరావుగారి సత్యాశ్రయుఁడు ప్రసిద్ధికల వాఁడే కాఁడు. ఇప్పు డీతనిని బెద్దఁజేయఁ బూనిన శ్రీవీరభద్రరావుగారుకూడ నీ జేతవిజయాదిత్యుని వంశమునువర్ణించుటలో నీసత్యాశ్రయునిగూర్చి యేమియు విశేషముగా వ్రాసియే యుండలేదు. జేటవిజయాదిత్యవంశ మనుశీర్షిక క్రింద వీరు వ్రాసినదానిలో నీసత్యాశ్రయునిం గూర్చి వ్రాయుటలో గాంగవంశజురా లయిన గౌరీదేవిని వివాహమాడుట యనుసంగతి తప్ప మఱేమియును వ్రాసి యుండలేదు. ఇట్టివాఁడు భాష నుద్ధరించిన సత్యాశ్రయుఁ డనుట కాధార మేదియును లేదు. ఈతని కాల మేదియో సరిగాఁ దెలియదు. ఈతఁడు నన్న యకు సమకాలికుఁడు కావచ్చును. అగుఁ గాక, కాకపోవుఁ గాక. ఈతఁడు తెనుఁగుభాష నుద్ధరించినవాఁ డనుట కాధార మే మున్నది? ఈతఁడు రాజ నరేంద్రునివంటి ప్రభు వైనను గాఁడు. శ్రీవీరభద్రరావుగారు నిరాధారముగా వీని నేల తీసికొని రన నీతనికి సత్యాశ్రయుఁ డనుపే రుండుటయు నన్నయకుఁ బూర్వపువాఁ డనుతలంపు వీరి కుండుటయుఁ గారణము. ఎట్లయిన నన్నయకుఁ బూర్వము తెలుంగుకవిత్వము కల దనుటయే ప్రధానము కదా! ఇట్టి యూహా లతోఁ జరిత్రల వ్రాసిన నేమి లాభము? ఏయాధారమును లేకయే జేతవిజ యాదిత్యునికొడు కగుసత్యాశ్రయు నుద్దేశించి నన్నెచోడుఁడు "సత్యాశ్ర యునిఁదొట్టి చాళుక్యనృపుల్" అనినాఁ డనుట యుచితముకాదు.

సత్యాశ్రయనామము కాన్పించినంతనే యాపేరు కలవారి నెల్లర మనము స్వీకరింపవచ్చునా? సందర్భాసందర్భవిచారము చేయవలదా? సత్యా శ్రయుఁ డనఁగానే రెండవపులకేశివల్లభుని శ్రీరామయ్యపంతులవారు వెల్లిరి. జేతవిజయాదిత్యునికొడుకు వద్దకు మాత్రమే శ్రీవీరభద్రరావుగారు చనిరి. ఈచాళుక్యకులములో వీరికంటెను బూర్వులుఁ బరులు నగుసత్యాశ్రయు లున్న ట్లాంధ్రులచరిత్రవలనఁ దెలియుచున్నది. శ్రీరామయ్యపంతులవారి సత్యాశ్ర

యునికంటెఁ బూర్వుఁ డగువాఁడు రణరాగుని కుమారుఁ డగు మొదటిపులకేశి. ఈతనికి సత్యాశ్రయుఁ డనునామ మున్నప్పుడు శ్రీరామయ్యపంతులవారు వీనిని విడిచి వీనితరువాతివాఁ డగు రెండవపులకేశి నేల తీసికొనిరో తెలియరాదు. సత్యాశ్రయనామమాత్రముచేత శ్రీవీరభద్రరావుగారు బేతవిజయాదిత్యుని కొడుకనుకొనవలెనో! అతనికంటెను దరువాతివాఁ డగుసత్యాశ్రయనాముఁడు వేఱొక్కఁడు గలఁడు. అతఁడు తైలభూపవిక్రమాదిత్యునికొడుకు. క్రీ. శ. ౯౯౭ మొదలు ౧౦౦౮ వఱకు నున్నవాఁడు. అతని నేల శ్రీవీరభద్రరావుగారు తీసికొనలేదో తెలియదు. ఇంత యేల? సత్యాశ్రయకులమునఁ బుట్టినవా రెల్లరును సత్యాశ్రయులే! ఒకరికిఁ గల్గినబిరుదు తరువాతివారికిని గలుగును. ఇట్టిస్థితిలో నీసందర్భమున నేసత్యాశ్రయునిఁ దీసికొనవలసినది? ఏసత్యాశ్రయుఁడు కవిత్వమును గవులను నాదరించి యాంధ్రభాష నుద్ధరించె ననుప్రసిద్ధి లోకమునఁ గలదో యాతనిని దీసికొనవలె నని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు.

భాషనుద్ధరించిన సత్యాశ్రయుఁ డెవఁడు?

కాన చాళుక్యులలో నాంధ్రభాష నుద్ధరించిన సత్యాశ్రయుఁడు రాజరాజ నరేంద్రుఁడు. ఈతఁడు వాగనుశాసనునకు నాశ్రయుఁడు. నారాయణభట్టును కవిత్వ[పో]షించినవాఁడు. ఈతనిచేఁ దెలుఁగు నిలువఁబడిన దని యాంధ్రులెల్లరు రావుగా[రి]బాలగోపాలము నెఱుంగుదురు. ఎట్లన:—

వంశస్థుఁ

చునా

ఉ. కవిమూర్ధన్యులు వాక్సుధారసము చిల్కన్ రాజమహేంద్రావనీ
ధవుకారుణ్యవసంతమావహిల హృద్యంబౌ మృదూక్తిప్రవా
ళవితానంబును బద్యపుష్పములు గ్రాలన్, గావ్యరాజీనుమా
నవ మంద్రాళికిఁ గూర్చుచుండు నిజభాషాకల్ప మోము న్సదా!

మున్నంగి లక్ష్మీనృసింహశర్మగారు.

సీ. రాలేఁగా నాదుగారామెల్ల నన్నుఁ గన్నయ్య నన్నయ యరణ్యమునఁదాఁగ
మాసెఁగా నానడుమంత్రపుసిరి శంభు దానుఁ డీశ్వరుని కేతనముఁ జేరఁ
గదలెఁగా నాదుసంపద లెల్ల మా పెంపు టయ్య తిక్కన గ్రంథ మంత మొందఁ
బాసెఁగా నాభోగభాగ్యసంతతి రాజ రాజుపో నింక స్వారాజ్య మేల?

గీ. ననుచు వగఁ జెంద వలదు మాయమ్మ! నిన్ను
నఖిల సుఖములఁ బెంచంగలట్టి యాంధ్ర
సాహిత్యపరిషత్తు సాకొలరించె

హిందూదేశకథాసంగ్రహములో శ్రీకొమఱ్ఱాజు లక్ష్మణరావుగా రిట్లు వ్రాసిరి: "రాజరాజనరేంద్రుఁడు—ఈతఁడు తెలుఁగుబాసకు మహోపకార మొనర్చి యాచంద్రార్కము నాంధ్రదేశమునఁ బ్రతిదినము తనను ఆంధ్రులు తలఁచుకొనునటులఁ జేసిన మహానుభావుఁడు."

"ఈరాజులలో నిరువదియేడవ రాజగు రాజరాజనరేంద్రుఁడు నన్నయ భట్టారకునిచే నాంధ్రీకరింపఁబడిన మహాభారతమునకుఁ గృతిపతియై తెలుఁగు బాసకు మహోపకారమును జేసి శాశ్వతకీర్తిని గాంచెను." ఆంధ్రపత్రిక.

ఈరీతిగా మనవా రెల్లరును దలంచుచున్నారు. పూర్వకాలపు శాసనములుకూడ నిట్లె మొఱవెట్టుచున్నది. ఇంతయేల? ఈతనినిగూర్చి శ్రీచిలుకూరి వీరభద్రరావుగారే యిట్లు వ్రాసిరి.

"దేశోపద్రవకరములైన విషయంబు లేవియును దటస్థింపక దేశమంతయు సుభిక్షముగా నున్నందునఁ గాఁబోలుఁ దనకుఁ గలదానితోఁ దృప్తినొంది పరరాజులతోఁ గయ్యమునకు డీకొనక తనకాలమును విద్యావ్యాసంగములతోడ గడిపియుండెను."

దీనింబట్టి యీతఁడు విద్యావ్యాసంగముచేసిన వాఁడని తెలియుచున్నది. ఇంకను శ్రీవీరభద్రరావుగా రిట్లు వ్రాసిరి.

"భోజమహారాజు సంస్కృతపండితులను సంస్కృతకవుల నాదరించి సంస్కృతభాష నుద్ధరించెను. మనయీరాజరాజనరేంద్రుఁడు సంస్కృతభాషాకవులను మాత్రమే గాక దేశభాషాకవుల కగ్రహారములు మొదలగునవి యిచ్చి పోషించి దేశభాషల నుద్ధరించెను."*

ఇది శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసినది. ఇక్కడ నన్నెచోడుని పద్యమును బెట్టి చూడుఁడు. అది రాజరాజనరేంద్రుని కెట్లన్వయించుచున్నదో తెలియఁగలదు.

"కం. మును మార్గకవిత లోకంబున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయమునఁ, జనసత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్"

చాళుక్యరాజులలో నాంధ్రభాష నుద్ధరించినవాఁడు రాజరాజనరేంద్రుఁ డని యందఱు నంగీకరించియున్నారు. కాన నన్నెచోడుని యభిప్రాయమునఁ

* ఈక్రింది గీఁతల నేను గీచితిని.

గూడ సత్యాశ్రయుఁ డన రాజరాజే యని తలంచు టుచిత మగునుగదా! కావుననే మనపండితులు పలువు రట్లు తలంచుచున్నారు చూడుఁడు!

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మనుచరిత్రపీఠికలో నిట్లు వ్రాసిరి.

"జనులకుఁ బురాణాదిజిజ్ఞాసయం దాదరము మెండుకొనియుండెను. వారు సంస్కృతభాషాగ్రథితము లైనతత్త్వగ్రంథములను 'గానటబీసఁటే' చదివి గాథలు త్రవ్వుచుండిరి. రానురాను దేశభాషకును గొంతరూప మేర్పడుచుం డఁబోలు. అక్కతన నత్తఱి దేశభాషాకవన మావశ్యక మయ్యెను. అయినను దానికిఁ దగిన సామగ్రిని గూర్చి కవితను వెలయించువా రవతరింపవలసి యుండిరి. ఇట్లు నన్నె జన

'కం. మును మార్గకవిత లోకం,బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం

గు నిలిపి రంధ్రవిషయమునఁ, జన సత్యాశ్రయునిఁ దొట్టిచాళుక్యనృపుల్'

నన్నెచోడుని కుమారసంభవము.

దాదాఁపు నేఁటికి వేయిసంవత్సరములకుఁ బూర్వము చాళుక్యాన్వయభూషణ మును సత్యాశ్రయాదిబిరుదాంచితుఁడును రాజమహేంద్రము రాజధానిగా వేంగీదేశమును బాలించినవాఁడును నగురాజనరేంద్రుని యాస్థానమునఁ గల సర్వజ్ఞుఁ డగునన్నయభట్టారకుఁ డనుపండితకవియే మనయాంధ్రభాషలోఁ దొలుతఁ గవితనవతరింపఁ జేసినవాఁ డని తలంపఁబడుచున్నాఁడు."

దీనింబట్టి సత్యాశ్రయుఁ డన రాజరాజని ప్రభాకరశాస్త్రిగారి యభిప్రాయ మైనట్లు తేలుచున్నది. మఱియును మ-రా-శ్రీ, బుట్టా శేషగిరిరావు యం. ఏ. గారుకూడ నన్నెచోడునిచే నుదాహరింపఁబడిన సత్యాశ్రయుఁడు రాజరాజేయని యిట్లు వ్రాసిరి.

"12-సత్యాశ్రయుని దొట్టి చాళుక్యనృపులు ఆంధ్రవిషయమున తెలుగు దేశకవిత నిలిపి రని కవి వ్రాయుచున్నాడు. పై నుదహరించిన శాసననిదర్శనముల ప్రకార మిందు జెప్పబడిన సత్యాశ్రయుడు భారతము రచియించుటకు నన్నయను బ్రోత్సాహపరిచిన రాజరా జని యూహింపఁదగు. భారతమందు "సత్యాశ్రయకులతిలక" అని రాజరాజవిషయమున వాడబడినది."

ఈవిధముగాఁ బండితులు నన్నెచోడునిచేఁ జేర్కొనఁబడిన సత్యాశ్రయుఁడు రాజరాజే యనివ్రాయుచున్నారు. నన్నెచోడుని తలంపిది కాదని యెవరు చెప్పఁగలరు? తెలుంగు కవిత్వమును వెలయింపఁ జేసినవాఁ డనుఘనప్రసిద్ధి

లోకమునం దంతటను గలరాజనరేంద్రుఁ డనుసత్యాశ్రయుని నన్నెచోడుఁ డుద్దేశించియున్నాఁ డనుటయే యుచితము కదా! రాజనరేంద్రునికాలముననే యాంధ్రకవిత్వము పుట్టిన దనుతలంపు మొదట లేదని యు నిటీవలఁబుట్టిన దనియు నందురా యట్లనుట జనదు. నన్నెచోడుఁ డించుమించుగాఁ దిక్కనకు సమకాలమువాఁ డని తేలినది. తిక్కనకాలములో నన్నయ్యయే యాదికవి యనువాడుక కల దని యిదివఱకే ఋజువుచేసి యున్నాను. తిక్కనాదులు నన్నెచోడునిగ్రంథముం గనియున్నా రని శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు వ్రాసియున్నారు. తిక్కనయు నాతనిశిష్యుఁ డగుమారనయు మిత్రుఁడగు కేతనయు నన్నెచోడుని పద్య మెఱుంగుదురు కదా! వారు 'మునుమార్గకవిత' యనుపద్యమున కేమియర్థమును జేసికొనియుందురు? అం దున్నసత్యాశ్రయుని రాజరాజుగా వా రెంచకున్న నన్నయ్యనే ఆంధ్రకవితాగురునిగా వా రేల వ్రాయుదురు? కాన నన్నెచోడుని నాఁటికే రాజరాజుకాలములో నాంధ్రకవిత్వము పుట్టినట్లు వాడుక కల దని తేలుచున్నది. కాన రాజనరేంద్రునే నన్నెచోడుఁడు సత్యాశ్రయుఁ డని చెప్పినాఁ డని తలంపవలెను.

సందర్భముల నన్నిటిని బాగుగా విచారించికదా శబ్దార్థము కావింపవలెను. బర్నెల్ దొరవారు

"Nannaya Bhatta translated the first part of the Mahabharata into Telugu for Vishnuvardhana"

అని విష్ణువర్ధనునికిఁ గృతియిచ్చి నన్నయభట్టు భారతమును వ్రాసె నని లిఖించిరి. ఇందలి విష్ణువర్ధనుఁ డెవరు? మొదటి విష్ణువర్ధనుఁడా? కాఁడు. రాజనరేంద్రుఁడే! అతనికి విష్ణువర్ధనబిరుదము కలదు. బర్నెల్ దొరవారు రాజరాజను పేరును విడిచిపెట్టి విష్ణువర్ధనుఁ డనుబిరుదమును స్వతంత్రముగా వాడిరి. మఱియును శ్రీరామయ్యపంతులవారే యిట్లు వ్రాసిరి.

"Nannaya Bhatta Translated the first three Parvams of the Maha Bharata under the auspices of Chalukyan prince Vishnuvardhana already mentioned."

వీరును విష్ణువర్ధనునకుఁ గృతియిచ్చి నన్నయ భారతమును జేసె నని వ్రాసిరి. ఇచట విష్ణువర్ధనుఁ డన నెవరు? రాజరాజేకదా!

శ్రీరామయ్యపంతులుగారు మున్నగువారు రాజరాజను పేరును వాడక బిరుదములలో నొక్కటి యగువిష్ణువర్ధనశబ్దము నెట్లువాడిరో యట్లె నన్నెచోడుఁడు సత్యాశ్రయ బిరుదమును రాజరాజుపదముగా వాడినాఁడు. ఇట్లను

కొనుట యుచితము. కాఁబట్టి సత్యరతు లెల్లరును నన్నెచోడుని పద్యమునం దలి సత్యాశ్రయుఁడు పండితులు తలంచినట్లు గా రాజనరేంద్రుఁడే యని గ్రహించు టుచితము.

ఇ వన్నియు నిట్లుండ వీరేశలింగముపంతులుగారు తమ క్రొత్తసంపుట ములో వ్రాసిన వ్రాఁతను బట్టి చూడ నన్నెచోడుని పద్యమునుండియే సత్యా శ్రయుఁ డదృశ్యుఁడై యాతావున రాజనరేంద్రుఁడే ప్రకాశించుచున్నాఁడు గనుఁడు.

"1912 సంవత్సరమునందుఁ బ్రకటింపఁబడిన తమయాంధ్రకవులచరిత్రము యొక్క ద్వితీయభాగములో శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు నన్నెచోడుని గూర్చి వ్రాయుచు "1025-40 సంవత్సరప్రాంతముననున్న యీసత్యాశ్ర యుని నన్నెచోడమహాకవి తనకుమారసంభవకావ్యమున నీక్రిందిపద్యములోఁ జేర్కొనియున్నాఁడు.

కం. మును మార్గకవిత లోకం, బున వెలయఁగఁ దేశికవితఁ బుట్టించి తెనుం

గు నిలిపి రంధ్రవిషయముఁ, జన సత్యాశ్రయునిఁదొట్టి చాళుక్యనృపుల్."

దీనింబట్టి నన్నయభట్టారకునకు నూతేండ్లకుఁ బూర్వమే యాంధ్రకవితా సతి వర్ధిల్లుచున్న దని స్పష్ట మగుచున్నది. ఈపైపద్యమునందుఁ జెప్పఁబడిన సత్యాశ్రయునకుఁ దరువాతనే నన్నెచోడుఁ డున్నాఁడని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును." అని వ్రాసిరి. ఈసత్యాశ్రయకథనము వలన నన్నెచోడుఁడు ౧౦౮౦-వ సంవత్సరమునందు రణనిహతుఁ డయ్యె నన్న రామకృష్ణకవిగారిసిద్ధాం తము పూర్వపక్ష మయిపోయినది. అయినను రామకృష్ణకవిగారికిటీవల లభిం చిన నన్నెచోడుని కుమారసంభవముయొక్క ప్రత్యంతరములోఁ బుట్టా శేషగిరి కనఁబడి వారిసిద్ధాంతమును గొంతవఱకు మరల నిలుపఁజెట్టినది. రామకృష్ణ కవిగారు ౧౯౧౪-వ సంవత్సరమునందుఁ బ్రకటించిన నన్నెచోడుని కుమార సంభవముయొక్క ద్వితీయభాగములో నీపద్యపాఠాంతరమును "రంధ్రవిషయం బునఁ జన జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్"అనిచూపిరి. ఈపాఠభేదమును బట్టి పద్య మీవిధముగా మాఱుచున్నది.

కం. మునుమార్గకవిత లోకం, బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం

గునునిలిపి రంధ్రవిషయం. బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్.

ఈపాఠాంతరము సత్యాశ్రయుని బాధను దొలఁగించి నను ఆంధ్రపత్రిక యొక్క ౧౯౧౧ సంవత్సరపు సంవత్సరాదిసంచికలో బుట్టా శేషగిరిరావు పంతులుగారు వ్రాసిన యీక్రిందియంశమును గొంతపోషించుచున్నది.—

"సత్యాశ్రయునితోఁట్టి చాళుక్యనృపులు ఆంధ్రవిషయమున తెలుఁగు దేశకవితనిలిపి రని కవి వ్రాయుచున్నాఁడు. పయినుదాహరించిన శాసననిదర్శనములప్రకార మిందు జెప్పబడినసత్యాశ్రయుఁడు భారతముచు రచియించుటకు నన్నయను బ్రోత్సాహపరిచిన రాజరాజనరేంద్రు డని యూహింపఁదగు. భారతమందు "సత్యాశ్రయకులతిలక యని రాజరాజవిషయమున వాడబడియున్నది."

మొదటిపాఠమును బట్టి సత్యాశ్రయకులతిలకుఁడైన రాజరాజనరేంద్రుఁడు సత్యాశ్రయుఁడు కాకపోవచ్చును గాని యీపాఠమునుబట్టి చాళుక్యరాజు నిర్వ్యాధకముగా రాజనరేంద్రుఁడు కావచ్చును.

అని వీరేశలింగముగారు వ్రాసిరి. బాగుగాఁ బరిశీలింపఁ దుదకు నన్నెచోడుని కుమారసంభవముకూడ రాజరాజనరేంద్రుని కాలముననే యాంధ్రకవితాసతి జనించిన దని రూఢిగాఁ దెల్పునది యగుచున్నది. శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి వ్రాఁతలవలననే సత్యాశ్రయుని బాధ తొలఁగి పోయి యాతావున రాజరాజనరేంద్రుఁడు ప్రవేశించినాఁడు. నన్నెచోడుని వ్రాఁతనుబట్టియే యాంధ్రకవిత్వము రాజరాజనరేంద్రుని కాలమునఁ బుట్టిన దని తేలుచున్నట్లు వ్రాసిన వారు నాపక్షమునకుఁ బ్రతిపక్షులగు వీరేశలింగముగారే! ఇఁక రామయ్యపంతులవారు వ్రాసినదంతయు నపాస్తమగుచున్న దని బాలుఁడైనను గ్రహించుకొనఁగలఁడు గదా!

మన యీచర్చవలన నేఁటివఱకును నన్నయకుఁ బూర్వమందుఁ బుట్టిన కావ్యము లేవియును గాన్పించుటలే దని తేలుటయే గాక మిక్కిలి ప్రాచీనుఁడగు నన్నెచోడుఁడు మారన కేతన మున్నగువారి వ్రాఁతలవలన నన్నయ్యయే యాదికవి యనికూడ దూషిపడుచున్నది. కావున సత్యరతు లెల్లరును జళుక్యరాజనరేంద్రుని ప్రోత్సాహముచే వాగనుశాసనుం డగునన్నయభట్టారకుని నుండి యాంధ్రకవిత్వము పుట్టిన దని తలంచు టుచితము.

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి.

# ఆంధ్ర సాహిత్యపరిషత్తు.

## దశమవార్షిక సభావృత్తాంతము.

ఆంధ్రసాహిత్యపరిష ద్దశమవార్షికోత్సవము ఆ ౧౯-౨౧-వ సం॥ అక్టోబరు ది. ౩౦-౩౧ జూలై శనివా రాదివారములలోఁ గృష్ణామండలములోని యేలూరుపురమునందలి పురమందిరమున జరిగినది. సభ్యులకును దిదృక్షువులై యితరస్థలములనుండి వచ్చినభాషాభిమానులకును పవరుపేటలోని శ్రీ మోతే వారి సత్ర మనుదివ్యభవనము విడిద కిచ్చిరి. ఈసంవత్సరమున సభాధిపతుల కొఱకు సభ్యులయనుకూలనిరీక్షణమునకు, మఱికొన్ని యితరవిషయములకునై సభాసమావేశము యుక్తకాలమున జరుగకపోవుటచేతను, ఆహ్వానములు కార్యక్రమములు నవ్యవధిగాఁ బంపఁబడుటచేతను రాఁదలఁచినవారికే వచ్చుట కవకాశము చిక్కక పెక్కురు భాషాభిమానులు రాఁజాలరైరి. తత్కాలమునఁ బ్రసిద్ధపురుషుల కనారోగ్యములు మరణములు మనోవ్యథలు పెక్కుకారణములు సభ్యుల కుత్సాహభంగము నొనరించినవి. కార్యక్రమమునందు సూచింపఁబడిన యుపన్యాసకులు పలువురు వచ్చుటకు వీలుకలుగలేదు, కాని, వచ్చినవారిలోఁ బండితులు, విద్యాధికులు, పట్టభద్రులు దమతమవ్యాసములను బహుమనోహరముగాఁ జదివి యుపన్యసించి యుండిరి. సభాధ్యక్షులును దదనుగుణముగ బ్రహ్మశ్రీ శతావధానులు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగా రగుట వారి వాగ్విభవము సభవారి నానందాబ్ధి నోలలాడించుటకు మఱింత కారణమైనది. ఆహ్వానసంఘాధిపతులు కార్యదర్శులు పీ రని తెలియకుండఁగనే రెండుదినముల కార్యక్రమము ఫలముచే ననుమేయమై చక్కఁగాఁ గడచినది. వచ్చినసభ్యులు గడుశ్రద్ధతో నాలకించిరి. అట్టి యవహితత్వమున కుపన్యాసకుల సామర్థ్యమే కతము. వీరు గంభీరోపన్యాసము చేసిరి. వారు మృదుమధురముగ నుపన్యసించిరి. ఆయన బహునిపుణముగఁ జెప్పిరి. సభ మిక్కిలి జయప్రదముగ ముగిసిన దని యనుపాడిమాటలతోఁ బోదు. వారివారివ్యాసములు పరిషత్పత్రికలోఁ బ్రచురింపఁబడును. పాఠకులకుఁ గ్రమక్రమముగా నందఁగలవు.

మొదటిదినమున, సగ్రాసనాధిపతులు పీఠము నలంకరించినపిదప, మోగల్లు కరణముగారగు బ్ర౹౹ శ్రీ అయ్యరాజు తిరుపతిరాజుగారి దైవప్రార్థనముతో సభ ప్రారంభ మైనది. బ్ర౹౹ శ్రీ నందిరాజు చలపతిరావుపంతులుగా రాహ్వానసంఘుపక్షమున స్వాగత మిచ్చి తర్వాత స్వాగతోపన్యాసముం జదివిరి. బ్ర౹౹ శ్రీ కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు సమ్మానసంఘుపక్షమునఁ గొన్ని పద్యములం జదివిరి. బ్ర౹౹ శ్రీ మతుకుమల్లి రఘూత్తమ రాయశాస్త్రిగారు ధ్యానశ్లోకముం జదివినపిదప సగ్రాసనాధిపతిగారు లేచి మితవాక్యములతోఁ దమ వినయమును గనఁబఱిచి కార్యక్రమప్రకార ముపన్యాసకులఁ జదువంబిలిచిరి. విశాఖపట్టనమునుండి బ్ర౹౹ కేతవరపు వేంకటశాస్త్రిగారు రాలేదు. బ్ర౹౹ విస్సా అప్పారావు ఎం. ఏ., గారు ఐన్‌స్టైన్ ప్రకృతిశాస్త్రపద్ధతిఁ గూర్చి యుపన్యసించిరి. బ్ర౹౹ చిలుకూరి నారాయణరావు ఎం. ఏ., గా రుత్తమవిద్యాప్రశంస యొనర్చిరి. శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు భాషాభివృద్ధిం గూర్చి వ్యాసముం బఠించిరి. బ్ర౹౹ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు చరిత్రముం గూర్చి చదివిరి. బ్ర౹౹ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు పెద్దనార్యునికవిత్వతత్త్వ మనువ్యాసమును వారువచ్చుటకు వలను లేక పంపియుండిరి. దానిలోని కొన్నిభాగములను క్రొత్తపల్లి సూర్యరావుగారిచేఁ జదివించిరి. అవకాశముండుటచే సాయంకాలమున శతావధానులు, వేలూరి శివరామశాస్త్రిగారు భాషావిషయకోపన్యాసముం గావించిరి. ఆనాఁడు చదువఁబడిన వ్యాసముల యోగుబాగులు పరిమితోక్తులతో సగ్రాసనాధిపతులు వివరించిరి. మఱునాఁ డుదయమునఁ గార్యనిర్వాహకసభ జరగినది. మధ్యాహ్నము చోడిమెళ్లనివాసులు శ్రీమాన్ నల్లాని తిరువేంగళాచార్యులుగారు దైవప్రార్థనము గావించిరి. అనంతరము బ్ర౹౹ నందిరాజు చలపతిరావుగారు "ఇప్పటియింగ్లీషుచదువు"ను గూర్చి యొకవ్యాసముం జదివినారు. పిదప బ్ర౹౹ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు తద్భవదేశ్యస్వరూపము బ్ర౹౹ ధేరం వేంకటాచలపతి బి.ఏ., గారు "ప్రకృతిశాస్త్రము" విద్వాన్ గరిమెళ్ల సోమన్న ఎం. ఏ, గారు వ్యవహారభాష మ౹౹ కవిరాజు శ్రీవత్సవాయ వేంకటనీలాద్రిరాజుగారు "కాకతీయులు క్షత్రియేతరులా" బ్ర౹౹ వంగూరి సుబ్బారావుగారు "శతకవాఙ్మయము" నను వ్యాసములం జదివిరి. విశాఖపట్టనము నుండి బ్ర౹౹ ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు బళ్లారినుండి బ్ర౹౹ టేకుమళ్ల అచ్యుతరావుపంతులు ఎం.ఏ.,గారు చెన్నపురినుండి బ్ర౹౹ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, నెల్లూరినుండి బ్ర౹౹ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగార

రాలేదు. దొరకనేని వారువారు చదువఁదలఁచిన వ్యాసములను గూడ సంపాదించి పత్రికాముఖమునఁ బ్రకటింపనున్నారము.

బ్ర॥ నందగిరి వేంకటప్పారావుగారు శకటరేఫము నుపయోగము ననుపయోగమును గుఱించి యొక్క పద్యకావ్యము వ్రాసితెచ్చిరి కాని వానిలోని కొన్నింటిని మాత్రమే చదివించుట కవకాశము చిక్కినది. బ్ర॥ భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిగారు నిఘంటువులమీఁదను, ఆంధ్రవైశ్యసమ్మేళనపత్రికాధిపతులు శ్రీమాన్ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులుగారు వైశ్యసారస్వతము మీఁదను చిన్నచిన్న వ్యాసములం బఠియించిరి. బ్ర॥ జయంతి రామయ్య పంతులుగారు పిఠాపురములో జరగుచున్న నిఘంటుకార్యములను గుఱించి కొంతసంగ్రహముగాఁ జెప్పిరి.

సమష్టిని రెండుదినముల జరిగిన కార్యక్రమముమీఁద సభాధ్యక్షులు తమయభిప్రాయమును వ్యక్తపఱిచి వారిసహజవాగ్ధోరణితో సల్లవారినానందమగ్నులం గావించిరి.

సభకు విచ్చేసిన పరిషత్సభ్యుల నితరమహాశయుల నామములం గొన్నింటి నీక్రిందనిచ్చుచున్నారము.

పై ప్రసంగములో వచ్చినవారిని మరల నిందుఁ దెలుపలేదు.

మ-రా-రా-శ్రీ. కొమర్రాజు లక్ష్మణరావుగారు, ఎం.ఏ., చెన్నపురము.
,, యస్. టి. జి. వరదాచారిగారు, ఎం.ఏ, బళ్లారి.
,, జంధ్యాల శివన్నశాస్త్రిగారు, గుడివాడ.
,, విద్వాన్ భమిడిపాటి అయ్యప్పశాస్త్రిగారు, ,,
,, నండూరి శివరావుగారు, ,,
,, కల్లె చిట్టి అబ్బాయినాయఁడుగారు, పూళ్ల.
,, సముద్రాల వేంకటప్పలాచార్యులుగారు, రాజమహేంద్రవరము.
,, లంక భద్రయ్యగారు, తణుకు.
,, ఆలపాటి వేంకటకృష్ణయ్యగారు, అమృతలూరు.
,, కాశీనాథుని వీరమల్లయ్యగారు, ఏలూరు,
,, ములుకుట్ల కొండయ్యశాస్త్రిగారు, ,,
,, ఈదర వేంకటరావుగారు, ,,
,, కాశీభట్ట రామకృష్ణశాస్త్రిగారు, బి.ఏ.బి.ఎల్., ,,
,, మున్నంగి లక్ష్మీనరసింహశర్మగారు, ,,

మ-రా-రా-శ్రీ, ఆ. నారాయణరావుపంతులుగారు, సబుజడ్జి    ఏలూరు.
,,    పిల్లుట్ల ఆంజనేయులుగారు,    ,,
,,    అడవి కొలను భీమేశ్వరరావుగారు,    ,,
,,    బూరెల నారాయణమూర్తిగారు, బి.ఏ.,    ,,
,,    శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరుగారు,    ,,
,,    దాసు గోవిందరావుపంతులుగారు, బి.ఏ.బి.ఎల్.,    ,,
,,    కొమ్ము రామలింగశాస్త్రీగారు,    ,,
,,    పోతుకూచి వేంకటసుబ్బయ్యగారు, ఎం.ఏ.,    ,,
,,    రాయప్రెగడ సంజీవరావుగారు,    ,,
,,    దుగ్గిరాల రామారావుగారు,    ,,
,,    మైలవరపు కృష్ణారావుగారు,    ,,
,,    భావరాజు సుబ్బారావుగారు,    ,,
,,    శ్రోత్రపల్లి సుందరరామయ్యగారు,    ,,
,,    మోచెర్ల సుందరరావుగారు,    ,,
,,    దుగ్గిరాల దేవశాస్త్రిజుగారు,    ,,
,,    సీతంరాజు కేశవరాజుగారు, బి.ఏ.,    ,,
,,    కంచన నాగభూషణమున్నాయఁడుగారు,    ,,
,,    బుద్ధిరాజు శివబ్రహ్మముగారు,    ,,
,,    పోపూరి కామేశ్వరరావుగారు,    ,,
,,    పిసుపాటి రామచంద్రయ్యగారు,    ,,
,,    మానేపల్లి సత్యనారాయణగారు,    ,,
,,    కందుకూరి శేషయాచార్యులుగారు,    ,,
,,    నల్లూరి వేంకటరావుగారు,    ,,
,,    పేట్ల పూర్ణయాచార్యులుగారు,    ,,

మఱియు ననేకులు పౌరమహాశయులు విచ్చేసియుండిరి.

సభకు విచ్చేసిన వారి కందఱకు శ్రీమోతేవారిసత్రములో సమస్త రాజోపచారములు గావింపఁబడినవి. రెండవనాఁటి రాత్రి సత్రములో మతుకుమల్లి నృసింహవిద్వత్కవిప్రణీతమైన చెన్నపురీవిలాసమను పద్యకావ్యము, పుండ్రనిర్ణయచంద్రికా, శ్రీలక్ష్మీనృసింహత్రిశతీస్తోత్రమునను మూఁడు గ్రంథములను గ్రంథకర్త జ్యేష్ఠపుత్త్రులు రఘూత్తమరాయశాస్త్రీగారెల్లవారికి నుచితముగా నొసంగిరి. కొందఱు పండితులకు రాకపోకలు రైలు కైనవ్యయ మీయఁబడినది. రాఁబోవునంవత్సరమునఁ బరిషత్సమావేశము పిఠాపురములో జరగును.

ఆ 1921 సం॥ జూలైనెల 31-వ తేది ఆదివారమునుదయము, ఏలూరిలో మోతేవారి సత్రములో జరిగిన కార్యనిర్వాహకసభలోని తీర్మానములు:—

సభ్యులు.

మ-రా-రా-శ్రీ, మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, అధ్యక్షుఁడు.

1. ,, జయంతి రామయ్యపంతులవారు, బి.ఏ., బి.ఎల్.
2. ,, కొమర్రాజు లక్ష్మణరావుగారు, ఎమ్.ఏ.
3. ,, ఎస్. టి. జి. వరదాచార్యులుగారు, ఎమ్.ఏ.
4. ,, విద్వాన్ భమిడిపాటి అయ్యప్పశాస్త్రిగారు.
5. ,, శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు.
6. ,, సముద్రాల వేంకటప్పలాచార్యులుగారు.
7. ,, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.
8. ,, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు.
9. ,, తల్లాప్రగడ సూర్యనారాయణరా[illegible]గారు.
10. ,, ఈదర వేంకటరావుగారు.
11. ,, కాశీనాథుని వీరమల్లయ్యగారు.
12. ,, చిలుకూరి నారాయణరావుగారు, ఎమ్. ఏ.

— తీర్మానములు. —

1. కార్తిసం॥ర కార్యనివేదనము చదువఁబడి యందఱిచే నంగీకరింపఁబడినది.

2. శ్రీ తం. తేవప్పెరుమాళ్లయ్యగారు, పండిత డి. గోపాలాచార్యులుగారు, శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రిగారును గాలధర్మమునొందినందుకుఁ బరిషత్సభ్యులందఱుఁ బరితాపమునొందుచున్నారు.

3. పరిషదారంభమునుండియుఁ గార్యదర్శిగానుండి శ్రద్ధతోఁ బరిషత్కార్యముల నిర్వహించుచువచ్చిన బ్రహ్మశ్రీ, పురాణము నాగభూషణముగారి మరణము మిగుల శోచనీయమయినది. దీనికై పరిషత్సభ్యులు మిగులఁ జింతించుచు వారి కుటుంబమున కొకసమాశ్వాసనపత్రికను బంపుటకు నిశ్చయింపఁబడినది.

4. శ్రీశ్రీశ్రీ మహారాజాసాహెబ్ మెహర్బాన్ దోస్తాన్ శ్రీమహారాజా శ్రీరావు సర్ వేంకటశ్వేతాచలపతి రంగరావు బహద్దరు, జి.సి.ఐ.ఇ., సి.బి.ఇ., బొబ్బిలిమహారాజావారు దయాపూర్వకముగాఁ బరిషత్తునకు రు 10,000 లు

దయచేసినందుకుఁగాను బరిషత్తువారు సంతోషపూర్వకముగాఁ దమకృతజ్ఞతను శ్రీవారికిఁ దెలియఁజేయుచున్నారు.

5. ఆంధ్రవాఙ్మయచరిత్రము రచించినందుకుగాను మ-రా-శ్రీ వంగూరి సుబ్బారావుగారికి రు 116 లు బహుమానమిచ్చుటకుఁ దీర్మానింపఁబడినది. పరిషత్తులోఁ బ్రకృతము సొమ్ము లేదుగావునఁ బరిషత్సభ్యులందఱు చందాపూర్వకముగా నిచ్చుటకు నిశ్చయింపఁబడినది.

6. దుర్మతిసంవత్సరమునకుఁ బరిషదధ్యక్షులుగా దివాన్ బహదరు మోచర్ల రామచంద్రరావుపంతులు బి.ఏ., బి ఎల్. గారి నెన్నుకొననైనది.

7. మనకు ముస్ముందు లభింపఁబోవు విశ్వవిద్యాలయమునకు సరియైన విధానము నేర్పాటుచేయుట కాంధ్రసాహిత్యపరిషత్పక్షమున—1. దివాన్ బహద్దరు దురిసేటి శేషగిరిరావుపంతులుగారు, 2. జయంతి రామయ్యపంతులుగారు, 3. దివాన్ బహద్దరు కిలాంబి రామానుజాచార్యులుగారు, 4. కొమర్రాజు లక్ష్మణరావుగారు, 5. చిలుకూరి నారాయణరావుగారు, 6. కట్టమంచి రామలింగారెడ్డిగారు, వీరితో నొక యుపసంఘము నిర్మింపఁబడినది.

8. ఈ క్రిందివిధముగాఁ బరిషత్తునకు దుర్మతిసంవత్సరమున నాయవ్యయములు నిర్ణయింపఁబడినవి.

| 1. ఆయము రు. 14450-0-0. | రు. | అ. | పై. | 2. వ్యయము రు. 5420-0-0. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|---|
| ఉద్ధారకులవలన . . | 10000 | 0 | 0 | జీతములు . . . . . | 1500 | 0 | 0 |
| పోషకులవలన . . . | 2000 | 0 | 0 | ప్రయాణవ్యయము . . | 200 | 0 | 0 |
| యావజ్జీవసభ్యులు, సాధారణ సభ్యులు . . . | 1000 | 0 | 0 | ఆడిటరుకు . . . . | 50 | 0 | 0 |
| | | | | అద్దె . . . . . . | 420 | 0 | 0 |
| పత్రికచందాలు . . | 200 | 0 | 0 | సామానులు . . . . . | 100 | 0 | 0 |
| పుస్తకవిక్రయము . . | 200 | 0 | 0 | కాగితములు . . . . . | 100 | 0 | 0 |
| పుస్తకప్రకటనమునకు . | 200 | 0 | 0 | పుస్తకభాండాగారము . . | 600 | 0 | 0 |
| బ్యాంకివడ్డి . . . | 850 | 0 | 0 | పత్రికకు . . . . . | 1200 | 0 | 0 |
| | | | | ఇతరవ్యయము . . . | 250 | 0 | 0 |
| | | | | పుస్తకప్రకటనము . . . | 1000 | 0 | 0 |
| | 14450 | 0 | 0 | | 5420 | 0 | 0 |

# పరిషత్పుస్తకభాండాగారము.

## 1. అధ్యాత్మరామాయణము. గ్రం. సం. ౩౮౨౩.

ఇది యొకవేదాంతరామాయణము. ఆఱుకాండలు మాత్రము గలవు. పరశురామపంతుల లింగమూర్తికవి శిష్యుఁడును దత్తనయుఁడునగు రామమూర్తికవిచే మొదట సంస్కృతాధ్యాత్మరామాయణమునకుఁ దెనుఁగుచేయఁబడినట్లు

మ. అని బుద్ధిం దలపోసి మద్గురుఁడు ము న్నధ్యాత్మరామాయణం
బనుగీర్వాణపురాణ మెవ్వరిలలో నాంధ్రంబుగాఁ జేయలే
దని చెప్ప న్విని యుంటిఁ గాన నది నే నాంధ్రంబుగాఁ బూని యే
ఘనుఁ జేతత్కృతినాథుఁడంచు మదినాకాంక్షించి యున్నంతటన్

అను పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది. కోటమరాజు భాస్కరమంత్రి తనూభవుఁడు నాగయామాత్యుఁడు రచించిన ౭ కాండముల యధ్యాత్మరామాయణ మొకటి యున్నది. ఇం దేది మొదటిదో తేల్పవలయును. ఒకరిసంగతి యొకరికిఁ దెలియకుండిన నుండవచ్చును. నాగయామాత్యుని గ్రంథములోఁ గృత్యాదిపద్యములు లేవు. పరిషత్పుస్తకభాండాగారమున నది ౨౦౨౪ సంఖ్య గలది. దానిని ముందు చర్చింపవచ్చును. రామమూర్తికవిని బొరకు లిదివఱకెఱుంగుదురు. ఈతనిది యాశ్వలాయనసూత్రము భారద్వాజసగోత్రము పరశురామపంతుల వెంకన్న వీరికూటస్థుఁడు. ఈయన యిల్లాలు లింగాంబ. వీరి తనయుఁడు రామన్న, ఈతని మగువ తిమ్మాంబ, ఈదంపతులకు నారయ లింగయ, వెంకయ యనుముగ్గురుసుతులు. వీరిలో నడిమివాఁడే రామభక్తుఁడగులింగమూర్తి యనులింగన. తండ్రియే గురుఁడుగ మనకవి యంబాలరామోపాసనము చేసెను. ఇక్కవి తల్లి యిందుర్తి యన్నయ్యమంత్రి కొమరిత లింగమ్మ. ఈగ్రంథమునం దీతసినియమ మిట్లున్నది.

కం. పలికెడిది రామకథ యం,దలవడునది రామతత్త్వ మందుకు నాచా
ర్యులు కృతిపతి యైయుండఁగఁ, గలుగదె మత్కృతఫలంబు గాన రచింతున్.

మ. కథ సంక్షేపము రామతత్త్వము యనేకంబందు నేనిప్డు దా
కథవిస్తారముసేయఁ బూర్వకవులే కావించి రట్లాటఁ ద

త్కథయుం దత్త్వము నెట్లుసంస్కృతవచోక్తిం బట్టులాంధ్రింపఁగా
గథనూత్నం బసమర్థుఁ డీతఁ డని సత్కావ్యజ్ఞు లెగ్గింతురే.

పై కందపద్యమును బట్టియును

మ. ధరలో సద్గురుమూర్తికంటె ఘనుఁ డేధన్యుండు సిద్ధించునా
హరి సాక్షాద్గురుఁడంచుఁ జెప్పె స్మృతి మున్నట్లాట నేతత్కృతీ
శ్వరు నాచార్యుని జేసి చెప్పుటలు భావ్యం బంచు నాస్వప్నదృ
ష్టరమాధీశుఁడు దెల్పఁ గంటి మనదృష్టం బింక సామాన్యమే

అను పద్యముంబట్టియుఁ దనగురునికే యీకృతి యంకిత మొనర్చినాఁ డని తెలిసినది.

గద్యము. ఇది శ్రీగురులింగమూర్తిచరణకమలసేవావిధేయ శ్రీరామమంత్రో పాసనాప్రకారజ్ఞానధౌరేయ స్వస్వరూపానుసంధానలక్షణభాగధేయ సజ్జన గేయ పరశురామపంతుల రామమూర్తినామధేయ ప్రణీతంబైన యధ్యాత్మ రామాయణం బను వేదాంతకావ్యమున— మొదటిపద్యములు, మఱికొన్ని యితరపద్యములును—

శా. శ్రీమచ్ఛిష్టయుఁ డాద్యుఁ డవ్యయుఁడు ధాత్రీభారముం బావ మా
యామర్త్యాకృతి నర్కవంశమున రామాఖ్యన్సురల్ వేఁడఁగా
భూమిం బుట్టి సురారులం దునిమి దిక్పూర్ణస్థిరాపారకీ
ర్త్యామోదంబు విధించి బ్రహ్మ మగు సీతారాములం గొల్చెదన్.

చ. పరతరజన్మకర్మగుణభావము లొందక యొప్పు నప్పరా
త్పరునకు జన్మకర్మగుణభావము లొందఁగఁ జేసి రాఘవే
శ్వరుఁ డితఁ డేనుపత్ని నని సన్నిధి నుండెడు మాయఁ దానయై
నెరసిన దివ్యతేజ ధరణీజ మముం గరుణించుఁ గావుతన్.

చ. అతఁ డిట మున్ను భూమిభరమాఁపుటకై విధి వేఁడ మీకు దం
పతులకు మీగృహంబున శుభస్థితి నుద్భవమొందెఁ బూర్వ మా
శతధృతి నందనుండగు ప్రజాపతికశ్యపుఁ డంద్రు నిన్ను నీ
సతి యదితి ప్రవర్ధితయశస్విని నిర్జరమాత చూచినన్.	బాలకాండము.

చ. గృహము జగత్త్రయంబు సితకృష్ణరజోగుణయుక్తశక్తినీ
గృహిణి తదీయరూపగుణకీలితులై యుదయించు తత్ప్రజా
మహముఖులెల్లఁ దావకకుమారవరేణ్యులు గాన నీవు త
ద్గ్రహణముచేగృహస్థుఁడవు గావె రఘూత్తమ బుద్ధినెంచినన్. అయో. కాం.

వ. శ్రీరామతత్త్వస్వరూపం బంతయుఁ బ్రస్ఫుటంబుగా సంక్షేపంబు చేసి పార్వతీదేవికుపదేశించె నమ్మహాదేవి సంతోషించి యనేకనమస్కారస్తోత్రంబులు సలిపె నిట్లయ్యనాదిదంపతు లన్యోన్యసంభాషణంబుల రామబ్రహ్మానంద రసమగ్నులై సుఖం బుండి రంత.

ఈవచనమును బట్టి యుద్ధకాండమువఱకే కవి తెనిఁగించి విడిచె నని తోఁచుచున్నది. కాని యంతమునందలి "యంత" యనునది యేడవకాండ మును గలదేమో యని భ్రమపెట్టుచున్నది.

రక్తాక్షి సం॥ జ్యేష్ఠ బహుళ ౫ గురువారమువఱకు వ్రాయఁబడిన ౨౧౪ పుటల గ్రంథము.

2. భగవద్గీతాశాస్త్రము గ్రం. సం. ౪౦౧౫.

ఇది నరహరికవిచే రచియింపఁబడినది. ఇందు మొదట భగవద్గీతల శ్లోకమును బిమ్మట దానికిఁ బద్యమును గలదు. ఈకవి యార్వేలవంశములో హారితసగోత్రజుఁడు. ఇతనివంశములోఁ బెద్దకేశవయ్య, ఈతనియాలు తిమ్మాంబ, వీరియిరువురకు వల్లభయ్య జనించెను. ఈయనభార్య యాదెమ్మ. వీరితనయుఁడు ఔబళయ్య, ఔబళయ్య భార్య లక్ష్మి. ఈదంపతులకు నరసయ్య పుట్టెను. నరసయ్యపత్ని తిరుమలదేవి. ఈయిరువురకు నళఘురయ్య జనించెను. ఈతఁడు ముగ్గురుభార్యలను బెండ్లియాడెను. ఈముగ్గురలో హారియమ్మ పెద్దది. ఈమె సుగుణసంపదకు సంతసించి తాను దరింపవలయు ననునూహతో నీకవి యామె గర్భమున జనన మొందినాఁడఁట. తాను సప్తసంతానములు నిర్మించినట్లు తెల్పుకొన్నందున నీతనికిని గొడుకులు కలరనుట స్పష్టము. నన్నయ తిక్కనలు భారతములో దీని తత్త్వము తెలిసికొనక మోసపోయి పదార్థమును మాత్రమే గ్రహించి రనియుఁ వారిలో

సీ. సొంపొప్పఁ దిక్కనసోమయాజి యు మున్ను బాగుగాఁ దెనిఁగించె భారతంబు
నాభారతములోని యర్థంబు గీతలు తెనిఁగించ కిడిచెను తెలివిచేత॥

అని యొకకారణము చెప్పి

సీ. ఆత్మసంభవుఁడైన హారితు నబ్జజుఁ జూచి యతిప్రేమచేఁ బిల్చి యనియె వేడ్క
నాంధ్రభాషలచేత నమరె భారతమంత గీతలఁ జెప్పరే కేవలంబు
గ్రంథపూరితంబు కావలసున్నది యాత్మశుద్ధియగును నాత్మఁ దెలియ
మాఘ బుద్బవమంద ముంథటఁ గలవారు వారికి శ్రేయస్సు వచ్చునట్లు

తెనుఁగు సేయంగనగు గీతఁ దేటగాను,
ననుచు నానతి యీయఁగా నామహాత్ము
తనదు యంశంబు నేఁగానఁ దలఁచి నన్నుఁ
బలికె నొకమాట దయచేత భద్రముగను.

శా. వత్సా గీతల నంధ్రభాషఁ జెపుమా వాత్సల్యమా నాకు నీ
వుత్సాహంబున భూమియందుఁ బొడమిం దొక్కింత లేకుండఁ బ్రా
పత్సందోహము దోలి విష్ణుపదముల్ భవ్యంబుగాఁ బొందుమా

అని తనగోత్రకర్త సెలవిచ్చెననియు నక్కాలంబునఁ దిక్కనసోమయాజి నిర్వచనముగ నుత్తరరామాయణము చెప్పినట్లు నేనిందు వచనములు లేకుండ రచింతు ననియు నుడివియున్నాఁడు. కవిత్వశైలి పైపద్యములంబట్టి యే తేటపడఁగలదు.

శ్లో॥ అత్రశూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః॥

కం. ఆసైన్యములో నధికులు, వాసవి వాయుజులసముల వక్కాణించెన్
భాసురముగ వివరించెదఁ, గాశీవిభు ప్రముఖులైన గర్వితబలులన్.

శ్లో॥ ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చిదేనం ఆశ్చర్యవద్వదతి తథైవాన్యః
ఆశ్చర్యవ చ్చైన మన్యః శృణోతి శ్రుత్వా ప్యేనం వేద న చైవ కశ్చిత్॥

సీ. ఆత్మనొకానొకం డాచార్యునుపదేశమున లెస్సచూచును మునముచేత
నాశ్చర్యమనుచును నాత్మలోఁదలపోసి నిశ్చయింపఁగలేఁడు నేర్పుచేత
సర్వగతంబునై సరసమౌ నానంద భావము లౌకికప్రజ్ఞచేత
జాలంబునంటిది సారెఁ జెప్పఁగరాని దని శిష్యులతోడను ననియెఁ బ్రౌఢ
చోద్యకరమను లెస్సగఁ జూడలేఁడు,
ఎలమినెవఁడేని బాగుగాఁ దెలిసి వినుచుఁ
జెప్పఁ జూచుచు వినుచుండి చెప్పుచుండి,
త్రిపుటి సేయక యాత్మను దెలియలేఁడు.

మొదటిపత్రములు రెండు విఱిగిపోయినవి పద్యములు పూర్తిగా దొరకవు.

గద్యము—ఇది శ్రీనారసింహకరుణాకటాక్షవీక్షణ జేగీయమాన వైవస్వతవర ప్రసాదలబ్ధానురాగ సద్బుధేంద్రపాదారవిందమకరందపానావగాహన మానసోత్సేకపారాయణపాండిత్య నరహరినామధేయప్రణీతంబైన పరాశరాత్మజ ముఖోద్భూతంబై శ్రీమహాభారతోపాఖ్యానంబగు భీష్మపర్వంబున ననేక శతసహస్రసంహితార్థసారంబై యుపనిషద్రూపంబై బ్రహ్మవిద్యయై యోగ

శాస్త్రంబగు భగవద్గీతలను మహాప్రబంధంబునందుఁ గృష్ణార్జునసంవాదం
బున నాత్మకర్మజ్ఞానయోగో నామంబున ద్వితీయాశ్వాసము.

గ్రంథము పూర్తిగా లేదు. ౬౮ పత్రములు మాత్రమే కలవు. శిథిల
మయినది.

ఆంధ్రశబ్దచింతామణి గ్రం. సం. ౪౦౯౫.

(బాలసరస్వతీవ్యాఖ్యానసమేతము.)

ఇది నన్నయభట్టవిరచిత మగునాంధ్రశబ్దచింతామణి యను తెనుఁగు
వ్యాకరణమునకు, ఎలకూచి బాలసరస్వతికవి రచియించిన వ్యాఖ్యానయుత
మగుగ్రంథము. స్వల్పముగా నున్న యిద్దాని మొదటిపద్యము లితరగ్రంథము
లలోఁ గనఁబడుట లేనందున నిం దన్నిటిని వరుసగా వ్రాయుచున్నారము.

ఉ. శ్రీకరశాఖమై ద్విజనిషేవితమై సుమనప్రజీవనం
బై కలధౌతసుందరమహాచ్ఛదమై సుమసారవద్ద్యుతి
ప్రాకటమై ప్రశస్తపదపల్లవమై యలరారునాశ్రితా
నీకఫలప్రదంబు హరి నిర్జరశాఖి సమాశ్రయించెదన్. ౧

సీ. చిన్నిచెందొవవిందు కన్నె గేదఁగిఱేకు దోఁపిన [illegible]దప్పుఁ దుఱుముతోడ
సరసదూర్వాశలాంకురగుచ్ఛకచ్ఛాయ లీనునిద్దం[illegible]ల్ల్మునితోడఁ
గరుణారసమరంద భరసంభృతమ్ములై తనరు నేత్రారవిందములతోడఁ
గాలాహిక్రియ నభక్తజనంబులకు భయోత్పాదియౌ నభయహస్తంబుతోడ
హృదయమునఁ గానిపించి యభీప్సితప్ర, బంధశబ్దార్థవిజ్ఞానభవ్యభక్తి
యొసఁగుఁ గావుత దల్లి భక్తౌఘదుడిత, లావి దక్షిణకాళికాదేవినాకు. ౨

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుఁ జేసి మున్నొక్కనాఁడు విద్యానగరిలో నచిం
త్య కావణోపాగమ స్నేహసాహచర్యుండగు శివయోగివర్యుచే దైవచోదనం
బ్రాప్తమైన యంధ్రశబ్దచింతామణి గ్రంథంబు లోకోపకారార్థంబుగాఁ
డీకఁగావింపం గోరి నెమ్మనంబున. ౩

ఉ. ఏమిమహాద్భుతంబది హరీహరి యెక్కడియంధ్రశబ్దచిం
తామణిఫక్కి యెక్కడి మతంగనగంబు యుగాది సంభవుం
డై మని చన్న నన్నన మహాకవి యెవ్వఁడు సిద్ధుఁ డెవ్వఁ డా
హా మదగణ్యపుణ్యనముదగ్రతఁ జేకుఱెఁ గాదె యిన్నియున్. ౪

చ. ఇలఁ బ్రజ్ఞాధికు లౌకవుల్ మునుపు లేరే వారు వ్యాఖ్యానక
ర్తలు గానోపరె పెక్కువత్సరము లంతర్యాతమై యున్నయా

తెలుఁగువ్యాకరణంబు నాకొనఁగెఁ బ్రీతిం డీక గావింపు మం
చలసిద్ధుండు మదిష్టదేవత విరూపాక్షుండు నిక్కంబుగన్. ౫

వ. అని గణుతించి లోకోపకారసుకృతికీర్తిలాభవితర్కంబునఁ బ్రహర్షించి యాంధ్రవ్యాకరణ భాష్యనిబంధనోత్సుకుండ నై యం దాది నస్మచ్చరిత్ర మభివర్ణించెద. ౬

సీ. స్థిరకీర్తి యెలకూచి తిప్పనార్యుఁడు గాంచె శుచిశీలు వల్లభ సోమయాజి
నతనికిఁ దిప్పన్న యజ్ఞన్న యు ననంగ సుచరిత్రు లిద్దఱు సుతులుపుట్టి
రాతిప్పనకు భైరవన్న నన్నయ నాఁగ నలఘులిద్దఱు తనూజులు జనించి
రాభైరవునకు నొజ్జరతిర్ధలయ్య రామనయుఁ జిట్టపయు సూరనయుఁ గల్గి
రాతిరుమలేంద్రుఁ డళియరామానసీశ, దత్తయెడవిల్లిముఖ్యసద్గ్రామహేమ
చామరచ్ఛత్రపల్యంకికామణీవి, భూషుఁడై వైదుషీస్ఫూర్తిఁ బొలుపుమించె.

ఉ. అత్యనఘుండు రామఘనుఁ డాత్మజులం గనియెన్ శుచిత్వ సాం
తత్య గభీరభైరవుని నాగన నప్పన రామధీమణిన్
ధృత్యమరాద్రి భైరవమనీషికిఁ గల్గిరి సత్కుమారు లా
దిత్యుఁడు కృష్ణసత్కవి సుధీజనవందితుఁ డబ్బనార్యుఁడున్. ౮

గీ. పాకనాటి సకలపండిత కవిజనా, చార్యుఁడైన కృష్ణసూర్యవర్యు
నకును లక్ష్మమాంబికకు నేను నాదిత్య, కవియుఁ గల్గితిమి జగన్నుతులము. ౯

సీ. భాష్యాది బహుశాస్త్ర పరిచయోదాత్తుండఁ గౌముదీనాటకకావ్యకవిని
భాషావివరణాఖ్య భవ్యశాస్త్రకరుండ బాహటస్థాననిబంధనుండఁ
జంద్రాపరిణయాది సత్కృతిస్రష్టను విప్రవామనపురాణప్రబంధ
భ్రామరీగీతప్రబంధౌఘకర్తను దక్షిణకాళికాతంత్రచణుఁడఁ
బ్రకటరాఘవయాదవపాండవీయ, నామకశ్లేషకవితాప్రణామకుండ [నేను.
ననఘ కౌండిన్యగోత్రుఁడ నఖిలసుకవి, తాస్వతంత్రుండ బహుకళాధరుఁడ

వ. ఆంధ్రశబ్దచింతామణిఁ దెనిఁగించెద నిది తొల్లి సకలకవితాప్రవర్తకుం డగు శబ్దశాసనుండు సకలకవిహితంబుగా యథోచితసూత్రగర్భితంబు లగునార్యావృత్తంబులఁ బంచపరిచ్ఛేదకంబుగా సమకట్టె నేను నానేర్పుకొలందిఁ దత్సూత్రవిభాగంబును దత్ప్రమేయవివరణంబును దదుదాహరణస్వరూపంబు నాంధ్రమయగద్యపద్యంబుల నేర్పరించి నాయాత్మదేవత యగునంబాదేవి కర్పించువాఁడఁ దదనుక్రమం బెట్టిదనిన. ౧౧

ఇంకలి ౧౦-వ పద్యమును బట్టి యీకవిరచించిన గ్రంథములలో నీవ్యాఖ్యానము రాఘవయాదవపాండవీయమునకుఁ బిదప రచియించిన ట్లును రాఘవయాదవపాండవీయములోని పద్యమునుబట్టి యాగ్రంథమునకుఁ బూర్వమే యిది రచింపఁబడినట్లును గనఁబడుచున్నది. ఈతనినివాసము కృష్ణా మండలములో నని చెప్పినాఁడఁట. శ్రీవీరేశలింగముపంతులుగారు గోదావరీ మండలములోనివాఁ డని తలంచిరి. ఇతఁడు తనతండ్రి "పాకనాటిపకలపం డిత" యను పై ౯-వ పద్యములోఁ బాకనాటివాఁ డని సూచించినాఁడు. కాని వీనియన్నిటికంటెను ౭-వపద్యములోనిఁ దనపూర్వుఁడగు తిరుమలేంద్రుఁ డళియ రామరాజదత్తయెడవల్లిగ్రామనిలయుఁ డని వ్రాయుటచేతనుఁ దనకృతులను నైజా ములోని ప్రభువులకే యంకితమిచ్చుటచేతను దనయిష్టదైవము విరూపాక్షుఁ డని ౫-వ పద్యములోఁ జెప్పుటచేతను దనకీవ్యాకరణము మతంగపర్వతము మీఁద సిద్ధునివలన లభించిన దనుటచేతను నీతఁడు తప్పక విజయనగరపరిస రమువాఁడే యని యూహింపవలయును.

భాగవతము - షష్ఠస్కంధము గ్రం. సం. ౩౯౪౧.

భాగవతములో సున్నసింగరాజు షష్ఠస్కంధముకంటె నిది వేఱైనది. శిథిలమైన తర్వాతఁ దెనుఁగుభాగవతమును నారపరాజు మొదలైనవారు పూరిం చిరి గదా, యిది పోతరాజు రచించినదే కావచ్చును, ఈభాగము మాత్ర మెవ్వరియొద్దనో మూలభాగవతము శిథిలము కాకపూర్వము జాగ్రత్తచేయఁ బడినది కానోవు నని గద్యముచూచి భ్రమపడితిమి. కవుల శృంగారషష్ఠమేమో యనిత్రొక్కులాడితిమి. వాస్తవమింతకు పూర్వము తేటపడలేదు. శైలినిబట్టి పోతరాజుది కాదని నిర్ణయించిరి, గాథనుబట్టి శృంగారషష్ఠములోనిది కాదని నిశ్చయించిరి. ప్రత్యక్షప్రమాణముచే సింగరాజుది కాదని తేల్చిరి. మఱి యిదియెవ్వరిది? అనుప్రశ్నకు సమాధానము రావలసియున్నది. పరిషత్తులోని యీపుస్తకములోఁ గృత్యాదిపద్యములు లేవు. కన్యాకుబ్జపురవర్ణనము, అజా మిళోపాఖ్యానమునుండి మాత్రముకలదు. సింగరాజుప్రణాళికకు విరుద్ధమైనది సంస్కృతమూలమునకు సమీపముగానున్నది, ఎవ్వరి నడిగినను నిజము తెలిసి నది కాదు. ఈనడుమ దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోని కీషష్ఠస్కంధప్రతి యొకటివచ్చినదఁట. అందు స్పష్టముగా నీస్కంధము హరి భట్టువ్రాసిన ట్లున్నదఁట. దానిలోఁ గృత్యాదిపద్యములును గలవు కాని యది పరిషత్పుస్తకముకంటె శిథిలమైనదఁట. నలువురతోపాటు శిథిలభాగములను

బూరించుట కేహరిభట్టును గొంత ప్రయత్నము చేసియున్న ట్లింతకుమున్ను మన మీతని యేకాదశద్వాదశస్కంధములు చూచియున్నారము గదా. ఈ కవి రచించిన వరాహపురాణములోఁ గాని మత్స్యపురాణములోఁ గాని భాగవతమునందలి షష్ఠస్కంధాదులను బూరించినట్లు చెప్పికొనటందునఁ బైరెండు పురాణములకుఁ దరువాత నీస్కంధము వ్రాసియుండును. ఈస్కంధాదుల లోను బైపురాణములు చెప్పినట్లును గనఁబడుపలేదు. లేకున్నను అప్పకవి కీతనిగుఱించి తెలియకున్నను భావసలనుబట్టి యిటీవలివానింగా నెన్నరాదు. పోతరాజు కాలమునకు సమీపమున నారపరాజు సింగరాజాదులతో సమకాలికుఁ డనుటన్యాయము. సింగరాజాదుల కీతనిసంగతి తెలియకపోవచ్చును. ఇతనికి సింగరాజు వృత్తాంతము తెలియకపోవచ్చును. తెలిసినచో నిరువురు నొక్కపనికే ప్రారంభింపరు. కాలనిర్ణయమున నీతని గ్రంథములలో నాధారము లేకపోలేదు. కొలిపాక యెఱ్ఱన్నసడిగినఁ జెప్పును. ఆరెండవప్రతిని జూచికాని యేమియు నిర్ణయింపవీలులేదు. ప్రస్తుతము సింగరాజు పద్యములు నీపుస్తకములోఁ గొన్ని చూపి విడుచుచున్నారము.

సీ. నరనాథ వినుము కన్యాకుబ్జపురమునఁ గలఁడు బ్రాహ్మణుఁ డజామిళుఁడనంగఁ
బాతకుం డతులనిర్భాగ్యుం డనజ్ఞుఁడు నష్టదశాచారి కష్టరతుఁడు
జూదంబులందు దుర్వాదంబులందును శౌర్యంబునందు మచ్చరము గలిగి
తొ త్తాత్మపత్నిగా మత్తుఁడై వరియించు కొడుకులఁ బదుగురఁబడసి చాల
మోహజలధిలోన మునిఁగి ముచ్చటదీఱ, బాలలాలనాదిలీలఁ దగిలి
పెద్దకాల మతఁడు పెంపార సుఖియించి, ఫలితమెల్ల నదలి పతితుఁ డయ్యె.

భాగవతములో - సింగరాజుపద్యము.

సీ. తర్కింప వేదశాస్త్రపురాణసహితుండు సత్యమార్గంబున జరుగువాఁడు
అశ్రాంతమును గృహస్థాశ్రమోపేతుఁడై సర్వసమత్వంబు జరుపువాఁడు
బంధుమాతాపితృభక్తి సంపన్నుఁడై సంతతదాన ప్రశస్తుఁడగుచుఁ
బరకామినీసంగపరిచయరహితుండు విష్ణుపదధ్యాననిశ్రుతుండు
ధర నజామీళుఁ డనుపేరఁ బరఁగువాఁడు,
భూసురోత్తమతనయుండు పుణ్యమూర్తి
యొక్కనాఁ డతఁడు దైవప్రయుక్తుఁ డగుచుఁ
దండ్రియానతి వడసి సంతసముతోడ. క్రొత్తపుస్తకములోనిది

గీ. మోము జేవురింప ముడివడ బొమదోయి, చూపువెంట మంట నుడిగొనంగఁ
బెదవులదరఁ బండ్లు పెటపెటఁగొఱుకుచు, దక్షుఁడాగ్రహించి తపసిఁబలికె.

చ. నెఱయఁగ సాధురూపమున నీవతిబాలుర కాత్మజాలికిం
గఱకున భిక్షుమార్గ మగుకందువ సెప్పితి వేల ధూర్తవై
మఱుఁగక యుండనచ్చునె కుమారుల నీదురితంబు వొందని
న్నొఱలఁగఁ ద్రోతు నాదుసమదోగ్రమహోగ్రమహాశాపవహ్నులన్.

వ. . . . ఇట్టిపాతకంబున భాగవతోత్తములలో లజ్జావిహీనుండవై యశో
హానిం బొందితి . . . లోకసంచారివైన నీకు నేలోకంబున నునికిపట్టు
లేకుండుఁగాక యని నిర్దయుండై శాపంబిచ్చె . . .

సింగరాజు షష్ఠస్కంధము.

వ. . . . . దక్షుండంతయు నెఱింగి నారదుం గని పుత్త్రశోకజనితంబైన
రోషంబున నిట్లనియె.

చ. వినుము దురాత్మ నారద వివేకవిహీనుఁడవై ఋణత్రయం
బనువునఁ దీర్ప నేరని మదాత్మజుల న్సుకుమారదేహులం
గనుఁగొని నీవు దుర్మదవికారసమేతుఁడవై రయంబునన్
మునుకొని భిక్షుధర్మచయముం బ్రకటించిన యంత మత్సుతుల్

క. ఘనమగు మద్వాక్యము గై, కొననొల్లక కార్యమెల్ల గొల్పఱిచి తుదం
జనిరవ్యయపదమునకున్ . . .

క. కోపం బణఁగదు నాకిఁక, దీపించెను శోకవహ్ని ధృతిచెడి చెదరెన్
శాపం బిచ్చెదఁ బట్టుము, పాపాత్మక సకలలోకపరివ్రాతచరితా.

వ. అని మఱియును.

గీ. ఇక్కడక్కడ ననక యెచ్చోటనైనను, సంచరించు నీకు జగములోన
నిలయమైన చోటు నేమాత్రమైనను, దివిరి నిలువలేక తిరుగుఁగాత.

వ్రాతపుస్తకములోనిది.

# గ్రంథస్వీకారము.

1. పౌండరీకమాహాత్మ్యము:—ఈమనినివాసులు మ-రా-శ్రీ, అత్తలూరి సూర్యనారాయణగారిచేఁ బాండురంగమాహాత్మ్యమునుబట్టి సంక్షేపముగా వచనరూపమున వ్రాయఁబడినది. ౮౨ పుటలుగల చిన్నపుస్తకము. స్ఫుటమైన యచ్చు. సంస్కృతాంధ్రపదజాల మిందు సమానముగా వాడఁబడినది. శైలి మంచిది, భాష సలక్షణమైనది. సంగ్రహముకావునఁ బుండరీకుఁడు విష్ణుస్తోత్రము చేసినభాగము దశావతారాదికము, వర్ణనలు నిందుఁ దెచ్చుటకంటె దానిమాని కథాభాగమును గొంత విరివిగాఁ జెప్పియుండవలసినది. మఱియు గగనమధ్యా, చంద్రవదనా, గిరిజా, సింహమధ్యా, మేనకాత్మజా, మంజువాణీ, అపర్ణా, హైమవతీ యని మాటిమాటికి శివుఁడు చెప్పుట పార్వతి వినుటయును గాకుండ నొకకథక్రిందవ్రాసి యిట్లని శివుఁడు గౌరికానతిచ్చెననిసం జాలదా సంగ్రహార్థము నిగమశర్మాదుల కథకొంత వ్రాయఁగూడదా యని కథాలోలుపులకుఁ దోఁపవచ్చును. లోకము భిన్నరుచి గలది. మన యిష్టముచొప్పున నే మార్పు మనినఁ గవికి స్వాతంత్ర్యమెక్కుడిది. భక్తులచరిత్రము మాహాత్మ్యములో నంత ర్భాగమే. లోకులకు రెండు నొక్కచోఁ జదివినపుడే మఱింత యానందము. దీనివెల, ౦-౮-౦ లు. ఈగ్రంథమును సుగుణమణియుఁ గవిగారియొద్దనే గుంటూరుజిల్లా, యీమనిలో దొరకఁగలవు.

2. ప్రథమపుండరీకము:—చిన్న పద్యకావ్యము. "మోడర్న్ రివ్యూ" లో నొకసారి ప్రకటింపఁబడిన "ది ఫస్టు లోట"స్సను కథకుఁ దెనుఁగు పద్యములు. మ-రా-శ్రీ, యాలేరు వేంకటరావుగారిచే రచియింపఁబడినది. ఆంధ్ర సాహిత్యపరిషదంబకుఁ గృతియీయఁబడినది. ఇక్కవిగారి యింటిపేరు వద్దిరాజు వారు. కాని దేశాచారముగ గ్రామనామమును (యాలేరుపల్లె) వాడుకచేసి కొనుచున్నారు. వీరు తొలుత, పోలీసు ఇనస్పెక్టరుగానుండి భాషాభిమానము చే నుపాధ్యాయపదవిని గైకొన్నారఁట. కావుననే మ॥ పి. లక్ష్మీనరసు బి.ఏ., ఎల్.టి.గా రింగ్లీషుపీఠిక వ్రాసిరి. ౩౬ పుటలు. ౧౮౦ నానావిధపద్యములతో నిండినది. సత్త్వగుణప్రధానమైన చిత్తవృత్తి శ్రేయోదాయకమగునను విషయ మీకథయం దంతర్భూతమైయున్నది. మూలకథను వీరెట్లు మార్పఁగలరు?

మూలములోనే, యడవిలోఁ గిరాతి బిడ్డను గనిచచ్చుట, దిక్కులేనిబిడ్డను బిడ్డ పోయినలేడి కొనిపోయి పెంచుట, చీఁకట్లలమిన యరణ్యములోఁ బుట్టి పెరిఁగిన యాబిడ్డ కళారేఖా నామాంకితయై వెలయుట, ఇత్యాదులు కొందఱకు మన స్సునకెక్కననుకొందుము. లేళ్లు పెంచిన బిడ్డకు మాటలెట్లు వచ్చినవి, తల్లిపోయి నఁ దండ్రియేమయినాఁడు, కులమువారే లేరా. యౌవనమంకురించిన పురు షునిజూచి మోహించినదఁట! అంతవఱకు మృగములెట్లు పెంచినవి. నీళ్లలోఁ దననీడనే కాని రెండవమనుష్యరూపము నెఱుఁగదఁట. అట్టిది యొకసుందరిం జూచి "నీవెవ్వతెవు చెపుమ" యని యడిగినదఁట. "కడసారి పెళ్లాము మా యమ్మా కందిచేలోకన్నాదీ ఉలవాచేలో వుగ్గోసిందీ భాగ్యపాటిగెడ్డపెద్దమ్మ పా లోసిపెంచింది" అని చిన్నబిడ్డలు చెప్పుకొనుకథవంటిదిగాని సత్త్వరజస్తమో గుణములను దెల్పుటకుఁగ్గాఁ జక్కఁగాఁ గల్పించిన కథగా లేదు. విమర్శచేయఁ బోయినచో నొకచో "అనయము వనదేవతల దీవనలఁ జేసి" యని లేదాయని సరిపుచ్చుకొనఁదగును. కావున మూలకథను వదలుఁడు. వేంకటరావుగా రుపాధ్యాయులు గావునఁ జక్కని వారిభాషాపరిశ్రమము వ్యాకరణజ్ఞానమును వేఱుగఁజెప్ప నక్కఱలేదు. కాని కవిత్వపుఁదీఁగ నిగ్గను గొంత కష్టచ్చునఁ దీయవలసియుండు నని వారి నెఱుఁగనివారము | రయంబునన్ యంత మత్సుతుల్ ముబట్టి యన సాహసించుచున్నాము. కొన్నిపద్యముల నవ[illegible] లెదు. శైలికై రెండుపద్దెములు:—1. చక్కఁగా సాఁగినపద్దెము:—

ఉ. నాదు మనోరథం బిచట నాతిరో చేకుఱుమార్గమెద్దియో
లేదు కొఱంతదీఱుటయులేదు మఱెందులకేను నీయెడన్
వాదముచేయుచుంటుటలు వాంఛితపుష్పములబ్ధమైననే
కాదె మనఃప్రమోదముగఁ గల్గునటంచు నతండు సెప్పఁగాన్.

2. కొంచెముగతుకులపద్దెము:—

క. లేఁబాయంబునఁదనరెడు, తోఁబుట్టులివువురు కొన్ని తోయరుహములన్
వేఁబోక నొకదినముకొని, రాఁబూన్కి మెయినట పరిసరమునఁదిరుగుచోన్.

ఇట్టి చిన్నకావ్యములు మన పురాణాదులలోనుండి కథలసత్తి శ్రీవేంకట రావుగారు ధారాళముగా వ్రాయ నుంకించెదరని కోరుచున్నారము. దీని వెల ౦-౮-౦. అనంతపురము హట్టి కృష్ణమూర్తి పుస్తకభాండాగార కార్యదర్శులగు కవిగారియొద్ద దొరకును.

శ్రీరస్తు.

# ఆంధ్ర సాహిత్య పరిషత్తు.

## (TELUGU ACADEMY.)

## రౌద్రినామసంవత్సరకార్యనివేదనము.

సభ్యులు.

పరిషత్ప్రతిష్ఠాపకు లిరువురు.

ఉద్ధారకులు:—

ఈయేఁడు శ్రీశ్రీతునిరాణీ శ్రీరాణీవత్సవాయ వేంకటసుభద్రయ్యమ్మ జగపతిబహాదరువారు పరిషదుద్ధారకత్వము నంగీకరించిరి కావునఁ బరిషదుద్ధారకు లిరువురు.

పోషకులు నిరుటివలె నేడుగురే.

యావజ్జీవసభ్యులు.

కార్యదర్శులలో నొకరగు బ్ర॥ శ్రీ పురాణము నాగభూషణముపంతులుగారు యావజ్జీవసభ్యులుగా మాఱిరి. మ. హెచ్. వి. నంజుండయ్యగారు, పండిత డి. వి. గోపాలాచార్యులుగారు, కార్వేర్ల పేరయ్యనాయఁడుగారును గాలధర్మము నొందుటచే వత్సరాంతమున కున్నవారిసంఖ్య 29.

సాధారణసభ్యులు.

క్రొత్తగాఁ జేరినవారు నలుగురు. ప్రాఁతవారు 163 గురు. మొత్తము 167 లో 15 గురు తగ్గిరి. ఉన్నవారి సంఖ్య 152. గౌరవసభ్యులు 39 గురు.

కార్యనిర్వాహకసభ.

ఇదివఱ కున్న కార్యనిర్వాహకసభ్యులు 50 మందిలో నొకరు మరణించిరి. కార్యనిర్వాహకుల్లయుద్యోగమితి పూర్తియైనందున బెజవాడసభలోఁ

దిరిగి యెన్నికలు జరగినవి. అందు బ్ర॥ శ్రీ జయంతి రామయ్యపంతులు, బి. ఏ. బి. ఎల్ గారు కార్యనిర్వాహకసభాధ్యక్షులుగాను, బ్ర॥ శ్రీ॥ రావుసాహెబు గుమ్ముడూరి వేంకటరంగరావు, ఎం. ఏ. గారు పురాణము నాగభూషణముపంతులు ఎం ఏ. బి. ఎల్. గారు, కొమఱ్ఱాజు లక్ష్మణరావు ఎం. ఏ. రుగా, కార్యదర్శులుగాను నెన్నుకొనఁబడిరి. గౌరవనేయ, న్యాయమూర్తి వేపా రామేశము పంతులు బి. ఏ. బి. ఎల్. గారు, రావుబహాదరు శ్రీమాన్ ధర్మవరము శేషాచార్యులు బి. ఏ. బి. ఎల్. బి. సి. ఇ. గారును గోశాధ్యక్షులు. మ॥ శ్రీ. కట్టమంచి రామలింగారెడ్డి ఎం. ఏ. గారు రౌద్రి సం॥రమునకుఁ బరిషదధ్యక్షులు.

బెజవాడలో జరిగిన కార్యనిర్వాహకసభలో ద్రావిడభాషల కన్నింటికిఁ బనికివచ్చు శాస్త్రపారిభాషికపదముల నిర్మించుటవిషయమై యొకయుపసంఘమును రాజకీయపారిభాషికపదమంజరి వ్రాయించుట కొకయుపసంఘమును నిర్ణయింపఁబడినవి. తత్సంఘసభ్యు లాపనుల నింకను బ్రారంభింపలేదు.

తంజావూరు సరస్వతీమహాల్ పుస్తకభాండాగారములోని యాంధ్రగ్రంథములకు వివరణపట్టిక వ్రాయించుటకై తత్కార్యాలయాధ్యక్షులకోరికపై బెజవాడసభలో నొక యభ్యర్థనపత్రముపై కొందఱు చందా లొసంగుటకు వాగ్దానము చేసిరి. కొందఱు సొమ్మిచ్చిరి. కొంద ఱీయలేదు. అందుఁ బరిషద్ధనమునుండి రూ. 116 లిచ్చుటకై తీర్మానింపఁబడినది.

## పత్రికాప్రకటనము.

రెండుమాసముల కొక్కతడవ పత్రిక ప్రకటింపఁబడుచున్నది. ముద్రాయంత్రము మార్చుటచేఁ బని చులుకుగా జరగుచున్నది గాని పాఠకులు ద్రవ్యసహాయము చేయుటలోఁ జులుకుఁదనము కనఁబడదు.

చందాదారులు ప్రాఁతవారు 174 గురు. క్రొత్తగాఁ జేరినవారు 16 గురు. వీరిలో 14 గురు తగ్గిరి. ఉన్నవారి మొత్తము 176.

వీరందఱును సం॥కు రూ 3 లు వంతున నీయవలసియున్నది. క్రమముగా వీరు వారివారిచందాల నంపుచుండినయెడలఁ బరిషత్పత్రిక వేఱుసహాయము నపేక్షింపనక్కఱలేదు కాని యట్లు జరగుట లేదు. చందాదారులలో స్వల్పసంఖ్యాకులుతప్ప ననేకులు పంపలేదు. జ్ఞాపికలకైనను బదులు వ్రాయరు. ఇట్టియిక్కట్టునకుఁ దోడుగఁ దపాలవ్యయము సగమునకు సగము హెచ్చినది.

కాగితముల వెల యింకను బెరుఁగుచునే యున్నది. గ్రాహకు లింక నుపేక్ష వహించినఁ బత్రికాప్రకటన మతిదుర్భర మగును. పత్రికలోఁ బ్రకటింపఁబడిన వ్యాసములయుఁ దత్కర్తలయు నామములను 2-వ యనుబంధమునం జూడ వలయును.

## పుస్తకభాండాగారము.

1. అచ్చుపుస్తకములు:—

ఈయేఁడు కొనినవి 27. వానివెల రూ. 29-9-0. ఉచితముగా వచ్చినవి 48. వీనివెల రూ. 40-8-6. సంవత్సరాంతమునఁ బరిషత్పుస్తకభాండాగారమున నున్నపుస్తకములసంఖ్య 958.

2. వ్రాఁతప్రతులు:—

కాకితములుపైఁ బ్రతులు వ్రాసినగ్రంథములు 17.

3. తాళపత్రగ్రంథములు:—4400.

నిఘంటువిషయము 1-వ యనుబంధమునం గనఁగు.

## ఆర్థికవిషయము.

ఈసంవత్సరమునఁ బరిషత్తుయొక్క యార్థికవిషయము శోచ్యముగ నున్నది. పోషకులలో శ్రీశ్రీవేంకటగిరిరాజావారు రూ. 1000 లు దయచేసిరి. యావజ్జీవసభ్యులు బళ్లారి మ॥సిండిగ సిద్దప్పగారు రూ. 25 లు పంపిరి. మిగిలినవారనేకులు మిగుల నుపేక్షించిరి.

ఆయవ్యయములను దెలుపు పట్టికల నీతరువాయి నిచ్చుచున్నారము.

## ఆంధ్రసాహిత్యపరిషత్తు—చెన్నపురి. శ్రీరౌద్రినామసంవత్సరపు

### ఆయము.

| | రు. | అ. | పై. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|
| సంవత్సరాదిని నిలువ - - - | | | | 121 | 3 | 3 |
| బ్యాంకినుండి తెచ్చినవి - - - | | | | 3336 | 2 | 3 |
| బ్యాంకివడ్డి - - - | | | | 402 | 4 | 11 |
| చందాలు:— | | | | | | |
| పోషకుల చందాలు - - - | 1000 | 0 | 0 | | | |
| యావజ్జీవ సభ్యులు - - - | 25 | 0 | 0 | | | |
| సాధారణ సభ్యులు - - - | 217 | 0 | 0 | | | |
| పత్రిక చందాలు - - - | 240 | 14 | 0 | | | |
| | | | | 1482 | 14 | 0 |
| విడిసంచికల విక్రయము - - - | | | | 46 | 4 | 0 |
| పుస్తకముల విక్రయము:— | | | | | | |
| విప్రనారాయణచరిత్రములు - - - | 14 | 3 | 6 | | | |
| జైమినిభారతములు - - - | 23 | 13 | 9 | | | |
| కవిజనాశ్రయములు - - - | 47 | 9 | 0 | | | |
| జ్యోతిశ్శాస్త్రసారములు - - - | 4 | 15 | 3 | | | |
| యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనములు - - | 6 | 14 | 6 | | | |
| నీతిసీసపద్యశతకములు - - - | 5 | 3 | 3 | | | |
| చంపూరామాయణములు - - - | 18 | 14 | 6 | | | |
| జ్ఞానప్రసూనాంబికాశతకములు - - - | 1 | 5 | 9 | | | |
| సర్వేశ్వరశతకములు - - - | 3 | 3 | 0 | | | |
| కావ్యాలంకారచూడామణులు - - - | 6 | 2 | 3 | | | |
| డిఫెన్సు ఆఫ్ లిటరరీ తెలుగు - - - | 2 | 6 | 9 | | | |
| | | | | 134 | 11 | 6 |
| వి. పి. పోస్టేజీ - - - | | | | 11 | 5 | 0 |
| ఫిక్సడ్ డిపాజిట్టునుండిజమ - - - | | | | 1500 | 0 | 0 |
| మొత్తము. | | | | 7034 | 12 | 11 |

నెం. 6, మౌంటురోడ్డు, మదరాసు,
6-5-1921.

జి. నరసింహము,
ఆడిటరు.

## (ది 8 ఏప్రిల్ ఆ 1921 సంవత్సరమువఱకు) ఆయవ్యయముల లెక్క.

### వ్యయము.

| | రు. | అ. | పై. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|
| బ్యాంకికిఁ బంపినవి - - - | | | | 3440 | 9 | 8 |
| చేబదుళ్లు - - - - | | | | 400 | 0 | 0 |
| వి. పి. పోస్టేజి - - - | | | | 13 | 1 | 6 |
| బ్యాంకి చిల్లరవ్యయము - - - | | | | 3 | 7 | 0 |
| ప్రయాణవ్యయము:— | | | | | | |
| పండితుల ప్రయాణవ్యయము - - | 63 | 0 | 0 | | | |
| కార్యస్థానోద్యోగుల వ్యయము - - | 26 | 5 | 0 | 89 | 5 | 0 |
| పత్రికావిషయము:— | | | | | | |
| ప్రతిమలు చెక్కించుటకు- - - | 2 | 0 | 0 | | | |
| కాగితములు - - - | 306 | 0 | 0 | | | |
| ముద్రణ వ్యయము - - - | 369 | 10 | 0 | | | |
| పోస్టేజి - - - | 56 | 12 | 0 | | | |
| చిల్లర వ్యయము - - - | 5 | 2 | 9 | 739 | 8 | 9 |
| ఇతర ముద్రణము బైండిగు - - | | | | 72 | 4 | 0 |
| పుస్తకభాండాగారవిషయము:— | | | | | | |
| కొనిన పుస్తకములు - - - | 39 | 9 | 0 | | | |
| ఇతర వ్యయము - - - | 12 | 7 | 9 | 52 | 0 | 9 |
| ఉద్యోగుల జీతములు - - - | | | | 1244 | 0 | 0 |
| ఇంటియద్దె - - - | | | | 454 | 15 | 5 |
| చిల్లర పోస్టేజి - - - | | | | 24 | 8 | 9 |
| రిజిష్టరు పోస్టేజి - - - | | | | 5 | 6 | 6 |
| కార్యస్థానము చిల్లరవ్యయము- - - | | | | 35 | 5 | 3 |
| కలములు కాగితములు మొదలైనవి - - | | | | 62 | 13 | 6 |
| ఆడిటరు ఫీజు - - - | | | | 50 | 0 | 0 |
| పుస్తకప్రకటనము ముద్రణాదికము - - | | | | 75 | 0 | 0 |
| పుస్తకసంపాదనము ఏజెంట్లు - - - | | | | 52 | 5 | 0 |
| భారతపర్వప్రకటనము - - - | | | | 65 | 10 | 0 |
| నిఘంటు చిల్లరవ్యయము - - - | | | | 7 | 5 | 0 |
| సంవత్సరాంతమునఁ గార్యస్థానము నిలువ - - | | | | 147 | 2 | 10 |
| మొత్తము | | | | 7034 | 12 | 11 |

పురాణము నాగభూషణము,<br>
గుమ్ముడూరి వేంకటరంగరావు, } కార్యదర్శులు.<br>
కొమర్రాజు లక్ష్మణరావు,

## ఆంధ్రసాహిత్యపరిషత్తు—చెన్నపురి. శ్రీరౌద్రినామసంవత్సరాంతము

### అప్పు.

| | రు. | అ. | పై. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|
| పరిషత్తు ఫండు:— | | | | | | |
| గతసంవత్సరాంతమున నిలువ - - - | 79174 | 15 | 2 | | | |
| ఈ సంవత్సరమున హెచ్చు వ్యయము - - | 1879 | 0 | 6 | | | |
| | | | | 77295 | 14 | 8 |
| నిఘంటు ఫండు:— | | | | | | |
| గతసంవత్సరాంతమున నిలువ - - - | | | | 15000 | 0 | 0 |
| మొత్తము. | | | | 92295 | 14 | 8 |

పైని దెలుపఁబడిన జమాఖర్చు నిలువ లెక్కను, ఆంధ్రసాహిత్యపరిషత్తువారి రౌద్రినామ సంవత్సరపు లెక్కలతో తనిఖీచేసి సరియైనట్లు తెల్పుచున్నాను.

నెం. 8, మౌంటురోడ్డు, మదరాసు.
6-5-1921.

జి. నరసింహము,
ఆడిటరు.

## (ది ౩ ఏప్రిల్ ౧ 1921 సంవత్సరము) న జమాఖర్చు నిలువలెక్క.

### ఆస్తి.

| | | | | ర. | అ. | పై. | ర. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పరిషత్తుఫండు:— | | | | | | | | | |
| 3½ % గవర్నమెంటు పత్రము - - - | | | | 10,000 | 0 | 0 | | | |
| 55½ % చొప్పున బజారుధరప్రకారము మినహా - | | | | 4,450 | 0 | 0 | 5550 | 0 | 0 |
| మద్రాసుబ్యాంకి కరెంటు అక్కవుంటు - - | | | | 311 | 1 | 11 | | | |
| మేనేజరువళమున నిలువ - - - | | | | 147 | 2 | 10 | 458 | 4 | 9 |
| వసూలుగావలసిన చందాలు రాఁదగినవి - - | | | | 17161 | 11 | 0 | | | |
| రానిబాకీలు (3 సం॥ మించియు రానివి) - - | | | | 1226 | 0 | 0 | 15935 | 11 | 0 |
| కుర్చీలు మొదలగుసామానులు (అసలు) - - | | | | 525 | 8 | 0 | | | |
| గతసంవత్సరాంతమున మినహా - | 169 | 12 | 0 | | | | | | |
| ఈ సంవత్సరమున మినహా - | 12 | 2 | 0 | 181 | 14 | 0 | 343 | 10 | 0 |
| ప్రచురింపఁబడిన పుస్తకముల నిలువ:— | | | | 1477 | 14 | 0 | | | |
| పత్రికలు నిలువ - - - - | | | | 1148 | 12 | 0 | | | |
| కాగితములు నిలువ - - - - | | | | 79 | 0 | 0 | 2705 | 10 | 0 |
| పుస్తకభాండాగారము ముద్రితప్రతులు:— | | | | | | | | | |
| గతసంవత్సరాంతమున నిలువ - - - | | | | 1587 | 11 | 9 | | | |
| ఈ సంవత్సరమున నుచితముగా వచ్చినవి - - | | | | 40 | 8 | 6 | | | |
| కొనినవి- - - - - - | | | | 39 | 9 | 0 | | | |
| | | | | 1667 | 13 | 3 | | | |
| గతసంవత్సరాంతమున మినహా - | 505 | 0 | 0 | | | | | | |
| ఈ సంవత్సరమునకు మినహా - | 50 | 0 | 0 | 555 | 0 | 0 | 1112 | 13 | 3 |
| పుస్తకభాండాగారము వ్రాఁతప్రతులు - - | | | | 51309 | 0 | 6 | | | |
| భారతోద్యోగపర్వము సంప్రతించుటకు - - | | | | 65 | 10 | 0 | 51374 | 10 | 6 |
| నిఘంటువ్యయము:— | | | | | | | | | |
| గతసంవత్సరాంతమునకు - - - - | | | | 14807 | 14 | 2 | | | |
| ఈ సంవత్సరమున వ్యయము - - - | | | | 7 | 5 | 0 | 14815 | 3 | 2 |
| మొత్తము. | | | | | | | 92295 | 14 | 8 |

పురాణము నాగభూషణము,<br>
గుమ్ముడూరి వేంకటరంగరావు, } కార్యదర్శులు,<br>
కొమర్రాజు లక్ష్మణరావు,

## ఆంధ్రసాహిత్యపరిషత్తు—చెన్నపురి. శ్రీ రౌద్రిసామ

### వ్యయము.

| | | రు. | అ. | పై. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|---|
| జీతములు:— | | | | | | | |
| ఆఫీసు ఉద్యోగులకు . . . | 1244-0-0 | | | | | | |
| పుస్తకసంపాదనము ఏజెంట్లకు . . | 52-5-0 | 1296 | 5 | 0 | | | |
| ప్రయాణవ్యయము . . . | | 89 | 5 | 0 | | | |
| అడిటరుఫీజు . . . . | | 50 | 0 | 0 | | | |
| కార్యస్థానము అద్దె . . . | | 454 | 15 | 5 | | | |
| కాగితములు మొదలగునవి . . . | | 62 | 13 | 6 | | | |
| చిల్లరపోస్టేజీ . . . . | | 24 | 8 | 9 | | | |
| రిజిష్టరు పోస్టేజీ . . . . | | 5 | 6 | 6 | | | |
| చిల్లరవ్యయములు . . . . | | 35 | 5 | 3 | | | |
| బ్యాంకి చిల్లరవ్యయములు . . . | | 3 | 7 | 0 | | | |
| వి. పి. పోస్టేజీ . . . . | | 13 | 1 | 6 | | | |
| ఇతరముద్రణము బైండింగు . . | | 72 | 4 | 0 | | | |
| పుస్తకభాండాగారము చిల్లరవ్యయములు . | | 12 | 7 | 9 | | | |
| | | | | | 2119 | 15 | 8 |
| పుస్తక ప్రకటనము ముద్రణాదికము . | | | | | 75 | 0 | 0 |
| పత్రికావిషయము:— | | | | | | | |
| గతసంవత్సరము పత్రికలు . . . | | 1040 | 4 | 0 | | | |
| కాగితము ముద్రణము మొదలగునవి . | | 612 | 4 | 9 | | | |
| గతసంవత్సరము నిలువ కాగితములవ్యయము . | | 183 | 13 | 0 | | | |
| | | | | | 1836 | 5 | 9 |
| మినహాయింపులు:— | | | | | | | |
| కుర్చీలు సామానులు . . . | | 12 | 2 | 0 | | | |
| పుస్తక భాండాగారము . . . | | 50 | 0 | 0 | | | |
| గతసంవత్సరము ప్రచురింపఁబడిన పుస్తకముల నిలువ . | | 1597 | 5 | 0 | | | |
| గవర్నమెంటు పత్రము . . . | | 4450 | 0 | 0 | | | |
| వసూలుకానిచందాలు . . . | | 1226 | 0 | 0 | | | |
| | | | | | 7335 | 7 | 0 |
| | మొత్తము. | | | | 11366 | 12 | 5 |

నెం. 5, మౌంటురోడ్డు, మదరాసు,
6-5-1921.

జి. నరసింహము,
ఆడిటరు.

## సంవత్సరాదాయవ్యయముల లెక్క.

### ఆయము.

| | రు. | అ. | పై. | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|---|
| ఉద్ధారకుల చందాలు . . . . | 5000 | 0 | 0 | | | |
| సాధారణ సభ్యులు చందాలు . . . | 678 | 0 | 0 | | | |
| పత్త్రికల చందాలు . . . . . | 469 | 0 | 0 | 6147 | 0 | 0 |
| విడిసంచికల విక్రయము . . . . | 46 | 4 | 0 | | | |
| పుస్తకముల విక్రయము . . . . | 134 | 11 | 6 | | | |
| పత్త్రికలు నిలువ . . . . . | 1148 | 12 | 0 | 1329 | 11 | 6 |
| కాగితముల నిలువ . . . . . | . . . | | | 79 | 0 | 0 |
| పుస్తకముల నిలువ:— | | | | | | |
| బైండువి . . . . . . | 631 | 14 | 0 | | | |
| బైండుకానివి . . . . . | 846 | 0 | 0 | 1477 | 14 | 0 |
| బ్యాంకివడ్డీ . . . . . . | 402 | 4 | 11 | | | |
| వి. పి. పోస్టేజీ . . . . . | 11 | 5 | 0 | | | |
| ఉచితముగావచ్చిన పుస్తకములు . . . | 40 | 8 | 6 | 454 | 2 | 5 |
| ఈ సంవత్సరమున హెచ్చు వ్యయము . . | . . . | | | 1879 | 0 | 6 |
| మొత్తము. | | | | 11366 | 12 | 5 |

పురాణము నాగభూషణము, }
గుమ్ముడూరి వేంకటరంగరావు, } కార్యదర్శులు.
కొమర్రాజు లక్ష్మణరావు, }

ఈవత్సరమున నాంధ్రభాషకుఁ దీఱనికొఱఁతలు కొన్ని సంభవించిన వని చెప్పుటకుఁ జింతిల్లుచున్నారము. సంస్కృతాంగ్లాదిభాషావేదియు బహుశాస్త్రజితపరిశ్రముఁడును, నిఘంటుసంపాదనంబున ముఖ్యసహాయుఁడు నగు తంజనగరము దేవరాజసుధిగారు సార్థకనాముఁడై దేవరాజుకడ కేగిరి. వైద్యరత్నమై యాయుర్వేదమార్తాండుఁడై యాయుర్వేదగ్రంథము లనేకము లాంధ్రభాషలోనికిఁ బరివర్తన మొనర్చి యాంధ్రవ్యాఖ్యలు రచించి యాంధ్రభాషాభిమాని యైన పండిత డి. వి. గోపాలాచార్యులుగారు దివికరిగిరి. సంస్కృతాంధ్రోభయభాషాపండితులును, కవితాధురంధరులు బహు ప్రసిద్ధగ్రంథ నిర్మాతలు, దిగంతవిశ్రాంతకీర్తులు శతావధానులు నగుదివాకర్ల తిరుపతిశాస్త్రిగారు కాలగతి నొందిరి. ఈముగ్గురి మరణమువలనఁ గలిగినకొఱఁత యాంధ్రదేశమున కేని యన్యదేశమున కేని యెట్లుతీరును.

---

# అనుబంధము I.

## —— శ్రీసూర్యరాయాంధ్రనిఘంటునిర్మాణము. ——

### రౌద్రివత్సరకార్యనివేదిక.

నిఘంటునిర్మాణమున వస్తుసంగ్రహ మనెడికార్య మీసంవత్సరముతోఁ జాలభాగము ముగిసిన దని చెప్పవచ్చును.

### సంస్కృతసమపదములు.

సంస్కృతసమపదములలో సుబంతములును వానియర్థములును ఆప్టేకృతసంస్కృతాంగ్లేయ నిఘంటువునుండి గ్రహింపఁబడుచున్నట్టు గతసంవత్సరకార్యనివేదికలోఁ దెలుపఁబడినది. అప్పటికి రమారమి (౫౦౦౦౦) యేఁబదివేలపదము లయినవి. అప్పటికి 'క'కారము మొదలు (౨౫౧౮౦) ఇరువదియైదువేల నూటనలువదిపదములు కాకితపుముక్కల(కార్డుల)పై వ్రాయంబడినవి. అజాది పదములు కార్డులపైఁ గాక పుస్తకరూపమున వ్రాయఁబడుటచేత నిరువదియైదువే లుండునని యూహించి మొత్తము రమారమి యేఁబదివేలుగా నిర్ణయింపఁబడినవి. రౌద్రిసంవత్సరమున (౯౭౭౫) తొమ్మిదివేలయేడువందలడెబ్బదియైదుపదము లైనవి. ఇంకను ఆప్టేనిఘంటున (౨౩౦) రెండువందలముప్పదిపుటలు మిగిలియున్నవి. అందు రమారమి (౧౫౦౦౦) పదునేనువేలపదము లుండవచ్చును. తత్సమపదములపని చేయుచుండెడి మ. శ్రీ తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు కొన్నిమాసములు జబ్బుగా నుండి తుదకుఁ గీర్తిశేషు లగుటచేతను దరువాత నొకమాసమున కాపని చేయుటకు నియమితు లైన బ్ర. శ్రీపాదలక్ష్మీపతిశాస్త్రిగారు కొన్నా ళ్లనారోగ్యముగా నుండుటచేతను బని వేగముగా జరుగలేదు. పండితులచే వ్రాయఁబడినతత్సమపదములు బ్ర. శ్రీ. కూచి

నరసింహామూపంతులు బి. ఏ. గా రప్పుడప్పుడు పరామర్శించుచున్నారు. వ్రాయఁబడినతత్సమపద ములు విమర్శించి యచ్చునకు సిద్ధముచేయుపని యీసంవత్సరములోఁ బ్రారంభింపఁబడును.

## దేశ్యపదములు.

ఈసంవత్సరమున నేడుగురు పండితు లాంధ్రప్రబంధములనుండి ప్రయోగసంపాదనము చేసిరి. ఈసంవత్సరమునఁ బ్రబంధములనుండి యెత్తివ్రాయఁబడినపదములు (౪౨౯౮౫) నలుబది రెండువేలతొమ్మిదివందలయెనుబదియైదు. దేశ్యపదము లన్నియుఁగలుప మొత్తము (౧౨౦౫౮౦) ఒకలక్షయిరువదివేలయైదువందలయెనుబది. ప్రయోగాధారములుగా నెన్నఁబడిన ప్రబంధము లించుమించుగాఁ బూర్తియైనవి. మిగిలిన ప్రబంధము లీసంవత్సరమునఁ బూర్తియగును. సిద్ధ మయిన పదముల కార్డులన్నియు వర్ణక్రమమున నేకముఖము గావించి పిదప విమర్శన మీసంవత్సరమునఁ బ్రారంభింపఁబడును.

## ప్రాకృతపదములు.

ఈసంవత్సరమున వ్రాయఁబడినవి (౨౧౭) రెండువందలపదునేడు. మునుపటివానితోఁ గలిపి వీనిమొత్తము (౧౦౪౮) పదివందలనలువదియెనిమిదిపదములైనది.

## సజాతీయద్రావిడకర్ణాటకపదములు.

సజాతీయము లైనయఱవపదములు కన్నడపదములు నెత్తివ్రాయుపని పూర్తియయినది. అఱవపదములు (౧౦౫౦౦) పదివేలయేనూఱును, గన్నడపదములు (౪౫౦౦) నాలుగువేలయేనూఱు నయినవి. అఱవపదములపని మ. శ్రీ. టి. ఎస్. మురుగేశంపిళ్లగారును కన్నడపదములపని బ్ర. శ్రీ. సిద్ధాంతి శివశంకరశాస్త్రిగారును బహుశ్రద్ధతోఁ జేసినారు. ఇంతవఱ కన్నియుఁ జేరి (౧౯౬౪౦౦) ఒకలక్షతొంబదియాఱువేలనాలుగువందలపదము లయినవి. వీనిలో నాచ్ఛికపద ములు తప్పఁ దక్కిన వన్నియు వేర్వేఱుపదములే.

## రౌద్రిసంవత్సరమున నిఘంటువునిమిత్తమైన వ్యయము.

| | | | |
|---|---|---|---|
| జీతము . . . . | ౩౦౬౨ | ౩ | ౦ |
| కాగితపుముక్కలు . . . | ౧౨౬ | ౧౦ | ౦ |
| సామానులు. . . . | ౧౩౪ | ౧౪ | ౦ |
| చిల్లరకర్చులు . . . | ౪౯ | ౨ | ౩ |
| ఇంటియద్దె . . . . | ౧౯౫ | ౦ | ౦ |
| | ౩౫౬౭ | ౧౩ | ౩ |

వెరసి మూఁడువేలయైదువందలయఱువదియేడురూపాయిల పదుమూఁడణాల మూఁడుపైసలు.

దుర్మతి సం॥ |
జ్యేష్ఠ బ ౫ మి. |

జ. రామయ్య,
సంపాదకుఁడు.

## అభిప్రాయము.

"ఈదినమున నిఘంటుకార్యమును బరిశీలించితిని. చెన్నపురినుండి యిచ్చటికి వచ్చి యల్ప కాల మైనను బని విశేషముగ జరగియున్నది. జరుగుచున్నపనియుఁ దృప్తికరముగ నున్నది. రచన

పద్ధతియు శ్లాఘ్యము. ఈమహాకార్యము శీఘ్రముగ నెఱవేఱుటకుఁ దగిన ప్రయత్నములు చేయఁబడుచున్న వనియు నెఱిఁగితి. భగవంతునికృపచే సమగ్రమై నిర్దుష్టమైన యీలోకోత్తరగ్రంథ రాజము ప్రజలకు లభ్యపడుఁగాక.



(Sd.) V. SUBBA ROW,
*Retired Telugu Pandit, Presy. College,* 3-5-20.
(True Copy.)

## అనుబంధము II.

### కాద్రిసంవత్సరాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడిన వ్యాసములయుఁ దత్కర్తలయు నామములు.

1. ఆంధ్రసాహిత్యపరిషన్నవమవార్షిక సభావృత్తాంతము.
2. అధ్యక్షోపన్యాసము—వ్యాకరణాచార్య నోరి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.
3. ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము.
4. బెజవాడలోని శిలాశాసనము—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు.
5. ఆంధ్రభాషాప్రశంస—ముదిగొండ నాగలింగశాస్త్రిగారు.
6. స్వాగతపద్యములు—జంధ్యాల వేంకటశివకవులు.
7. కవిప్రశంసాలేశము—దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు.
8. దిగువతిరుపతిలోని గోపురమునుగట్టించినవారు—కపిస్థలము కృష్ణమాచార్యులుగారు, బి.ఏ.
9. ఆధునికాంధ్రభాషాభివృద్ధి—వేమూరి శివస్వామిశాస్త్రిగారు.
10. గ్రంథస్వీకారము.
11. సిద్ధార్థిసంవత్సర కార్యనివేదనము.
12. ఆంధ్రచ్ఛందస్సులు—వఝుల చిన సీతారామస్వామిశాస్త్రిగారు.
13. ఆంధ్రసారస్వతప్రశంస—జంధ్యాల వేంకటశర్మగారు.
14. కళాపూర్ణోదయము అంతరార్థకథలు—టేకుమళ్ల అచ్యుతరావుగారు, ఎం. ఏ.
15. పరిషత్పుస్తకభాండాగారము.
16. చంద్రభానుచరిత్రము—తరిగొప్పుల మల్లనమంత్రి.
17. ద్రావిడభాషలలోనిఉత్తమపురుషవాచకసర్వనామము—కొమర్రాజు లక్ష్మణరావుగారు, ఎం.ఏ.
18. చంద్రమండలము—ధేరం వేంకటాచలపతిగారు, బి. ఏ.
19. ప్రాకృతభాషోత్పత్తి—మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.
20. యుద్ధమల్లుని శాసనము—కానూరు వీరభద్రేశ్వరరావుగారు.
21. ఆనెగొంది వెండిశాసనము I.—జయంతి రామయ్యపంతులుగారు.
22. ఆనెగొంది వెండిశాసనము II.—కొమర్రాజు లక్ష్మణరావుగారు, ఎం. ఏ.
23. శ్రీనాథుని నూతనశాసనములు— ,, ,,
24. పెదకోమటివేమారెడ్డి నూతనశాసనము— ,, ,,